



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 177 ఆదివారం 22 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# గత పాలకులు పరిశ్రమల్ని తరిమేశారు



**మేము వాటిని తిరిగి తెస్తున్నాం**

**ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు**

**వేంకటేశ్వరస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు**

**వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**వినుకొండ**

గత పాలకులు రాష్ట్రం నుండి పరిశ్రమల్ని తరిమేస్తే మేము వాటిని తిరిగి తెస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వినుకొండ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు అని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టాం. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చాం. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేశాం. కొత్త రోడ్లను కూడా నిర్మిస్తున్నాం. శ్రీ వేంకటేశ్వ రస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు తిట్టే పార్టీ రాష్ట్రంలో ఉంది. ఆంబోతుల తరహాలో తయారై రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. గంజాయి రవాణా చేశారు. మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించాడు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించాను. చట్టం కఠి నంగా వ్యవహరిస్తుంది. ఆ భయంతో ఆ మృగాడు ప్రాణాలు తీసుకున్నాడు. గత పాలకులు శ్రీవారి - మిగతా3లో



# ఏపీ లిక్కర్ స్కాం ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

**కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్**

**ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ**

**అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ**

**విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు**

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న వాసుదేవరెడ్డిని అధికారులు ఈరోజు అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఫిబ్రవరి 27 వరకు రిమాండ్ - మిగతా3లో



## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే

- అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా
- అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా
- కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ

### ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

- ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం
- సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన
- ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు
- ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం






## భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

- భారత్ పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా
- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోదీ కృతజ్ఞతలు

## మత్స్యకారులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల

**- 4.75 కోట్లు లబ్ధ**

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద మరణించిన 95 మంది మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సహాయం విడుదల చేసినట్లు వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2018 సంవత్సరం నుండి వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న ఈ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి, మొత్తం రూ. 4.75 కోట్లు మంజూరు చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పెండింగ్ ఫైళ్లను వేగవంతంగా పరిష్కరించి, 95 మంది లబ్ధిదారులలో 90 మంది కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఎక్స్‌గ్రేషియా మొత్తాలు జమ చేయబడినట్లు వెల్లడించారు. మిగిలిన 5 మంది లబ్ధిదారుల ఖాతా వివరాల్లో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా జమ ప్రక్రియ పూర్తికాలేదని, వాటిని త్వరితగతిన పరిష్కరించి మొత్తాలను వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, బాధిత కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రూ. 49 లక్షలు స్వాహా

**చిలక్కి చెప్పినట్లు చెప్పినా వినలేదు!**

**పోలీసుల మాట వినకుండా సైబరాసురుల ఉచ్చులో పడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి**

**డిజిటల్ అరెస్టని భయపెట్టడంతో రూ.49 లక్షలు బదిలీ చేసిన విశ్రాంత ఉద్యోగి**



**అమరావతి**

కళ్లముందు నిత్యం ఎన్నో మోసాలు, డిజిటల్ అరెస్టులు, వందల సంఖ్యలో సైబర్ నేరాల గురించిన వార్తలను ప్రతిరోజు చూస్తున్నాం. సైబర్ నేరస్థుల వలలో పడి కోట్లు పోగొట్టుకున్న అమాయకపు ప్రజలు ఎందరో ఉన్నారు. అప్రమత్తతపై ఎప్పటికప్పుడు అధికారులు హెచ్చరిస్తున్నా, సరే తగిన సూచనలను ఇస్తున్నా, అత్యాశతో బాధితులు ఈ నేర ఉచ్చులో పడుతున్నారు. ఇలాంటి ఘటనే విజయవాడలో చోటు చేసుకుంది. అసలు ఏం జరిగిందంటే? డిజిటల్ అరెస్టు అనే పదమే ఎక్కడా లేదు. ఆ పేరుతో - మిగతా3లో

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే

నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు. చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదా రులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026... న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొని పోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు.

ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.

1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ
2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు
3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ
4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ
5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత
6. మానవ వనరుల అభివృద్ధి
7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు

"ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం" అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది. 'చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ' అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## యువతులతో భారతీయుల క్లబ్బులు, బార్లపై దాడులు... జైషే అంతర్జాతీయ కుట్ర!

**భారతీయులే లక్ష్యంగా జైషే మహమ్మద్ భారీ కుట్ర**

**పబ్‌లు, క్లబ్బుల్లో దాడులకు యువతులను నియమించుకుంటున్న ఉగ్రసంస్థ**

**పాక్ ప్రమేయం బయటపడకుండా విదేశీ మహిళల నియామకం**

**గాజా సహాయం పేరుతో దాడులకు భారీగా నిధుల సేకరణ**

**ప్రపంచవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు జరపాలని ప్లాన్**

పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (జీవవీ) ఉగ్రవాద సంస్థ భారతీయులే లక్ష్యంగా ఒక



భారీ అంతర్జాతీయ కుట్రకు తెరలేపింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు యాజమానులుగా ఉన్న నైట్‌క్లబ్బులు, పబ్‌లు, బార్లలో దాడులు చేసేందుకు యువతులను నియమించుకుంటోంది. ఈ సంచలన విషయాన్ని భారత నిఘా వర్గాలు పసిగట్టాయి. జైషే తన మహిళా విభాగాన్ని ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేకంగా రంగంలోకి దించింది. అందంగా ఉన్న యువతులను ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇస్తున్నారు. అనంతరం వీరిని ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు నిర్వహిస్తున్న క్లబ్బులలో ఉద్యోగాల్లో చేర్పిస్తారు. అక్కడ పనిచేస్తూ, ఆ ప్రదేశంపై పూర్తి సమాచారం (రెక్కీ) సేకరించడం వీరి ప్రాథమిక విధి అని ఓ అధికారి తెలిపారు. రెక్కీ పూర్తయిన తర్వాత, అదే మహిళలతో దాడులు చేయించాలని జైషే ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం అమెరికా, యూకే, థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, దుబాయ్ వంటి దేశాల్లోని లక్ష్యాలను గుర్తిస్తున్నట్లు సమాచారం. ఈ కుట్రలో పాకిస్థాన్ ప్రమేయం బయటపడకుండా ఉండేందుకు, పాకిస్థానీ మహిళలను తక్కువ సంఖ్యలో వాడుకుని, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఎక్కువ మందిని రిక్రూట్ చేసుకుంటున్నారు. ఐఎస్ఐ సహకారంతో వీరికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఉద్యోగాల్లో చేర్పిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన అన్ని ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు జరిపి సంచలనం సృష్టించాలని జైషే భావిస్తోంది. ఈ భారీ ఆపరేషన్ కోసం పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో, 'గాజా సహాయం' పేరుతో పాకిస్థాన్, గల్ఫ్ దేశాల్లో గత నాలుగు నెలలుగా విరాళాలు సేకరిస్తోంది. వ్యక్తిగత నష్టాలు, వేధింపులకు గురైన చరిత్ర ఉన్న మహిళలనే జైషే ఎక్కువగా లక్ష్యం చేసుకుంటోంది. ఇలాంటి వారు సులభంగా ఆత్మాహుతి దళ సభ్యులుగా మారతారని, వారిపై అనుమానం కూడా రాదని ఉగ్రవాద నిరోధక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ అంతర్జాతీయ కుట్రపై భారత ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాయి.

# భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

లఅంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రానున్న రోజుల్లో భారీగా పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ వాణిజ్యాన్ని ఏకంగా 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ సమావేశమయ్యారు. ఇరువురి నేతల మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భవిష్యత్ కోసం డిజిటల్ పార్ట్‌నర్‌షిప్, రేర్‌ఎర్త్ అండ్ క్రిటికల్ మినరల్స్, స్టీల్ సరఫరా గొలుసులో మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించి మూడు ఒప్పందాలపై వారిద్దరు సంతకాలు చేశారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లులా ద సిల్వా రాక పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "అధ్యక్షుడు లులాకు, ఆయనతో వచ్చిన ప్రతినిధుల బృందానికి స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉంది" అని మోదీ అన్నారు. లులా దార్శనికత, నాయకత్వంలో ఇరు దేశాల సంబంధాలు ఎంతో బలపడ్డాయని కొనియాడారు. గత కొన్నేళ్లలో లులాను తాను పలుమార్లు కలిశానని మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రతి కలయికలోనూ భారత్‌పై ఆయనకు ఉన్న నమ్మకం, గొప్ప స్నేహభావం తనకు కనిపించాయన్నారు. ప్రస్తుతం భారత్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో లులా పాల్గొన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. లులా పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త శక్తిని ఇచ్చిందని మోదీ వ్యాఖ్యానించారు.



**టెక్నాలజీ అనుసంధానం**

లాటిన్ అమెరికా దేశాల్లో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ విషయాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ఈ వాణిజ్యం కేవలం ఒక అంకె మాత్రమే కాదని ఆయన అన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఉన్న నమ్మకానికి, మైత్రికి ప్రతీక అని అభివర్ణించారు. బ్రెజిల్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఏర్పాటు చేయనున్నారు.

దీనిపై భారత్ ఎంతో ఉత్సాహంగా, చురుగ్గా పనిచేస్తోందని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. దీనితో పాటు మరికొన్ని కీలక ఆధునిక రంగాలపై ఇరు దేశాలు దృష్టి పెట్టాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సూపర్ కంప్యూటర్లు, సెమీకండక్టర్లు, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోనున్నారు. సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని ఇరు దేశాలు బలంగా నమ్ముతున్నాయి. ఆ సాంకేతికత ఉమ్మడి ప్రగతికి వారధిలా మారాలని నేతలు ఆకాంక్షించారు.

**అత్యున్నత శక్తుల కలయిక**

సంయుక్త ప్రెస్‌మీట్‌లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా మాట్లాడుతూ, "నా ప్రియ మిత్రుడు మోదీని మళ్లీ కలవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గొప్ప దేశానికి రావడం నాకు ఇది ఆరోసారి. ఇక్కడ నాకు దక్కిన గౌరవానికి అమితంగా సంతోషిస్తున్నాను. భారత్, బ్రెజిల్ దేశాల భేటీ సాధారణమైనది కాదు. ఇదొక అత్యున్నత శక్తుల కలయిక. మనం గ్లోబల్ సౌత్‌లో కేవలం రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు మాత్రమే కాదు. ఒకటి 'డిజిటల్ సూపర్ పవర్' (భారత్), ఇంకోటి 'పునరుత్పాదక ఇంధన సూపర్ పవర్' (బ్రెజిల్). మన రెండు దేశాలు అపారమైన జీవ, సాంస్కృతిక వైవిధ్యానికి కేంద్రాలు. ప్రపంచ శాంతిని, బహుపాక్షిక విధానాలను రెండు దేశాలు బలంగా విశ్వసిస్తాయి" అని లులా పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న సమన్వయం, పరస్పర విశ్వాసానికి ఈ పర్యటనలు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్, బ్రెజిల్ పాత్ర చాలా కీలకమని లులా స్పష్టం చేశారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో రెండు దేశాలు వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి, డబ్ల్యూటీవో, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్, బ్రెజిల్ గొంతుకలు ఎంతో కీలకం. అంతర్జాతీయ చట్టాలకు లోబడి, మరింత న్యాయబద్ధమైన, శాంతియుతమైన బహుపాక్షిక ప్రపంచాన్ని నిర్మించడంలో మనమే ప్రధాన భాగస్వాములం" అని ఆయన ఉద్ఘాటించారు.

# ఇండియన్ ఎప్‌స్టీన్ ఫైల్

జెఫ్రీ ఎప్‌స్టీన్ తరహా లైంగిక వేధింపుల వ్యవహారం ఒకటి తాజాగా భారత్‌లోనూ వెలుగు చూసింది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మాజీ జూనియర్ ఇంజినీర్ రాం భావన్ (50), అతడి భార్య దుర్గావతి (47) కలిసి దాదాపు 33 మంది బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. 3 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగికంగా వేధించే 2 లక్షల వీడియోలను తీసి, వాటికి రేటు కట్టి డార్క్ వెబ్‌లో 47 దేశాల వాళ్లకు అమ్మేశారని దర్యాప్తులో గుర్తించారు. దాదాపు 12 ఏళ్ల పాటు ఈ దందాను రాం భావన్, దుర్గావతి దంపతులు నడిపారని విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో ఉత్తర్?ప్రదేశ్‌లోని బాందా పట్టణంలో ఉన్న ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. న్యాయస్థానం వారిద్దరికి మరణశిక్షను విధించింది.

**ఇలాంటి వాళ్లను జైల్లో పెట్టినా మారరు : కోర్టు**

ఇది దారుణమైన దుర్మార్గాలతో ముడిపడిన అత్యంత అరుదైన కేసు అని ఈ సందర్భంగా ప్రత్యేక పోక్సో కోర్టు వ్యాఖ్యానించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో రాం భావన్ దంపతుల బాధితులు ఉన్నారని తెలిపింది. ఈ భార్యాభర్తలు నైతిక విలువలను మర్చిపోయి చిన్నారి బాలికలతో అత్యంత అరాచకంగా ప్రవర్తించారని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి అసాధారణమైన, హేయమైన నేరాలకు పాల్పడే వాళ్లను జైలులో పెట్టి మార్పు తేవడం కూడా కష్టమేనని బాందా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి కామెంట్ చేశారు. అందుకే బాధితులకు న్యాయం చేసేందుకు, రాం భావన్ దంపతులకు మరణశిక్షను విధించామని ఆయన చెప్పారు. బాధిత బాలబాలికలు అందరికీ రూ.10 లక్షలు చొప్పున పరిహారాన్ని చెల్లించాలని ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. రాం భావన్ దంపతుల ఇంట్లో నుంచి సీజ్ చేసిన రూ.8 లక్షలను కూడా బాధిత బాలలకు సరిసమానంగా పంచాలని నిర్దేశించింది.

**రాం భావన్, దుర్గావతి పాపాల చిట్టా**

రాం భావన్, దుర్గావతి దంపతులు 2010లో సెక్స్ రాకెట్‌ను మొదలుపెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్ జిల్లా కేంద్రంలో



ఒక గదిని అద్దెకు తీసుకొని, అందులోనే ఈ వ్యవహారాలన్నీ చేసేవారు. మొబైల్ ఫోన్లు, చాక్‌లెట్లు, వాచ్‌లు, ఆన్‌లైన్ వీడియో గేమ్స్, డబ్బులను ఎరగా వేసి 3 నుంచి 18 ఏళ్లలోపు బాల,బాలికలను ఆకర్షించేవారు.

అనంతరం బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారు. ఈ వ్యవహారాల వీడియోలు, ఫొటోలను తీసేవారు.

2010 నుంచి 2020 వరకు ఈ దందాను రాం భావన్, దుర్గావతి దంపతులు నిరాటంకంగా కొనసాగించారు.

ఈ వ్యవధిలో బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడే 2 లక్షలకుపైగా వీడియోలను షూట్ చేశారు. వాటిని 47 దేశాలకు చెందిన కస్టమర్లకు డార్క్ వెబ్ ద్వారా విక్రయించి డబ్బులు సంపాదించారు.

తొలిసారిగా 2020 అక్టోబరులో ఈ సెక్స్ రాకెట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

2020 అక్టోబరు 31న రాం భావన్ దంపతులపై సీబీఐ కేసును నమోదు చేసింది.

దర్యాప్తు ముగిశాక, 2021 ఫిబ్రవరి 10న సీబీఐ ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేసింది.

ఈ సెక్స్ రాకెట్ బాధితుల జాబితాలో ఉన్న బాలబాలికల ప్రైవేటు భాగాలకు తీవ్ర గాయాలైనట్లు గుర్తించామని దర్యాప్తు నివేదికలో సీబీఐ ప్రస్తావించింది.

తీవ్ర లైంగిక వేధింపుల వల్ల కొందరు బాలలకు మెల్ల కన్ను సమస్య వచ్చిందని సీబీఐ గుర్తించింది.

రాం భావన్ దంపతులు చేసిన ఘోరాలను మర్చిపోలేక ఇప్పటికీ చాలామంది బాధిత బాలలు మానసిక సమస్యలతో సతమతం అవుతున్నారని సీబీఐ పేర్కొంది.

2023 మే 26న రాం భావన్ దంపతులపై ప్రత్యేక పోక్సో కోర్టు అభియోగాలను నమోదు చేసింది.

ఈ కేసులో రాం భావన్ దంపతులు దోషులు అని ప్రత్యేక పోక్సో కోర్టు 2026 ఫిబ్రవరి 18న నిర్ధరించింది.

ఆ ఇద్దరు కీచక భార్యాభర్తలకు మరణశిక్షను విధిస్తూ ఫిబ్రవరి 20న కోర్టు తీర్పును వెలువరించింది.

# ట్రంప్‌నకు షాకిచ్చేలా అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

ప్రపంచ దేశాలపై సుంకాల బాదుడు వ్యవహారంలో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌నకు షాకిచ్చేలా అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పుపై భారత వాణిజ్యశాఖ స్పందించింది. శుక్రవారం రోజు అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తాము పరిశీలించామని వెల్లడించింది. దీనిపై ప్రెసిడెంట్ ట్రంప్ కూడా ఒక మీడియా సమావేశంలో మాట్లాడారని తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కొన్ని చర్యలను చేపడతామని అమెరికా ప్రభుత్వం కూడా ప్రకటించిందని భారత వాణిజ్యశాఖ పేర్కొంది. ఈ అన్ని పరిణామాలను, వాటితో ఏర్పడబోయే పర్యవసానాలను నిశితంగా అధ్యయనం చేస్తున్నామని చెప్పింది. ఈమేరకు భారత వాణిజ్యశాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై శనివారం ఉదయం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ తీర్పును కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తుందని ఆయన చెప్పారు. దీనిపై అధికారికంగా స్పందించాల్సింది తాను కాదని, కేంద్ర వాణిజ్య శాఖ లేదా విదేశాంగ శాఖ స్పందిస్తాయన్నారు. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తాను పత్రికల్లో చదివానని ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా సుంకాలను విధించే రాజ్యాంగ అధికారం దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు లేదని అమెరికా సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం రోజు (ఫిబ్రవరి 20న) స్పష్టం చేసింది. దేశ రాజ్యాంగం కేటాయించిన అధికారాల పరిధికి మించి ట్రంప్ నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐఈఈపీఏ)- 1977 ఇచ్చిన అధికారంతోనే అకస్మాత్తుగా దిగుమతి సుంకాలను పెంచాననే ట్రంప్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. 1977 చట్టం వల్ల అమెరికా అధ్యక్షుడికి అలాంటి అధికారాలేం లభించవని తెలిపింది. ప్రపంచ దేశాలపై విధించే దిగుమతి సుంకాలను ట్రంప్ ఎడాపెడా పెంచడం చట్టవ్యతిరేకమని సుప్రీంకోర్టు బెంచ్ తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ధర్మాసనంలో మొత్తం 9 మంది న్యాయమూర్తులు ఉండగా, ఆరుగురు న్యాయమూర్తులు ట్రంప్ నిర్ణయాలు చట్ట వ్యతిరేకమైనవి అని తెలిపారు. మిగతా ముగ్గురు న్యాయమూర్తులు మాత్రం ఈ అభిప్రాయంతో విభేదించారు. దీంతో మెజారిటీ న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పే అమల్లోకి వచ్చింది. ఈ తీర్పు ఇచ్చిన అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఇద్దరిని స్వయంగా ప్రెసిడెంట్ ట్రంపే నామినేట్ చేశారు. అయినా వారు ట్రంప్‌తో ముడిపడిన ఈ కేసులో అత్యంత స్వతంత్రంగా తీర్పును వెలువరించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా, విదేశీ ప్రయోజనాల ప్రభావం వల్లే సుప్రీంకోర్టు ఇలాంటి తీర్పును ఇచ్చిందని ఆయన ఆరోపించారు. ఈవిధమైన తీర్పును ఇచ్చిన జడ్జీలను చూడటానికి సిగ్గుగా ఉందన్నారు. అమెరికాకు ఏది మంచిదో అది చేసే ధైర్యం వాళ్లకు లేదన్నారు. అమెరికాను కాపాడుకు నేందుకు గతంలో నేను విధించిన దాని కంటే ఎక్కువ సుంకాలను విధించే అధికారం దేశ అధ్యక్షుడికి ఉందని ట్రంప్ కామెంట్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల తాను మరింత శక్తివంతుడిగా మారానని ఆయన చెప్పుకొచ్చారు. ఈ అంశంపై అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026లో అమెరికాకు రావాల్సిన సుంకాల ఆదాయం ఏమాత్రం తగ్గకుండా చూడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నామని ఆయన వెల్లడించారు. వైట్ హౌస్ అధికార వర్గాలు సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేశాయి. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల తర్వాత ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ట్రంప్ జారీ చేశారు. ఇకపై ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకాన్నే విధిస్తామని దానిలో ప్రస్తావించారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఫిబ్రవరి 24 నుంచి 150 రోజుల పాటు అమల్లో ఉంటుందని సమాచారం. ఇప్పటికే అమెరికాతో ఖరారైన ట్రేడ్ డీల్‌లో 18 శాతం దిగుమతి సుంకాన్ని చెల్లించేందుకు భారత్ ఓకే చెప్పింది. అయితే సుంకాలను 10 శాతానికి తగ్గించే ట్రంప్ కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ భారత్‌కూ వర్తిస్తుందని వైట్ హౌస్ వెల్లడించింది. అమెరికా ఆర్థిక శాఖ, వైట్ హౌస్ అధికార వర్గాలు మాత్రం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నామని చెబుతున్నాయి.

# మారేది లేదంటున్న కొలికపూడి




**విజయవాడ :** కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానే-స్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ



**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి – శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్–తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవే-రనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది.కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు.గత నెలలో కూడా గూడ్సు రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది.నడికుడి – శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్‌లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. అంతేకాదు ప్రయాణ సమ-యం, దూరం కూడా తగ్గుతుంది అంటున్నారు

# మే నెలల్లో మంటలు



**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత పెరిగింది. అలాగే బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. పగటి వేళ ఉష్ణోగ్రతలు ఇప్పటికే గరిష్టానికి చేరుకున్నాయి. కొంచెం తెల్లవారు జామున మాత్రమే చలి కనిపిస్తుంది. మిగిలిన అన్ని వేళల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. వాతావరణ శాఖ అందించిన నివేదికల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కొన్నిచోట్ల తేలికపాటి, మరొకొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత మాత్రం మరింత ఎండలు తీవ్రవ-ఎవుతాయని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ లో నేడు కూడా పొడి వాతావరణం నెలకొని ఉంటుంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశముంది. అలాగే పగటి ఉష్ణోగ్రతలు నేడు కూడా 35 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా మార్చి నెల నుంచి ఆంధ్రప్రదేశ్ ఎండలు దంచి కొడతాయని అంటున్నారు. ఈసారి ఏపీలో నలభై ఎనిమిది డిగ్రీలు మార్చి, ఏప్రిల్ నెలలోనే టచ్ అవుతాయని అంటున్నారు. ఇక మే నెలలో ఎండల తీవ్రత ఎంతగా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది. వర్షాలు పడిన తర్వాత ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని అంటున్నారు.మరొకవైపు తెలంగాణలోనూ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ వెదర్ మ్యాన్ రిపోర్టు కూడా ఈసారి అధికంగా ఎండల తీవ్రత ఉంటుందని, అయితే ఈ నెలాఖరులో వానలు పడే అవకాశముందని తెలిపారు. నేడు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. హైదరాబాద్ నగరంలోనూ పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అయితే 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్రి వేళ మాత్రం కనిష్ఠంగా 25 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కేవలం వర్షమే కాకుండా, కొన్ని జిల్లాల్లో వడగళ్ల తుపాను కూడా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వెదర్ మ్యాన్ అంచనా ప్రకారం వచ్చే వారం వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఫిబ్రవరి 22, 23 మరియు 24 తేదీల్లో తెలంగాణ అంతటా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో 20–40 మి.మీ వరకు మోస్తరు నుండి భారీ వర్షం పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన జిల్లాల్లో వర్షం మరియు వడగళ్ల వాన కురుస్తుందని తెలిపారు.

## గత పాలకులు పరిశ్రమల్ని తరిమేశారు

-మొదటిపేజీ తరువాయి

ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించార. ఆ పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాంటి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. వారు సరఫరా చేసిన కల్తీ నెయ్యిని పరీక్ష చేయించాం. జంతువుల కొవ్వు ఉందని ల్యాబ్ నివేదిక వచ్చింది. దీనిపై ఏర్పాటైన సిట్ విచారణ చేసి అది అసలు నెయ్యే కాదని చెప్పింది. వాళ్లు చేసిన తప్పును ఇతరుల పై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకు ఓ వేషం వేశాడు. చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేంతగా నాటకాలు వేశారు. లడ్డూ ప్రసాదం అపవిత్రం చేశారని చెబితే అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడిదే కాదు ప్రజలందరిదీ కూడా. చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లోనూ రావాలి. అప్పుడే రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది. ఎన్నికల ముందు ఉన్నపళంగా నన్ను అరెస్టు చేస్తున్నామని చెప్పి జైల్లో వేశారు. కేవలం ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నాను. జైల్లో నుంచి తిరిగి రారని చాలా మంది నాకు చెప్పారు. నేను ఏనాడు భయపడలేదు. సాక్షాత్తూ శ్రీవేంకటేశ్వర స్వామి ఫోటోను కూడా శాసన మండలిలోకి తీసుకువెళ్లి రాజకీయం చేశారు. చెప్పులు వేసుకుని, వేంకటేశ్వరస్వామి ఫోటోను విసిరివేస్తారా.? ఎందుకు వాళ్లకింత అహంకారం? రాష్ట్రంలో కొదరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు. పరామర్శలని చెప్పి వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారు. బూతులు తిట్టిన వాళ్లను, రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు..వాళ్ల కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి దానిని అపవిత్రం చేసిన వ్యక్తులు తిరిగి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాం అని సీఎం ఎన్.చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాం

## ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

-మొదటిపేజీ తరువాయి

విధించింది. దీంతో పోలీసులు వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డి పాత్రే అత్యంత కీలకమని సిట్ నిర్ధారించింది. లభించిన సాంకేతిక ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, విచారించిన సాక్షుల వాంగ్మూలాలన్నీ వాసుదేవరెడ్డి ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయని రిపోర్టులో పేర్కొంది. మద్యం అమ్మకాలు, కొనుగోళ్లు, ఆర్డర్లు, సరఫరా వరకు మొత్తం వ్యవహారాన్ని వాసుదేవరెడ్డి తన కనుసన్నల్లోనే నడిపారని సిట్ తెలిపింది. ఘ్రాాదీజూ కార్యకలాపాలు ఆన్‌లైన్‌లో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని మ్యాన్యువల్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు తేలింది. ఈ కుంభకోణంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి అధికారులు, సిబ్బందిని నడిపించారని, ఈ కేసులో ఏ1గా ఉన్న రాజశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ద్వారా సెటిల్‌మెంట్‌లు చేశారని సిట్ తన రిపోర్టులో వివరించింది.

## రూ. 49 లక్షలు స్వాహా

-మొదటిపేజీ తరువాయి

వచ్చే కాల్స్?కు స్పందించవద్దని పోలీసులు ఆ రిటైర్డ్ ఉద్యోగికి చిలక్కి చెప్పినట్లు చెప్పారు. రూ.72.50 లక్షలు బదిలీ చేసేందుకు బ్యాంకుకు వచ్చిన అతణ్ని వెనక్కి పంపించారు. ఎవరైనా ఇబ్బంది పెడితే తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. 15 రోజుల్లో మళ్లీ సైబర్ నేరగాళ్ల నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో మోసగాళ్లకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి.

విజయవాడలో స్థిరపడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగికి గత నెలాఖరులో ఈడీ నుంచి ఫోన్? చేస్తున్నామంటూ ఓ కాల్ వచ్చింది. మీ పై కేసులు ఉన్నాయని బెదిరించారు. యూనిఫాంలో వీడియో కాల్ చేసిన వ్యక్తి రూ.72.50 లక్షలు ఇవ్వాలని, అలా చేస్తే మీ కేసు మాఫీ చేస్తానని అన్నాడు. దీంతో రిటైర్డ్ ఉద్యోగి విజయవాడ రామచంద్రనగర్?లోని ఎస్?బీఐ బ్రాంచికి వెళ్లారు. తన పేరిట ఉన్న రూ.78 లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్లను రద్దు చేసుకున్నారు. అందులో నుంచి రూ.72.50 లక్షలను మరో అకౌంట్?కు బదిలీ చేయాలని కోరారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఖాతా నంబరు పరిశీలిస్తే అది కోల్‌కతాకు చెందినదని తేలింది.

అవగాహన కల్పించిన వినలేదు : దీంతో పోలీసులు ఆ లావాదేవీ నిలివేశారు. డిజిటల్ అరెస్టు మోసాలపై అవగాహన కల్పించారు. తర్వాత మళ్లీ బ్యాంకుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగి బెంగళూ-రుకు మారిపోతున్నాము అంటూ ఎఫ్?డీ క్లోజ్ చేశారు. ఆ మొత్తాన్ని తన పొదుపు అకౌంట్?లోకి బదిలీ చేయించుకున్నారు.

అనంతరం ఇండియన్ బ్యాంకులో అకౌంట్ తెరిచారు. అక్కడి నుంచి మోసగాళ్ల ఖాతాకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది అతన్ని ప్రశ్నించారు. ఆయన తెలిసిన వ్యక్తికే పంపిస్తున్నామని చెప్పారు. తీరిగ్గా 4 రోజుల తర్వాత పోలీసులను ఆశ్రయించారు. తనకు మళ్లీ అదే ఫోన్ కాల్ వచ్చిందనీ, మోసగాళ్లు బెదిరించడంతో బదిలీ చేశానని ఆయన పోలీసులకు చెప్పారు. తాను పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇప్పించాలని అర్థించారు.

ఇదిలా ఉండగా మరోవైపు సైబర్ నేరాల పట్ల ఉన్న అవగాహనతో ఓ వృద్ధ జంట చాకచక్యంగా బయటపడ్డారు. పోలీసులు కల్పిస్తున్న అవగాహనతో సైబర్ నేరస్థులకు చెక్ పెట్టారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో సైబర్ నేరస్థుల నుంచి ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కోట్లు కొల్లగొడుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరం నుండి కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ పోలీసులు ఇద్దరు వృద్ధులను కాపాడారు.

డిజిటల్ అరెస్ట్ అనే పదం కానీ పద్ధతి గాని ఎక్కడా లేదని ముంబై క్రైమ్ బ్రాంచ్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, కస్టమ్స్, సీబీఐల నుండి మాట్లాడుతున్నాం మీ ఆధార్ కార్డు సిమ్ కార్డులు మనీ ల్యాండరింగ్?లో ఇరుక్కున్నాయి లేదంటే డ్రగ్స్ రవాణాలో ఇన్వాల్వ్ అయ్యి ఉన్నాయి, అని ఎవరైనా బెదిరిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికి గాని, 1930 గాని రిపోర్ట్ చేయాలని ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలియజేశారు.వచ్చే కాల్స్?కు స్పందించవద్దని పోలీసులు ఆ రిటైర్డ్ ఉద్యోగికి చిలక్కి చెప్పినట్లు చెప్పారు. రూ.72.50 లక్షలు బదిలీ చేసేందుకు బ్యాంకుకు వచ్చిన అతణ్ని వెనక్కి పంపించారు. ఎవరైనా ఇబ్బంది పెడితే తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. 15 రోజుల్లో మళ్లీ సైబర్ నేరగాళ్ల నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో మోసగాళ్లకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి.

విజయవాడలో స్థిరపడిన స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగికి గత నెలాఖరులో ఈడీ నుంచి ఫోన్? చేస్తున్నామంటూ ఓ కాల్ వచ్చింది. మీ పై కేసులు ఉన్నాయని బెదిరించారు. యూనిఫాంలో వీడియో కాల్ చేసిన వ్యక్తి రూ.72.50 లక్షలు ఇవ్వాలని, అలా చేస్తే మీ కేసు మాఫీ చేస్తానని అన్నాడు.

దీంతో రిటైర్డ్ ఉద్యోగి విజయవాడ రామచంద్రనగర్?లోని ఎస్?బీఐ బ్రాంచికి వెళ్లారు. తన పేరిట ఉన్న రూ.78 లక్షల ఫిక్స్?డ్ డిపాజిట్లను రద్దు చేసుకున్నారు. అందులో నుంచి రూ.72.50 లక్షలను మరో అకౌంట్?కు బదిలీ చేయాలని కోరారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఖాతా నంబరు పరిశీలిస్తే అది కోల్‌కతాకు చెందినదని తేలింది.

అవగాహన కల్పించిన వినలేదు : దీంతో పోలీసులు ఆ లావాదేవీ నిలివేశారు. డిజిటల్ అరెస్టు మోసాలపై అవగాహన కల్పించారు. తర్వాత మళ్లీ బ్యాంకుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగి బెంగళూ-రుకు మారిపోతున్నాము అంటూ ఎఫ్?డీ క్లోజ్ చేశారు. ఆ మొత్తాన్ని తన పొదుపు అకౌంట్?లోకి బదిలీ చేయించుకున్నారు.

అనంతరం ఇండియన్ బ్యాంకులో అకౌంట్ తెరిచారు. అక్కడి నుంచి మోసగాళ్ల ఖాతాకు రూ.49 లక్షలు బదిలీ చేశారు ఆ విశ్రాంత ఉద్యోగి. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది అతన్ని ప్రశ్నించారు. ఆయన తెలిసిన వ్యక్తికే పంపిస్తున్నామని చెప్పారు. తీరిగ్గా 4 రోజుల తర్వాత పోలీసులను ఆశ్రయించారు. తనకు మళ్లీ అదే ఫోన్ కాల్ వచ్చిందనీ, మోసగాళ్లు బెదిరించడంతో బదిలీ చేశానని ఆయన పోలీసులకు చెప్పారు. తాను పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇప్పించాలని అర్థించారు.

ఇదిలా ఉండగా మరోవైపు సైబర్ నేరాల పట్ల ఉన్న అవగాహనతో ఓ వృద్ధ జంట చాకచక్యంగా బయటపడ్డారు. పోలీసులు కల్పిస్తున్న అవగాహనతో సైబర్ నేరస్థులకు చెక్ పెట్టారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో సైబర్ నేరస్థుల నుంచి ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కోట్లు కొల్లగొడుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరం నుండి కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ పోలీసులు ఇద్దరు వృద్ధులను కాపాడారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

## నయా నియంతృత్వంలో డోనాల్డ్ ట్రంప్

**ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్ప తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది.**

అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండి వైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# అన్ని దేశాలపై 10% సుంకాలు

- వెంటనే అమల్లోకి
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- వాణిజ్య దిగ్బంధానికి హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** అమెరికా సుప్రీంకోర్టు తన పూర్వ టారిఫ్ నిర్ణయాలను రద్దు చేసిన అనంతరం అధ్యక్షుడు డోలాన్డ్ ట్రంప్‌కొత్త నిర్ణయం ప్రకటించారు. ప్రపంచంలోని అన్ని దేశాలపై 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఓవల్ ఆఫీస్‌లో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసినట్లు తెలిపారు. వైట్‌హౌస్ ప్రకటన ప్రకారం ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వచ్చి 150 రోజుల పాటు కొనసాగనున్నాయి. సుప్రీంకోర్టు తన అధికారాలను పరిమితం చేస్తూ ఇచ్చిన తీర్పుపై తీవ్ర నిరాశ వ్యక్తం చేసిన ట్రంప్, "అవసరమైతే ప్రత్యామ్నాయ చట్టాల కింద మరింత కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. పాత చట్టం కింద విధించిన టారిఫ్‌లను కోర్టు కొట్టివేస్తే, 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ సుంకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధించే అధికారం తనకు ఉందని పేర్కొన్నారు.



**ఉ భారత్‌పై వ్యాఖ్యలు**

రష్యా నుంచి చమురు దిగుమతుల అంశంపై ఇండియా తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో అద్భుతమైన సంబంధాలు కొనసాగుతున్నాయని, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొనసాగుతాయని తెలిపారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించే దిశగా చర్చలు సాగుతున్నాయని సంకేతాలు ఇచ్చారు. అలాగే భారత్‌ఉపాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో తాను టారిఫ్‌ల ద్వారా పరిష్కారం సాధించానని పునరుద్ఘాటించారు. ఇరు దేశాలకు "యుద్ధం చేయాలనుకుంటే చేయండి, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు" అని చెప్పినట్లు వ్యాఖ్యానించారు. అమెరికా సుప్రీంకోర్టు పన్నులు విధించే అధికారం ప్రధానంగా కాంగ్రెస్‌కే ఉందని స్పష్టం చేయడంతో ట్రంప్ న్యాయవ్యవస్థపై విమర్శలు గుప్పించారు. తీర్పు దేశ ప్రయోజనాలకు విరుద్ధమని, కొందరు న్యాయమూర్తులు సరైన నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. టారిఫ్‌ల ద్వారా గత ఏడాది నుంచి ఇప్పటివరకు సుమారు 175 బిలియన్ డాలర్లకు పైగా వసూలైనట్లు అంచనా. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు ట్రంప్ స్పష్టత ఇవ్వలేదు. సుంకాల వల్ల అమెరికా పరిశ్రమలు బలపడుతున్నాయని, నిరుద్యోగం తగ్గిందని ఆయన పేర్కొన్నారు. అయితే అంతర్జాతీయంగా ఈ నిర్ణయం వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశముంది. ప్రపంచ మార్కెట్లు, వాణిజ్య భాగస్వామ్య దేశాలు తదుపరి పరిణామాలను గమనిస్తున్నాయి.

# ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ

- ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
- దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తున్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జీద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

# ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

**అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్**

**కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.





# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్**

**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**

**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర.. ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21:** ఉగ్రవాద దాడులకు కుట్ర చేస్తున్నారన్న ఆరోపణలతో మరోసారి హైదరాబాద్‌లో తీవ్ర కలకలం రేపింది. చంచల్‌గూడ జైలు నుంచే ఈ ఉగ్రకుట్రకు ప్లాన్ చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. జైలు నుంచే ఉగ్ర కుట్రకు ప్రణాళికలు సాగినట్లు అనుమానాలు వస్తున్నాయి. మరోవైపు.. వరుసగా పేలుళ్లు జరిపేందుకు కుట్ర చేస్తారన్న ఆరోపణల కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. పాకిస్తాన్ అడ్డాగా పనిచేసే లష్కరే తోయిబా అనే ఉగ్రసంస్థకు చెందిన ఉగ్రవాది.. చంచల్‌గూడ జైలు నుంచి ఈ ఉగ్రకుట్ర చేసినట్లు ఆరోపణలు రావడంతో అలర్ట్ అయ్యారు. ఈ ఉగ్రవాదితో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన తన భార్యతో ఆ టెర్రరిస్ట్ ఉగ్రదాడుల గురించి సంభాషణలు చేసినట్లు సమాచారం. తన భార్య ద్వారా జైలు నుంచి బయటికి ఉగ్ర సమాచారాన్ని చేరవేసినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

ఆదివారం 22 ఫిబ్రవరి 2026




## కలకత్తా లో జరగబోయే నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు

### - అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అభినందన





**అనకాపల్లి, ఫిబ్రవరి 21 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోట ప్రాంగణంలో శనివారం సీతారామ దేవస్థానం అసోసియేషన్ సారధ్యంలో అనకాపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్వర్యంలో అండర్ 16 బాలుర కు శిక్షణ కార్యక్రమం జరిగింది. అనంతరం కలకత్తాలో జరగబోయే అండర్ 16 బాల బాలికల జాతీయ వాలీబాల్ పోటీ లకు 14 మందిని ఎంపికైన సందర్భంగా ముఖ్యఅతిథి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అభినందనలు తెలియజేశారు. కాగా బాలబాలికలకు మంచి భవిష్యత్తు ఉండాలని, జాతీయ, అంతర్జాతీయ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆ అమ్మవారి ఆశీస్సులు నాగేంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ లకి ఎంపికైన బాలబాలికలకు బహుమతులు అందజేసి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన కమిటీ ఛైర్మన్ పీలా నాగశ్రీను, మాజీ ఛైర్మన్ బిఎస్ఎంకె జోగినాయుడు, అనకాపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలి

### పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటన - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**పాయకరావుపేట ఫిబ్రవరి 21 మనసులో మాట..** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం పాయకరావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.44 లక్షల నిధులతో నిర్మించబడనున్న వాటర్ ట్యాంకుకు మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటనగరం గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల పరిధిలో ఆర్&బీ ద్వారా నిర్మించనున్న 11 రోడ్లకు సుమారు రూ.29 కోట్ల నిధులతో శంకుస్థాపన నిర్వహించారు. ఇక పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న రోడ్డుకు కూడా శంకుస్థాపన చేశారు. రాజానగరం పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర మంచి కార్యక్రమమని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను గౌరవించాలని సూచించారు. తల్లిదండ్రులకు చెప్పలేని పనులు చేయకూడదని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆడపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాయకరావుపేట, కోటవురట్ల మండలా లకు చెందిన రెండు స్వచ్ఛ రథాలను మంత్రి ప్రారంభించారు. స్వచ్ఛ రథంలో లభ్యమయ్యే సరుకులు,సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డీ చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు వరహాలు బాబు,లాలం కాసి నాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణ రావు, గూటూరు శ్రీను, వెంకటనగరం గ్రామ సర్పంచ్ వంకా వెంకటరమణ, వంకా సత్యనారాయణ,వంకా శివ,తెలుగు యువత మండల అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,వంకా హరి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.









### 'జనగణన-2027' పై ఫిబ్రవరి 27 నుండి

## శిక్షణ తరగతులు

### - జిల్లా కలక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట)ఫిబ్రవరి, 21:** భారత జనగణన (జవఅంబం) - 2027 నిర్వహణకు సంబంధించి మొదటి దశ పై జిల్లా, మండల స్థాయి అధికారులకు, సాంకేతిక సిబ్బందికి ఫిబ్రవరి 27 వ తేది నుండి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన నిర్వహణకు మే, 2026 నెల నుండి చేపట్టనున్న మొదటి దశ ఇంటి జాబితా వివరాలు నమోదు (హెచ్.ఎల్.ఒ) చేయుటకు జిల్లా,మండల స్థాయి అధికారులకు, సాంకేతిక సిబ్బందికి జాతీయ స్థాయి శిక్షకులచే శిక్షణ అందించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 27వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు మూడు రోజులపాటు ఎం వి జి ఆర్ కాలేజీలో శిక్షణ అందించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ చేయుటకు ప్రతి బ్లాకులో 800 మంది జనాభా లోపు ఉండేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఎనిమిది వందలకు మించి జనాభా ఉన్న రెవెన్యూ గ్రామాలను, విడదీసి రెండవ బ్లాకులు ఏర్పాటు చేయాలని తెలిపారు. లే అవుట్ మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాటులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి ఇ. మురళి, సి.పి.ఒ. పి. బాలాజీ, పరిపాలనాధికారి దేవ్ ప్రసాద్, డి- సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

### - చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు



బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 21 (మనసులో మాట); ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు బాధిత కుటుంబానికి అందజేశారు . తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచిన కార్యక్రమంలో అయన మండలంలోని లింగభూపాల పుర అగ్రహారం గ్రామానికి చెందిన మెల్లి గణేష్కు ఈ సహాయాన్ని అయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల దెలుగుదేశం పార్టీ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### కస్పా అప్పలనాయుడుకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుందర్పు విజయ్ కుమార్

**మునగపాక , ఫిబ్రవరి 21, మనసులో మాట..** మునగపాక గ్రామానికి చెందిన కస్పా అప్పలనాయుడు అనే వ్యక్తి కి ఆర్టీసీ బస్సు లో ప్రయాణిస్తుండగా జరిగిన ప్రమాదం లో రెండు కాళ్ళు విరిగిపోయాయి. ఈ విషయమై జానవాణి కార్యక్రమంలో సుందరపు విజయ్ కుమార్ కి తెలిజెయటం జరిగింది. ఆయన వెంటనే స్పందించి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ తో మాట్లాడడమే కాకుండా హాస్పిటల్ లో అప్పలనాయుడు కు అయినఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్జీ పెట్టుకోమని చెప్పారు. కూటమి ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 65 వేల రూపాయలు కస్పా అప్పలనాయుడు కు ఎమ్మెల్యే చేతుల మీదగా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు ఆడారి శ్రీకాంత్, బొడ్డేడ అప్పలనాయుడు, దాడి అప్పలనాయుడు పలువురు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత

## ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

### జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్



**అనకాపల్లి, ఫిబ్రవరి 21(మనసులో మాట):** ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయు తంగా వ్యవహరించడం ద్వారానే చెత్త లేని వాతావరణాన్ని సాధ్యం చేయగలమని జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ అన్నారు. శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, పరిసరాలు పరిశుభ్రం చేసే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని, ప్రజల సహకారంతో అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి సమాజ అభివృద్ధికి దోహదపడు తుందని, అలా చేయడం వలన మన కుటుంబం, మన జిల్లా, మన దేశ ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. వ్యర్థాలను తగ్గించడం మరియు చెత్తా చెదారం లేని పరిసరాలను ఏర్పాటు చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత పద్ధతులు, ఘన వ్యర్థాల నిర్వహణ, మరియు ప్రజల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, అనకాపల్లి ఎంపీడీఓ పి.ఆశాజ్యోతి, డిఎల్ పిఓ మూర్తి , అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీఓ రాము, పంచాయతీ అభివృద్ధి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 21, ( మనసులో మాట) :** నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ఎంతగానో దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నలుగురు లబ్ధిదారులకు రూ. 12 లక్షల 31 వేల విలువైన చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

ఈ విడతలో మాకవరపాలెం మండలానికి చెందిన ఇద్దరు, నాతవరం మండలానికి చెందిన ఒకరు, నర్సీపట్నం మండలానికి చెందిన ఒకరికి ఈ సహాయం అందింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 164 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 67 లక్షల మేర ఆర్థిక సాయం అందించినట్లు స్పీకర్ వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యన్నారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ ప్రతినిధి శ్రీరంగ స్వామి, బోలెం రాంప్రసాద్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బృహత్తర ప్రణాళికల తయారీ పై వర్క్ షాప్

### - వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్



**అనకాపల్లి, ఫిబ్రవరి 21 (మనసు లో మాట):** విశాఖపట్నం - కాకినాడ పెట్రో కెమికల్ పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (వీకేపీసీపీఐఆర్) 2051, మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై స్టేక్ హోల్డర్లు అధికారులు సలహాలు సూచనలు తెలిపాలని వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం అనకాపల్లి పట్టణంలోని సన్ కేస్టల్ హోటల్ లో వీకేపీసీపీఐఆర్ 2051 మరియు మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై ఒక్కరోజు కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ మాట్లాడుతూ స్టేక్ హోల్డర్ల తో సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని ఆగష్టు నాటికీ నివేదికను సిద్ధం చేయాలని వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. వీకేపీసీపీఐఆర్ అనకాపల్లి కాకినాడ, విశాఖపట్నం జిల్లాలోని 10 మండలాల్లో 97 గ్రామాలను కవర్ చేస్తుందన్నారు. వికెపీసీపీఐఆర్ 640 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందన్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధి చర్యల కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు, పారిశ్రామిక వృద్ధి మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ రక్షణలు, గృహ నిర్మాణం మరియు సామాజిక మౌలిక సదుపాయా లతో పారిశ్రామిక సంస్థలను అనుసంధానం చేస్తూ బృహత్తర ప్రణాళిక సిద్ధం చెయ్యడానికి లీ అసోసియేట్ సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి ఈ బృహత్తర ప్రణాళికలో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యూహాత్మకంగా స్థాపించబడిన పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలలో ఒకటిగా వి కె పి సి పి ఐ ఆర్ నిలుస్తుందన్నారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సంస్థలు, స్థానిక ప్రతినిధులు,సాంకేతిక నిపుణుల నుండి వచ్చే సలహాలు సూచనలు వికెపీసీపీఐఆర్ 2051, మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండే నీతి ఆయోగ్ 2025 డిసెంబర్ లో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ నివేదికను విడుదల చేసిందన్నారు. ఇది ఉత్తర తీర ప్రాంత ఆంధ్రప్రదేశ్ లోని తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుందన్నారు. శ్రీకాకుళం నుండి డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వరకు, వేగంగా అభివృద్ధి చెందుతున్నరు. వాటిలో విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాలు అధికంగా ప్రయివేటు సంస్థల పెట్టుబడులు, ఎం ఓ యు జరిగాయన్నారు. ఉపాధి కల్పనకు ఉత్ప్రేరక చోదకాలుగా పనిచేసే నక్కపల్లిలోని పరిశ్రమలు (బల్క్ డ్రగ్ పార్క్, ఎ ఎం ఎన్ ఎస్, టాయ్ పార్క్ వచ్చాయన్నారు. అదనంగా వికెపిసిపిఐ ఆర్ ప్రాంతంలో వస్తున్న కాకినాడ గేట్‌వే పోర్ట్ మరియు నక్కపల్లి యాంకర్ పోర్ట్ వంటి కొత్త ఓడరేవులు సముద్ర సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయన్నారు. ఎగుమతి సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయన్నారు. ప్రపంచ వాణిజ్య కనెక్టివిటీని మెరుగు పరుస్తాయన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో స్టేక్ హోల్డర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, వికెపీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ వి శిల్ప, కాకినాడ జిల్లా జడ్పీ సీఈఓ లక్ష్మణ్, లీ అసోసియేట్ ప్రయివేట్ కంపెనీ ప్రతినిధులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, స్టేక్ హోల్డర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్

**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 21:** కోటవురట్ల మండలం పాములవాకలో 40,000 లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. నేడో రేపో కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. తక్షణం దీనిని తొలగించి కొత్త ట్యాంక్ నిర్మించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త ట్యాంకు నిర్మాణానికి రూ. 40 లక్షలతో ప్రతిపాదనలు పంపించినట్లు టిడిపి నాయకుడు వేచలపు భాస్కరరావు తెలిపారు. కాగా గ్రామంలో కొత్త వీధికి పైప్ లైన్ల నిర్మాణం సరిగా జరగకపోవడంతో తాగునీరు అందడం లేదన్నారు. దీంతో 40 కుటుంబాల వారు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. పైప్లైన్ ఏర్పాటుచేసి ఇంటింటికి కుళాయి సౌకర్యం కల్పించాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం శంకుస్థాపనకు తరలి రావాలి

### రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక , ఫిబ్రవరి 21, మనసులో మాట..** రేపు అనగా ఆదివారం (22/02/2026) ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమం అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామంలో కొత్త ఆర్డీవో కార్యాలయం పక్కన జరుగును.కావున యలమంచిలి నియోజకవర్గం లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు మరియు మండల కమిటీ నాయకులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులు, గ్రామ శాఖ మరియు వార్డు అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రగడ నాగేశ్వరరావు కోరారు.

## ఈనెల 24న నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### 17 ప్రముఖ కంపెనీల ఉద్యోగాల నియామకానికి సన్నద్ధం

నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 21 , ( మనసులో మాట ) : నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సీపట్నం



రిషి డిగ్రీ కళాశాలలో ఈనెల 24న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఎన్ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు పదవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఐటిఐ, డిప్లొమా విద్యార్హత కలిగిన 18 నుండి 40 సంవత్సరముల వయసు గల స్త్రీ, పురుషులు అర్హులని ఆయన తెలిపారు. ఈ మేళాలో సుమారు 17 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను నైపుణ్యం వెబ్ సైట్ ఋఱఅజూబఅ-ఋఎ. ఖజూ. ఙశీఙ. అఅ నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 24వ తేది ఉదయం 9 గంటలకు రిజిస్ట్రేషన్ నంబర్ తో పాటు తమ ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో నర్సీపట్నంలోని రిషి డిగ్రీ కళాశాల వద్ద హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 900009227 నంబరును ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

# రైతు సంక్షేమ సేవలో సహకారంగ సేవలు

### - ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్



**మునగపాక , ఫిబ్రవరి 21, మనసులో మాట..** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సహకార సంఘాలలో వ్యవసాయ రుణాలు, ధాన్యం సేకరణ, ఎరువుల పంపిణీ తో పాటు,రుణాలు తీసుకున్న సభ్యులకు కేవలం ఎనిమిది రూపాయలు ప్రీమియంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మరియు సహకార సంఘాలు ఉమ్మడిగా సబ్సిడీపై రెండు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా వర్తింపజేస్తూ ఎలమంచిలి శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం ఎలమంచిలి నందు నాగులపల్లి సహకార సంఘ రైతు అయిన రంగాల గురువు నాయుడు ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుపై పడిపోయి చనిపోయినందున వారికి రెండు లక్షల రూపాయలు వారి భార్య అయిన రంగాల గంగాభవానికి చెక్కు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ చైర్ పర్సన్ శ్రీ ఎల్లపు వెంకట భాస్కరరావు, సంఘ డైరెక్టర్ శ్రీ కొంతం జగదీష్ , అనకాపల్లి ఆవ కాలువ నీటి సంఘం అధ్యక్షులు ఆడారి ఆనంద సన్యాసినాయుడు, కాండ్రేగుల చిన్న అప్పలనాయుడు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### అనకాపల్లి లో ఘనంగా

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




**అనకాపల్లి, ఫిబ్రవరి 21 (మనసు లో మాట):** అనకాపల్లి ఒన్ వే కూడలి సమీపం లోని తెలుగు తల్లి విగ్రహం ప్రాంతంలో శనివారం సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సిద్దార్ధ సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం నాగభూషణం మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా 1999 లో యునెస్కో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ప్రపంచంలో గల 711 భాష లలో తెలుగు భాష 18 వ స్థానం లో ఉందన్నారు. అలాగే దేశం లో గల 22 భాషలలో తెలుగుభాష 4 వ స్థానంలో ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. ముఖ్యంగా తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విషయాలలో ప్రాధాన్యత కల్పిస్తూ, మాతృభాష ఔన్నత్యాన్ని , తెలుగు భాష అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషలో నే వ్రాత ప్రతులు ఉండేలా అధికారిక ఉత్తర్వులు చేయాలని విజ్ఞప్తి చేసారు. తెలుగు భాష వ్యాప్తికి ఎంతో కృషి చేసిన గిడుగు రామ మూర్తి పంతులు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు లకు, మహాభారతం ను తెలుగు భాషలో అనువదించిన మహనీయ కవిత్రయం నన్నయ, తిక్కన, ఎర్రా ప్రగడ లకు, తెలుగు భాష అంతర్జాతీయ వ్యాప్తికి అవిరళ కృషి సల్పిన ఎన్.టి.రామారావు లు చిరస్మర్ణీయులన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్ధ సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం, కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, సభ్యులు అయ్యగారు వెంకటరమణమూర్తి, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బుగిడి నూక అప్పారావు, రామాలయ సంస్థ సభ్యులు బత్తుల శ్రీనివాసరావు, నడిగట్ల సూరిబాబు, కొణతాల నూకరాజు, ఎన్నేటి సత్యారావు, కాలేజీ విద్యార్థినులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న పెళ్లి బృందం కారు

### - ఒకరు మృతి మృతి..





**కె కోటపాడు, ఫిబ్రవరి 21 (మనసులో మాట) :** శ్రీకాకుళం వెళుతూ పెళ్లి బృందం కారుకు ప్రమాదం జరిగి పలువురికి తీవ్ర గాయాలు, ఒకరు మృతి చెందిన సంఘటన జరగడంతో స్థానికంగా సంచలనం అయింది. ఈ దుర్ఘటన సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఎం. మోహన్ కుమార్ (28) శ్రీకాకుళం టౌనుకు చెందిన అమ్మాయితో శుక్రవారం రాత్రి వివాహం జరిగింది. తెల్లవారు బయలుదేరి వధువు స్వగ్రామం శ్రీకాకుళం వెళ్లేందుకు బయలుదేరి వస్తుండగా కోటపాడు సమీపం బత్తివానిపాలెం పెట్రోల్ బంకు సమీపంలో కారు అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కోటపాడు 50 పడకల ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయాలు అవడంతో కోటపాడు, దేవరాపల్లి, సబ్బవరం, మండలాల 108 వాహనాలలో క్షతగాత్రుల్ని కేజీహెచ్ కి తరలించే క్రమంలో పెందుర్తి మండలం రాంపురం సమీపాన పెళ్లి కుమారుడు మోహన్ కుమార్ సోదరి లావణ్య మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని దగ్గరలో ఉన్న పెందుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా. తిరిగి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వస్తున్నట్లు తెలిసింది. పెళ్లి కుమారుడు మోహన్ కుమారు, శిరీష, హరీష్, ప్రదీప్, సునంద లను మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తరలించారు. కోటపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వాన్ని కి భారం కానీ మా సమస్యలు పరిష్కరించాలి..

### - నిరవధిక సమ్మెలో పిఎసిఎస్ ఉద్యోగులు..




**కె. కోటపాడు, ఫిబ్రవరి 21 (మనసులో మాట):** ప్రభుత్వానికి భారం కానీ మా న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు బ్యాంకు ఆవరణలో నిరవధిక సమ్మెకు దిగారు. మండల కేంద్రం కోటపాడు కోపరేటివ్ బ్యాంకు ఆవరణలో దేవరపల్లి ఎం. అలమండ, కలిగొట్ల, ములకలపల్లి, కె. కోటపాడు చౌడువాడ,సబ్బవరం,పెందుర్తి తదితర సహకార సంఘ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ జనరల్ సెక్రెటరీ కొంప రమణ మాట్లాడుతూ సహకార సంఘ లలో పని చేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కి పెంచాలని, జీవో నెంబర్ 36 వెంటనే అమలుపరిచి గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు అమలు చేయాలని,అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. ఇలాంటి మా న్యాయమరమైన ప్రభుత్వానికి భారం కానీ సమస్యలను పరిష్కరించాలని యూనియన్ సభ్యులు కోరారు. ఈ నిరవధిక సమ్మె కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ వైస్ ప్రెసిడెంట్ ఆర్ సి హెచ్ ఈశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు సత్యనారాయణ మజ్జి వెంకట్రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల చొరవతో తీరిన మార్కెట్ ట్రాఫిక్ చింత



నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 21, ( మనసులో మాట) : కరోనా సమయంలో పట్టణంలోని శివారు డిగ్రీ కళాశాల ప్రాంతానికి తరలిన కూరగాయల మార్కెట్ నిత్యం ట్రాఫిక్ సమస్యలకు నిలయంగా మారింది. చిరు వ్యాపారస్తులు రోడ్ల మార్జిన్ దాటి దుకాణాలు వేస్తుండడంతో ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. కొనుగోలుదారులు అధికంగా ఉండే మంగళవారం,గురువారం, శనివారం ట్రాఫిక్ సమస్య వల్ల పలువురు ఇబ్బందులు పడేవారు. శనివారం పట్టణ పోలీసుల చొరవ తీసుకొని మార్కెట్ వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమయ్యే డిగ్రీ కళాశాల సమీపంలోని మార్కెట్ వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. కూరగాయల దుకాణాలు, తోపుడు బండ్లు, సరుకులు తీసుకువచ్చే వాహనాలు రోడ్డుపై అడ్డంగా నిలిపివేయకుండా సక్రమంగా ఉండేలా సర్దుబాటు చేయించామన్నారు. రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షల విద్యార్థులకు, వాహన చోదకులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఇకముందు వ్యాపారులు, సరుకు రవాణా వాహనదారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జే రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.




# బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టాలి

కోటవురట్ల: (మనసులో మాట) ఫిబ్రవరి 21: బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టాలని కోటవురట్ల డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కోటవురట్లలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కూర్మారావు మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వల్ల మానవాళికి హాని జరుగుతుందన్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్లాస్టిక్ వల్లే వస్తున్నాయన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. చెత్త కుప్పలు లేకుండా చూడాలన్నారు. చెత్తను తగలబెట్టకుండా పంచాయతీ కార్యదర్శులు చూడాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడుతుందన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి రఘురాం పాల్గొన్నారు.

# స్వర్గీయ బిలా లక్ష్మణరావు కుటుంబీకులకు ప్రగడనాగేశ్వరరావు పరామర్శ

### - లక్ష్మణరావు భార్యకు ధైర్యం చెబుతున్న నాగేశ్వరరావు



**మునగపాక, ఫిబ్రవరి 21, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బీలా స్రవంతి భర్త బీల లక్ష్మణరావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ ప్రగడ నాగేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి జయవీర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బిలా స్రవంతికి నాగేశ్వరరావు ధైర్యం చెప్పి పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా పలికారు.ఈ సందర్భంగా ఇరువురు వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, ఆడారి లక్ష్మణరావు, ఆడారి జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



చీడికాడ, ఫిబ్రవరి 21, (మనసులో మాట) మండలంలో జి కొత్తపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. కొల్లి మహాలక్ష్మి నాయుడు ఎల్ఐసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు జి మారుతి ప్రసాద్ టీముకు (ఎంఐఎంఎస్) ప్రథమ ద్వితీయ బహుమతులు లభించాయి మహతి పబ్లిక్ స్కూలు కుతృతీయ బహుమతి, దండి సురవరం , నాలుగవ ఐదవ బహుమతి చీడికాడ హై స్కూల్ కు లభించాయి ఈ పోటీల్లో లక్కవరం హైస్కూలు, తురువోలు హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలక కె ధర్మరాజు , డి రామకృష్ణ, ఎం శ్రీరామమూర్తి మాస్టర్ (లేటు), డి దాలి బాబు, కె సత్యనారాయణ. ఆర్థిక సాయం చేశారు

# గంజాయి అక్రమ రవాణా పై పట్టణ పోలీసుల ఆకస్మిక తనిఖీలు



నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 21, ( మనసులో మాట) : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో ఎస్సై జె రమేష్, సిబ్బంది గంజాయి రవాణా పై శనివారం ఆకస్మిక వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ గఫూర్ మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించడంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో నర్సీపట్నం చింతపల్లి రోడ్డు లోని స్థానిక డిగ్రీ కళాశాల సమీపంలో రెండు గంటల పాటు ఆకస్మిక వాహనాలు తనిఖీలు చేపట్టామన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. ఎవరైనా గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, అటువంటి కార్యకలాపాలకు సహకరించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో పట్టణ ఎస్ఐ జె రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

**- మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు**

మునగపాక , ఫిబ్రవరి 21, మనసులో మాట
అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, గణపర్తి సమీపంలో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక గుర్తు తెలియని మహిళ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.సదరు మహిళ గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే దయచేసి వెంటనే క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించగలరు అని మునగపాక ఎస్సై ప్రసాదరావు తెలిపారు. 9440796087, 9492534674.

## నేడు మరిడిమాంబ అమ్మవారి దేవాలయం ప్రారంభోత్సవం

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు**



**మునగపాక, ఫిబ్రవరి 21, మనసులో మాట..** నేడు అనగా ఆదివారం మరిడిమాంబ నూతన గుడి ప్రారంభోత్సవం మునుపెన్నడు జరగని విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మరిడిమాంబ అమ్మవారు గుడిని తక్కువ సమయంలో నిర్మించడం అందరిని అబ్బుర పరిచింది. ఆదివారం ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని అమ్మవారి గుడి ప్రాంగణాన్ని రంగులు, పూల తోరణాలు, రంగురంగుల రంగవల్లికలు, క్లాత్ డెకరేషన్, తాటాకు చలువ పందిళ్లు తో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆగమ శాస్త్రం ప్రకారం తెల్లవారుజాము నుంచే రిత్వికులు చే హోమాలు, ప్రత్యేక పూజలు తోపాటు సాంస్కృతిక, భక్తి గీతాలు ఆలాపన, కీర్తనలు అనంతరం అన్న మహాసమరాధన కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. తోటాడ, గవర్ల అనకాపల్లి, టీ సిరసపల్లి, నారాయుడుపాలెం, మూలపేట, కాకరపల్లి తదితర గ్రామాలు ప్రజలు ఉత్సవంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. మహోత్సవంలో భాగంగా ముందుగా అమ్మవారు ఉత్సవ విగ్రహంను తాడుపెద్ద సేవ గరిడి, కోలాటం, భజనలు, బాలాసంచ వెలుగుతో ఊరేగింపు ఉంటుందని, భక్తులందరూ పాల్గొనలని కమిటీ సభ్యులు కోరారు.

## నేడు అడివి అగ్రహారంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థం మహోత్సవం



**చీడికాడ, ఫిబ్రవరి 22, (మనసులో మాట) ..**ల మండలంలో అడివి అగ్రహారం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు వారు శనివారం మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 22న ఈ తీర్థం జరుగుతుందన్నారు తీర్థం సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ఆంజనేయ స్వామికి పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు మధ్యాహ్నం కోలాటం సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పోటీలు జరుగుతాయి అన్నారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు

# మాడుగుల మోదమ్మ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా

**- ఎమ్మెల్యే బండారు**

**- 35 సంవత్సరాల నుండి ఎనలేని కృషి చేస్తున్న సీనియర్ కమిటీ సభ్యులు**



**వి మాడుగుల ఫిబ్రవరి 21 (మనసులో మాట)..** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ వారి దేవస్థానం అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. శనివారం శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయంలో నూతనంగా నిర్మించిన కొత్తగా నిర్మితమైన కళ్యాణ మండపాన్ని, ఏసి విశ్రాంతి గదులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ అభివృద్ధికి అన్ని పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నారని అన్నారు. దేవాలయం వద్ద ఉన్న చెరువును మానస సరోవరం పేర త్వరలో అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ కమిటీ చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తుందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధికి సేవలు అందిస్తున్నామన్నారు, ఇప్పటికే ఒక కళ్యాణమండపాన్ని 40 లక్షల నిధులతో తులసీ కళ్యాణ మండపం పేరు నిర్మించడం జరిగిందని ప్రస్తుతం దాతల సహకారంతో రెండువ కళ్యాణ మండపాన్ని నిర్మించడం జరిగిందన్నారు .ఆలయానికి వచ్చే భక్తులకు వివాహ ది శుభకార్యాలకు కళ్యాణ మండపాలు విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే బండారును, కళ్యాణ మండపానికి నగదు అందించిన దాతలను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ , పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దిపిల్లి జగ్గారావు, టిడిపి మండల అధ్యక్షులు నందరుపు సన్యాసిరావు, మండల కార్యదర్శి పుప్పాల రమేష్. హాస్పటల్ కమిటీ సభ్యులు లెక్కల కాశి బాబు. పుట్టాబలరాం. పుట్టా గంగయ్య. శ్రీనాథ్ శ్రీనివాసరావు .దంగేటి సూర్యారావు. భీమరశెట్టి పైడి నాయుడు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పారిశ్రామిక వేత్త బోకం శ్రీనివాస్ ఆర్థిక సహాయం తో**

# పరదేశిమాంబ పండగ మహోత్సవం



**సబ్బవరం, ఫిబ్రవరి 20, మనసులో మాట:** సబ్బవరం మండలంలోని తవ్వవానిపాలెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీ పరదేశిమాంబ పండగ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బోకం స్వామి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త,తన సోదరుడు బోకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆర్థిక సహాయంతో నిర్వహించనున్న పరదేశిమంబ పండగ మహోత్సవానికి పలు రాష్ట్రస్థాయి పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22న రాష్ట్రస్థాయి మహిళ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. అలాగే 23న రాష్ట్రస్థాయి చిరతల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న రాష్ట్రస్థాయి, ఎడ్లు పందెలు పోటీలు కు 18 బహుమతుల ప్రకటించారు,ప్రధమ బహుమతి 25 వేలు నుండి 18 వ బహుమతి 7 వేలు వరకు ప్రకటిచారు, బహుమతి రాని వారికి రవాణా ఛార్జీలు నిమిత్తం 3 వేలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరియు గుర్రపు పందేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గుర్రం పందేల పోటీ విజేతలకు భారీ నగదు బహుమతులు ప్రకటించారు.ఓటమి చెందిన ప్రతి గుర్రానికి మూడు వేల రూపాయలు రాకపోకల నిమిత్తం ఖర్చులు ఇవ్వబడునని ఉత్సవ కమిటీ తెలిపారు. అలాగే అదే రోజు రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పరుగు పందాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన టీమ్ లకు భారీ నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు. అలాగే 24న సాయంత్రం నెల్లూరు వారిచే ఎమ్మెల్యే ఈవెంట్స్ డాన్స్ బేబీ డాన్స్ రెండు స్టేజీ లలో ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి 10 గంటలకు రాజసింహ అను సాంఘిక నాటకం నిర్వహించనున్నట్లు తెలిపారు. 24న భారీ బాణా సంచా, మందుగుండు సామాగ్రి, భారీ విద్యుత్ అలంకరణ,భారీ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.అనంతరం ఉత్సవ పోస్టర్ ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ బోకం అర్జునుడు, కూటమి నాయకులు బోకం బాలకృష్ణ, బోకం శ్రీరామ మూర్తి, ఉపసర్పంచ్ వనం దేముడు బాబు, కొల్లి వెంకటరమణ, బండారు సింహాచలం నాయుడు, డెక్క దేముడు బాబు, వేచలపు లక్ష్మి నారాయణ,పెనగంటి అప్పారావు, చప్ప బంగారయ్య ఉత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

# కొయ్యూరులో సర్వసభ్య సమావేశం రద్దుపై నిరసన



**కొయ్యూరు ఫిబ్రవరి 21 (మనసులో మాట):** మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు ఎవరూ హాజరుకాకపోవడంతో ఎంపీపీ బడుగు రమేష్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,తదితర ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి అధికారులు గైర్హాజరైనందుకు నిరసనగా ఎంపీడీఓ కార్యాలయం ముందు కూర్చుని ఆందోళన చేపట్టారు.అధికారులు సమావేశాలకు హాజరుకాకపోతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులు, వెంటనే మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట కూర్చొని నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.మండల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించాల్సిన సమావేశం అధికారుల గైర్హాజరీతో వాయిదా పడటం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజా ప్రతినిధులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంతో కొంతసేపు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.

# రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలోచనా దినోత్సవం



**రోలుగుంట మనసులో మాట ఫిబ్రవరి 21.**అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలోచనా దినోత్సవం (థింకింగ్ డే) స్కౌట్లు, గైడ్లు, కెప్టెన్ల చురుకైన భాగస్వామ్యంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం ఆలోచనా దిన ర్యాలీతో ఉత్సాహవంతంగా ప్రారంభమైంది. దీని ద్వారా విద్యార్థులు సేవ, ఐక్యత విలువలపై అవగాహన పొందారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వ్యాస రచన, చిత్ర రచన పోటీలు నిర్వహించారు.వివిధ మతాల మధ్య సామరస్యం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో సర్వ మత ప్రార్థనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుండు శేషగిరిరావు, ఆంగ్ల ఉపాధ్యాయురాలు నాగజ్యోతి నిర్వహణలో కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమం అర్థవంతంగా సాగి, పాల్గొన్నవారిలో ఐక్యత, సేవా భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**ఘనంగా ముగిసిన 'మై భారత్' జిల్లా స్థాయి క్రీడా పోటీలు**




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 21:** విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజయనగరం యువజన అధికారి ప్రేమ్ భరత్ గారు పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని మహారాజా అయోధ్య మైదానంలో, 'మై భారత్' జిల్లా యువజన అధికారి ప్రేమ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రేమ్ భరత్ కుమార్ జిల్లా (యువజన అధికారి ) విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జిల్లా యువజన అధికారి ప్రేమ్ భరత్ కుమార్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ పోటీల్లో గెలుపొందిన వారి కోసం ఈ జిల్లా స్థాయి పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేటి కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించే సంస్కృతిని అలవర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

ఈ క్రీడా వేడుకల్లో భాగంగా వాలీబాల్, ఖో-ఖో, షార్ట్ పుట్, బ్యాడ్మింటన్, 100, 200 మీటర్ల పరుగు పందాలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు, కోచ్‌లు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



**66వార్డు లో పరిశుభ్రత పై**

# ప్రత్యేక కార్యక్రమం

**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 21..** 66 వార్డులో ప్రతినెల మూడవ శనివారం జరిగే శుభ్రత పరిశుభ్రతపై, స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమం కొత్త గాజువాక జంక్షన్లో పెట్రోల్ బంకు ఆధ్వర్యంలో జరిగింది, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ పైన, ఆరోగ్య పరిశుభ్రత పైన ప్రతి షాప్ కి వెళ్లి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమం జీవీఎంసీ అధికారులుడిఎమ్ హెచ్ ఓ, ఎస్ ఎస్,సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది, వార్డులో ఉన్న సెక్రటరీలు వార్డు అధ్యక్షులు గోమాడ వాసు, మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ, రతన్ కాంత్, గూడుపు సత్యనారాయణ, లక్ష్మణరావు, పెంటకోట పవన్ కుమార్, తారకేష్, బుజ్జి, సాయిరాం, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అధికారులు శుభ్రత కోసం పరిశుభ్రత కోసం మన ప్రాంతాలు, అలాగే వార్డులో ఉన్న పెద్ద గడ్డల్ని, కాలవుల్ని పరిశుభ్రంగా ఉంచుట కొరకు తగు జాగ్రత్తలు తీసుకుంటామంటూ అధికారులు తెలిపారు.

**మహిళలను లక్షాధికారులు చేయటమే**

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- డిఆర్డిఏ డిపిఎం రత్నప్రభ**



**మునగపాక, ఫిబ్రవరి 21, మనసులో మాట..** మునగపాక మండలం తిమ్మరాజుపేట పంచాయితీ లో కుటుంబ జీవనోపాధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమానికి డి ఆర్ డి ఎ డిపిఎం రత్నప్రభ హజరుకావడం జరిగింది. ముఖ్య మంత్రి ప్రతి కుటుంబం లక్షాదికారి కావాలని జీవనోపాది మేరుగు పరుచుకొనుటకు సహయ సహకారం అందించడానికి కుటుంబ జీవనోపాధి ప్రణాళిక సర్వే ఈ నారీ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు.ఇచ్చి వారి ద్వారా ఈ కుటుంబ జీవనోపాధి సర్వే డ్వాక్రా సంఘం లో ఉన్న ప్రతి మహిళ కుటుంబ సభ్యులందరికీ చేయూతనిచ్చి కుటుంబంలో సంపాదన ద్వారా ఆదాయ నిర్ధారణ చేసి యాప్లో నమెదు చేయడం జరుగుతుంది. ఈ నారీ లు మరియు సీఆర్పీలు ఈ సర్వే ఏవిదంగా చేస్తున్నారు పరిశీలించడం జరిగింది. అలాగే సర్వే లో ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి సమస్య ను నివృత్తి చేయడం జరిగింది. అలాగే సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తూ వారికి ఈ కుటుంబ జీవనోపాధి అదాయము మార్గాలు ను సర్వే గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్దికార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటి లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు,పౌష్టిక అహరము వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు కచ్చితంగా మరియు ఆరోగ్యానికి సూత్రాలు పాటిస్తూ అందరూ సంఘ సభ్యులు స్వయం సహాయక సంఘ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని స్వయంగాలు గ్రామ సంఘాలన్నీ మంచిగా నడిపించుకోవాలని తెలియజేశారు. ఏపిఎం వైబాలరాజు , సీసీ మోది నాయుడు, వివో ఏ లు అప్పారావు స్వామి, శ్రావణి మరియు ఈనారీ లు హజరుకావడం జరిగింది.

# వార్డు అభివృద్ధి పనులు పరిశీలన



**గాజువాక (మనసులో మాట )ఫిబ్రవరి 21..** 66వ వార్డులో బాల చెరువు రోడ్డు లో జరుగుతున్న డ్రైను రోడ్డు వెడల్పు కార్యక్రమాల్ని వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీంచారు. ముందుగా నిర్ణయించిన ప్రకారంగా దర్గా దగ్గర నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు జరుగుతున్న పనులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, రతన్కాంత్, గూడుపు సత్యనారాయణ, లక్ష్మణరావు, పెంటకోట పవన్ కుమార్, తారకేష్, బుజ్జి ( కేబుల్) పరిశీలించారు, ఈ కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు, మన ప్రాంతం అభివృద్ధి, వార్డులో 80% రోడ్లు కాలువలు పూర్తి అవటం జరిగింది, ఉన్న పనులను కూడా మన రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన సహాయ సహకారాలతో ఉన్న వర్కును కూడా పూర్తిచేసి, గాజువాక లోనే 66వ వార్డు ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దే దిశగా కార్యవర్గం మొత్తం పనిచేస్తున్నారు ఎన్ని రకాలుగా అన్ని పనులకు సహకరిస్తున్నపల్లా శ్రీనివాసరావు అధికారం గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# ధర్మవరం వద్ద విస్తృతంగా వాహనాలు తనిఖీ



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 21,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పి ధర్మవరం జాతీయ రహదారిపై ఎస్ రాయవరం పోలీసులు శనివారం విస్తృతంగా వాహనాల తనికఖీ చేపట్టారు. ఎస్. రాయవరంఎస్ ఐ విభీషణరావు ఆధ్వర్యంలోహెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులుకు ఎంవి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాహన రికార్డులు సక్రమంగా లేని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, గూడ్సుచ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం

**- రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల**

**- తోరణాలైన తెలుగు అక్షరాలు .. సందడి చేసిన అమ్మ భాషలో పదాలు**

**- ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు అంతర్జాతీయ మాతృభాషా పురస్కార ప్రదానం**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి :(మనసులోమాట )::ఫిబ్రవరి 21:** :తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. తెలుగు అక్షరాలు తోరణాలయ్యాయి.. అమ్మభాషలో పదాలు మనసుల్లో సందడి చేశాయి.. అచ్చులు.. హల్లులు పోటీ పడుతూ తల్లి భాష వైభవాన్ని కళ్లముందు కదలాడించాయి.అక్షరం అలరించింది... పదం పులకరించింది.. అమృత తుల్యమైన భాషణలు, ఆకట్టుకునే ప్రసంగాలతో అడు గడుగునా తెలుగుదనం ఉట్టిపడింది.సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల మాట్లాడుతూ ఒక ప్రపంచాన్ని సృష్టించే బలం తెలుగు భాషకు ఉందని, భాష మనతో పాటు మన మనసులో, ఆత్మలో ఉంటుందని, మాతృభాష వాడుకలో ఉన్నంత కాలం మనకు గౌరవం, మర్యాద, గుర్తింపు లభిస్తాయని, అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం లభిస్తాయని అన్నారు. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ 'అమ్మ' ఒడిలోను చదువుల తల్లి బడిలోను, బతుకు మడిలోను, సంస్కారపు గుడిలోను,తెలుగు నుడి మన శ్వాస కావాలని తల్లి ఒడిలోనే పిల్లలకు భాషపై ఇష్టాన్ని పెంచాలని 'భాష, వారసత్వం, సంస్కృతితోనే మన సంబంధాలు బలోపేతం అవుతాయని అన్నారు. కార్యక్రమాన్ని ముతవల్లి, ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్, డాక్టర్ ఖలీల్ బాబు కుమారుడు మహమ్మద్ అహమ్మదుల్లా షరీఫ్ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. గీతాంజలిపాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినుల దేశభక్తి, మాతృభాష పరిరక్షణ కోసం చేసిన కార్యక్రమం, ప్రముఖ రంగస్థల కళాకారుడు మండా రమేష్ ప్రదర్శించిన దుర్యోధన ఏకపాత్రాభినయం , ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్యకు చెందిన గాయనీగాయకులు ఉమామహేశ్వరి, కూర్మారావులు ఆలపించిన సినీగీతాలు, శైలజ కుమారి ఆలపించిన దేశభక్తి గీతాలు, సమైక్య భారతి కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు ఆలపించిన పద్యాలు అందరినీ అలరించాయి. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య రొక్కం సుదర్శనరావు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య పి.ప్రేమానందం,సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, ఎంవి సత్యనారాయణ లు తెలుగు భాష గొప్పదనాన్ని, మాతృభాష విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా మాతృభాష పరిరక్షణ కోసం కృషిచేస్తున్న ఆదిత్యా మహిళా డిగ్రీ కళాశాలకు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ పురస్కారాన్ని సమితి అధ్యక్షులు గురుప్రసాద్‌తో కలిసి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉత్తరాంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి ,సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ , సలహాదారులు ముళ్లపూడి సుభద్రాదేవి, దాసరి పద్మ , పాఠశాల డైరక్టర్ రాజేష్, ప్రధాన ఉపాధ్యాయురాలు మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## 72వ సీనియర్ కబడ్డీ పోటీలకు ఆంధ్ర నుండి నోళ్లు తేజ ఎంపిక

**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 21..** 72వ సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలకు ఆంధ్ర నుండి విశాఖ గంగవరం ప్రాంతానికి చెందిన నోళ్లు తేజ ఎంపిక అయ్యారు. అదానీ ఫౌండేషన్ లో స్పోర్ట్స్ విభాగంలో కోచ్ గా విధులు నిర్వహి స్తునాడు తేజ. ఈ నెల 24 నుండి 27వ తేదీ వరకు గుజరాత్ వడోదర సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు గంగవరం గ్రామానికి చెందిన నోళ్లు కనకరావు కుమారుడు నోళ్లు తేజ ఎంపిక కావడం గాజువాక ప్రాంతానికే గర్వకారణం. తేజ కబడ్డీ లో మండల స్థాయి నుండి సీనియర్ నేషనల్ స్తాయికి చేరుకోవడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారులను ఎంత గానో ప్రోత్సహిస్తున్న అదానీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## శాన్విరా ఇండ్రాస్ట్రీ లిమిటెడ్

# గౌడౌన్ సీజ్



**గాజువాక (మనసులోమాట)ఫిబ్రవరి 21..** యెద్దుల వెంకటరమణ రెడ్డికి చెందిన శాన్విరా ఇండస్ట్రీ లిమిటెడ్ గోడౌన్ సీజ్ చేసిన గాజువాక జీవీఎంసీ రెవిన్యూ అధికారులు. ఒక కోటి 90 లక్షల రూపాయలు జీవీఎంసీకి ఆస్థి పన్ను చెల్లించకపోవడంతో గాజువాక జీవీఎంసీ అధికారులు నోటీసు జారీ చేసారు. అప్పటికి స్పందించకపోవడంతో ఈరోజు ఆర్వో రామ్ నారాయణ ఆధ్వర్యంలో ఆర్ఐలు శివ, రెడ్డి మోహన్, రాజేందర్ సిబ్బంది సమక్షంలో గోడౌన్ సీజ్ చేసారు.

# దేవుడితో రాజకీయాల తగిన మూల్యం చెల్లించుకుంటారు

**- జగన్మోహన్ రెడ్డి హయాంలో తలనీలాలు ఎగుమతిలో వందల కోట్లు కుంభకోణం - వైసిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన కూటమి నేతలు**




**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):** కోట్లాది మంది భక్తుల విశ్వాసం, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో రాజకీయాలు చేస్తే పుట్టగతులు ఉండవని జనసేన పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ క్యాప్ కార్యాలయంలో కూటమి ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో పంచకర్ల రమేష్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవ చిత్రపటాన్ని కౌన్సిల్ హౌస్‌కు తెచ్చి కాళ్లకు చెప్పులు వేసుకొని అపవిత్ర చేశారని విమర్శించారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకున్న బొత్స సత్యనారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తలనీలాల ఎగుమతిలో వందల కోట్ల రూపాయల కుంభకోణం గత ప్రభుత్వంలో జరిగిందన్నారు.తిరుమల కొండపై అన్యమత ప్రచారాలకు ప్రోత్సహించి హిందూ సంస్కృతి, సంప్రదాయాలను నాశనం చేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డి హిందువుల పట్ల అలాగే సంస్కృతి సంప్రదాయాలు పట్ల విషం తొక్కుతున్నారని ఆరోపించారు.తానా అంతే తందానా అనే తన బ్యాచ్‌తో కలిసి సనాతన ధర్మాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అందుకు టీటీడీ దేవస్థానమే నిదర్శనమన్నారు.

ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసే చంద్రబాబు నాయుడుని అసెంబ్లీలో కంటతడి పెట్టించిన దుర్మార్గపు చర్య జగన్ది అన్నారు. కూటమి పాలనలో 'రాజారెడ్డి రాజ్యాంగం' పోయి 'అంబేద్కర్ రాజ్యాంగం' నడుస్తోందన్నారు. చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ గారి చిత్తశుద్ధి, మోదీ టీ నాయకత్వంలో అధర్మ పరులు ఎవరిని వదిలిపెట్టరన్నారు. హిందువుల పట్ల గౌరవం ఉంటే వెంటనే బహిరంగ క్షమాపణ ఆయన డిమాండ్ చేశారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగలేదని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. విలేకరులు సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు,ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తత్తయ్య బాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, ఏపీ రోడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరావు,ఏపీ గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర, ఎమ్మెల్సీ మాజీ సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు, లాలం కాసినాయుడు, మోటూరు సన్యాసి నాయుడు,కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

## హిందువులకు వైసీపీ నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**- బిజేపి నేత కేఎన్ఆర్**



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 21..** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పోటోలను మండలిలో వైసీపీ నాయకులు చెప్పులు ధరించి పట్టుకుని దేవున్ని రాజకీయాల్లోకి లాగాడం చాలా బాధాకరం అని బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి వైసీపీ నాయకులు వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే హిందూ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. వారికి శ్రీవారు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా మండలి ఛైర్మన్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిధులు విడుదల కానీ మినీ గోకులం షెడ్డులు



**రోలుగుంట..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని వివిధ గ్రామాల్లో 2025-26 సంవత్సరాలకు మినీ గోకులం పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 75 షెడ్లను ఆమోదించింది. అయితే, ఈ షెడ్లలో సుమారు 69 షెడ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ, వాటికి సంబంధించిన నిధులు ఇప్పటివరకు విడుదల కాలేదని మండల ఏపీవో ఈశ్వరరావు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించేందుకు మినీ గోకులం షెడ్లు ముఖ్యమైనవి. ఈ షెడ్లు నిర్మాణానికి అందుబాటులో ఉన్న నిధులు ఆలస్యంగా విడుదల కావడం వల్ల రైతులు, పశుపోషకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అదే సమయంలో, గతంలో ఆమోదించిన 7 షెడ్లు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వాటిని రద్దు చేసినట్లు రోలుగుంట ఏపీవో ఈశ్వరరావు వివరించారు. పశుపోషణ విభాగం ఈ సమస్యను త్వరగా పరిష్కరించి, నిధుల విడుదల చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఈశ్వరరావు తెలిపారు.

# రాత్రి స్టడీ అవర్ లో డిప్యూటీ డిఇఓ ఆకస్మిక తనిఖీ



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి21, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం కోరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న రాత్రి స్టడీ అవర్స్ ను జిల్లా ఉప విద్యాశాఖాధికారి పొన్నాడ అప్పారావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సహకారంతో నైట్ స్టడీ అవర్స్ సాయంత్రం 6నుండి 9 వరకు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తో ఉపాధ్యాయ బృందాన్ని డిప్యూటీ డిఇఓ అభినందించారు. విద్యార్థులకు ఉచితంగా వసతిని అందించిన కొర్ని అప్పలకొండ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులును ఉద్దేశించి అప్పారావు మాట్లాడుతూ విద్య ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని ,అజ్ఞానపు చీకట్లో నుండి జ్ఞాన వెలుగులలోకి నడిపించేదే విద్య అని నెల్సన్ మండేలా మాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులు తోట భగీరథ సౌజన్య దంపతులను ఆశీర్వదించిన హోం మంత్రి అనిత



**పాయకరావుపేట ఫిబ్రవరి 21 మనసులో మాట.** జనసేన సీనియర్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ కుమారుడు తోట భగీరథ వివాహం ఈనెల 19న అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం తోట నగేష్ ఇంటికి విచ్చేసి నూతన వధూవరులు తోట భగీరథ సౌజన్య దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 21:** సాహితీ స్రవంతి, విజయనగరం శాఖ ఆధ్వర్యంలో గురజాడ గృహంలో సాయంకాలం 6 గంటలకు మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని రేణుక అయోల రాసిన "రవిక" కవితా సంపుటి ఆవిష్కరణ, మాతృభాషా దినోత్సవం, రెడ్ బుక్ డే కార్యక్రమం చీకటి చంద్రికా రాణి అధ్యక్షతన జరిగాయి." రవిక" కవితా సంపుటి, గురించి కవి,పాయల మురళీకృష్ణ మాట్లాడుతూ, సాంప్రదాయాలు స్త్రీ స్వేచ్ఛను ఏ విధంగా హరించాయో, కవిత వస్తువు స్త్రీ అయినప్పటికీ, ఆధునిక స్త్రీ కూడా పడుతున్న ఇబ్బందులు గురించి, చక్కని కవిత్వాన్ని రేణుక చెప్పారని తెలియపరచారు. రచయిత వావిలపల్లి సృజన మాట్లాడుతూ, ఆధునిక యుగంలో కూడా స్త్రీకి స్వేచ్ఛ లేదని, స్వేచ్ఛ హరించే పద్ధతులే మారాయని, సమాజంలో స్త్రీకున్న చిన్నచూపు మారలేదని తెలియజేశారు. తరతరాలుగా స్త్రీ బానిసత్వాన్ని, నాలుగు గోడల మధ్య, కట్టుబాట్లు మధ్య స్త్రీ యొక్క అంతర్వేదనను, ఈ కాలం ఆధునిక మహిళ మధ్య ఉన్నటువంటి వ్యత్యాసాన్ని, సనాతన మహిళ రవిక తొడకు పోవడానికి, ఆధునిక అప్పర్ క్లాస్ మహిళ రైక అవసరం లేదన్న సందర్భాను మధ్య నలిగిన స్త్రీవాద భావాల గురించి కవిత్వంలో తెలియజేశానని రచయిత్రి రేణుక అయోలా తెలిపారు. అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం విశిష్టతను, అధికార భాషగా బంగ్లా ను చేయడం కోసం చేసిన ఉద్యమ నేపథ్యాన్ని, యునెస్కో పాత్రను ఈ సంవత్సరం యొక్క వివరాలను, లక్ష్యాలు గురించి డాక్టర్.జి. వి ఎస్. జయపాల రావు ప్రసంగించారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో విడుదలైన రోజుని రెడ్ బుక్ డే కింద జరుపుతారని వామపక్ష భావజాలం ప్రారంభమైన రోజుగా ఈరోజుకి ఎంతో విశిష్టత ఉందని, చిన్నారి తన ప్రసంగంలో తెలిపారు. పి. ఎస్. శ్రీనివాసరావు ఆహ్వానం పలకగా, జమ్ము బంగారమ్మ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి దివాకర్, జె.వి.వి అధ్యక్షులు ఎన్వి వెంకట్రావు, రాజగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు..



## ఆరోగ్యకరమైన సమాజానికి పరిశుభ్రత అవశ్యం - ఎంపీడీవో

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి21,(మనసులో మాట):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని ఎస్. రాయవరం ఎంపీడీవో పి. మీనా కుమారి అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని 28 గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఎస్ రాయవరం లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో మీనాకుమారితో పాటు డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండలంలోని గుడివాడ, తిమ్మాపురం గ్రామాల్లో విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెదమదిన సర్పంచ్ కొ ల్లిమల్ల ధనలక్ష్మికి భర్త వియోగం



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 21 (మనసులో మాట);** మండలంలోని పెదమదిన గ్రామ సర్పంచ్ కొ ల్లిమల్ల ధనలక్ష్మి భర్త, మండలం వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొ ల్లిమల్ల అచ్చంనాయుడు సోదరుడు కొల్లిమల్ల వెంకట్రావు అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న అనకాపల్లి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ శ్రీ గుడివాడ అమర్నాథ్ గారు శుక్రవారం ఉదయం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయనతో పాటు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బుచ్చయ్యపేట జడ్పిటిసి శ్రీ దొండా రాంబాబు గారు, బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, దిబ్బిడి సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం భాష, స్థానిక నాయకులు లాయర్ బాబురావు, బుచ్చయ్యపేట మాజీ సర్పంచ్ సుంకర సత్య రావు గాంధీ, మండలంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలు జోలికి పోవద్దు -ఎస్ ఐ విభీషణరావు



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి21,(మనసులో మాట):** విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు జోలికి పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్. రారవరం ఎస్ ఐ ఎ.విభీషణరావు సూచించారు. మండలంలోని పి ధర్మవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్గి ఉండాలని, సైబర్ నేరాలబారిన పడకుండా తమ కుటంబ సభ్యులందరికి అవగాహన కల్పించాలని ఎస్ఐ విద్యార్థులుకు తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత పై ధర్మవరం హైస్కూల్ విద్యార్థులుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకువివరాలు, పాస్ వర్డ్స్ నమ్మతగనివ్యక్తులు కుతెలపవద్దన్నారు.అన్లైన్ బ్యాకింగ్, యూపిఐ ద్వారా డబ్బులుదోచుకుంటారని అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు కల్గిఉండాలని, మితిమీరిన వేగం వద్దని ఆయన విద్యార్థులుకుసూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిపాల్గొన్నారు.

# టీ డ్కోగృహాల ప్రారంభం



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 21..** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బర్మా కాలనీలో టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సొంత ఇంటి కలను సాకారం చేసుకునే దిశగా అర్హులైన లబ్ధిదారులకు ఈ టిడ్కో ఇళ్లను అందించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు మరియు గృహ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ దల్లిగోవిందరెడ్డి, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్,జీలకర్ర రమణ పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |



శాసన మండలిలో

# శ్రీవారికి ఘోర అపచారం..

## జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ సభ్యుల నీచ రాజకీయం



- ▸▸ మత విశ్వాసాలతో ఆడుకుంటే సమాజం క్షమించదు
- ▸▸ శాసనమండలి ఘటనపై కూటమి నేతలతో కలసి రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక
- ▸▸ దేవుడి చిత్రపటాలను కాళ్లకు బూట్లు, చెప్పులతో పట్టుకోవడం అత్యంత హేయమైన చర్య
- ▸▸ ఫొటోలు విసిరేసి భక్తుల మనోభావాలను గాయపరిచారు.. సాక్ష్యాలు ఉన్నా బొత్స బుకాయిస్తారా?
- ▸▸ తిరుమల పవిత్రతను దెబ్బతీసిన చరిత్ర జగన్‌ది.. మండలి ఘటన యాదృచ్ఛికం కాదు
- ▸▸ జగన్ హయాం నుండి నేటి వరకు వైఎస్సార్ సీపీ అప్రజాస్వామిక పోకడలపై మంత్రి దుర్గేష్ విమర్శ..
- ▸▸ మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రజలందరూ ఏకం కావాలని పిలుపు
- ▸▸ మత విశ్వాసాలను దెబ్బతీస్తున్న వైసీపీ తీరుపై వారం రోజుల పాటు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ ప్రకటన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి చేసిన అపచారాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం తూర్పు గోదావరి జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో కలసి ఆయన మాట్లాడారు. ఇప్పుడు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు ఏ దేవుడి విషయంలో అయినా, ఏ మతం విషయంలో అయినా జరిగే అవకాశముందని మంత్రి దుర్గేష్ ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్న మనమంతా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం శాసన మండలిలో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తరపున ఒక బిల్లు ప్రవేశపెట్టే సమయంలో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి బూట్లు, చెప్పులు వేసుకుని మరీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటాలను పట్టుకున్నారని మంత్రి దుర్గేష్ వివరించారు. "పవిత్రమైన దేవుడి పటాలను గాలిలో ఊపుతూ, ఆ తర్వాత వాటిని నిర్లక్ష్యంగా కిందకు విసిరివేయడం చూసి మేము నిశ్చేష్టులమయ్యాం. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచే చర్య" అని ఆయన మండిపడ్డారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు, ముమ్మాటికీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్క్రీన్ ప్లే, డైరెక్షన్‌లోనే జరిగిందన్నారు. గతంలో తిరుమల డిక్లరేషన్‌పై సంతకం చేయకపోవడం, లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం వంటి ఘటనలే దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు. అంతే కాదు నాడు వారి హయాంలో ఇష్టం లేని వ్యక్తులను జైల్లో పెట్టించడం, వినతి పత్రాలు ఇవ్వడానికి ఆఫీసుకు వెళ్తే హౌస్ అరెస్టులు చేసి ఇంట్లో కూర్చోబెట్టడం, తప్పు లేకపోయినా ఏదో ఒక రకమైన కేసు బనాయించి ఇబ్బందులు పెట్టడం తదితర అప్రజాస్వామిక కార్యక్రమాలే మొదటి నుండి వైఎస్సార్ సీపీ వాళ్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వీటన్నింటిని వల్లే జగన్ ఒక నియంతగా పేరు తెచ్చుకున్నారని వివరించారు. ప్రస్తుతం శాసనమండలిలో వైసీపీ సభ్యులు బూట్లతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్ర పటాలు పట్టుకున్నారన్న ఆధారాలు స్పష్టంగా ఉన్నా, సీనియర్ నాయకుడైన బొత్స సత్యనారాయణ వంటి నేతలు వితండవాదం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదే విధంగా తిరుమల శ్రీవారికి సతీసమేతంగా పట్టువస్త్రాల సమర్పణకు వెళ్లకుండా ఒక్కడే వెళ్తారని, తిరుమలలో గోవింద నామ స్మరణనే మారుమ్రోగాలన్న నిబంధనను ఉల్లంఘించి సాక్ష్యాత్తు వారి పిన్నితో జగన్ రక్షకా గోవింద అనిపించుకున్న దుర్మార్గాన్ని చూశామని మంత్రి దుర్గేష్ ఫైర్ అయ్యారు. వైసీపీకి ఏ రకమైన నమ్మకాలు లేవు. ఏదో రకంగా గలాట చేయడం పరిపాటి అయింది.. భగవంతుణ్ణి కించపరచమని జగన్ ఇచ్చిన ప్రోత్సాహమని స్పష్టమవుతోందన్నారు. జగన్ కు ఎదుటి వారిని గౌరవించే మనస్తత్వం లేదని మరోమారు స్పష్టమైందన్నారు. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ అనుసరిస్తున్న ఇటువంటి మతవిద్వేష, అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టేందుకు కూటమి పక్షాన వారం రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తులు అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, కానీ వైసీపీ నేతలకు ప్రజాస్వామ్య విలువల పట్ల కనీస గౌరవం లేదని మంత్రి దుర్గేష్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించాల్సిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. సమాజమంతా కలిసి ఈ తరహా విధానాలను ఖండించాలని, నిర్దిష్టమైన ఆలోచన చేయకపోతే భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. భారతీయ సమాజంలో ఉండే వారికి పరమత సహనం ఉంది.. అది కోల్పోయే ప్రమాదం వస్తే ఎవరూ ఉపేక్షించవద్దన్నారు. సమాజంలో ఇటువంటి పోకడలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ఈ అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా శాసనసభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ జిల్లా అధ్యక్షులు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



2027 గోదావరి మహా పుష్కరాలపై

# ముందస్తు సన్నాహాలకు వేగం

- వారం రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సమర్పణకు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** గోదావరి మహా పుష్కరాలు –2027 విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో సమగ్ర సన్నాహక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్– జిల్లా మేజిస్ట్రేట్ కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ 2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని తూర్పు గోదావరి జిల్లాలో పార్కింగ్ స్థలాలు, పుష్కర నగర్‌ల కోసం అవసరమైన ల్యాండ్ పార్శిళ్ల గుర్తింపుపై ఏడు రోజుల్లోగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల ఆర్డీవోలు, ట్రాఫిక్ డీఎస్పీలు, రోడ్లు– భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, జిల్లా ఎండోమెంట్స్ అధికారులు, జిల్లా రవాణా అధికారి, ఏపీఎస్‌ఆర్టీసీ రీజినల్ మేనేజర్, సీపీఓ–రుడా తదితర శాఖాధిపతులు ఉమ్మడి తనిఖీల్లో పాల్గొనాలని సూచించారు.

క్షేత్ర సందర్శనల సందర్భంగా పుష్కరాలకు హాజరయ్యే యాత్రికుల రాకపోకల దృష్ట్యా ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలకు తగిన పార్కింగ్ స్థలాలు గుర్తించడంతో పాటు, గుర్తించిన ప్రదేశాల్లో ఎన్ని బస్సులు నిలిపి ఉంచవచ్చో ఖచ్చితంగా లెక్కించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి ఉపగ్రహ బస్ స్టాండ్ల గుర్తింపు, 2015 సంవత్సరం నుండి రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిసర ప్రాంతాల జాతీయ రహదారుల టోల్ ప్లాజా డేటా సేకరణ ద్వారా బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల సంఖ్య విశ్లేషణ చేయాలని ఆదేశించారు. గూగుల్ మ్యాప్స్‌లో సూచించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఎటువంటి విచలనాలు అనుమతించబడవని తెలిపారు. అదే రోజు ఉదయం నుంచి రెండు సెషన్లలో ఘాట్ల వద్ద ప్రస్తుత పరిస్థితి, ప్రమాదకరమైన–ఎక్కువ లోతు ఉన్న ప్రాంతాల గుర్తింపు, గత పుష్కరాల అనుభవాల సమీక్ష, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై అధికారుల అభిప్రాయాలు సేకరించారు. ముఖ్యంగా 2015 పుష్కరాల అనుభవాలను విశ్లేషిస్తూ భద్రత, రవాణా, జనసంచారం నియంత్రణపై సమగ్ర వ్యూహరచన అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనవరి 23న నిర్వహించిన సమావేశంలో చర్చించిన అజెండా అంశాలపై కూడా సమీక్ష నిర్వహించి, వాటి అమలుకు జిల్లా స్థాయిలో తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.



ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి సమయానికి హాజరై చక్కగా పరీక్షలు రాసి

# విజయం సాధించాలి

- కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందు మాధవ్

**కాకినాడ (మనసు లో మాట) ఫిబ్రవరి 22..** ఈ నెల 23 వ తేది నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షల సందర్భంగా పోలీ సు అధికారులు, సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాని ఆదేశించాసారు.పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్ మరియు సోలార్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా డి హెచ్ ఎం డి, హెచ్ హెచ్ఎండి లతో తనిఖీలు నిర్వహించలన్నారు పరీక్షలు పూర్తయ్యే వరకు విధులలో ఉప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ఈ వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును, కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా పోలీసు వారు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు . పరీక్షా కేంద్రాల వద్ద తప్పక ఈ క్రింది నియమ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.అభ్యర్థులకు నిర్దేశించిన సమయం ఉదయం 8.30 లోపు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవలెను. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు .అభ్యర్థుల సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించబడవన్నారు.పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వెయ్యవలెను. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొంతమని ఎస్ పి ఈ సందర్భంగా హెచ్చరించారు.

వైభవంగా శ్రీఘాకోళపు యశ్వంత్, యజ్ఞతల

# కల్యాణ మహోత్సవం

- వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి
- శివరాముడి తనయుడి పెళ్ళికి పెద్దలుగా విచ్చేసిన అతిరథ మహారథులు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** ఏపీఐఐసీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత, ఆర్యవైశ్య ప్రముఖుడు శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం తనయుడు యశ్వంత్, కోట్ల వెంకట సూర్య నాగేశ్వరరావు కుమార్తె యజ్ఞతతో కల్యాణం నేత్ర పర్వంగా జరిగింది. బెంగుళూరు 'ది లీలా భారతి సిటీ'లో శనివారం ఉదయం 10.26 గంటలకు శాస్త్రోక్తంగా వేద పండితులు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ అగ్ర నేతలు పెళ్ళి పెద్దలుగా విచ్చేసి వధూ వరులు యశ్వంత్, యజ్ఞతలను 'శతమానం భవతి' అంటూ నిండు మనసుతో ఆశీర్వదించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ వివాహ మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెళ్ళికి వచ్చిన వారంతా జగన్మోహన్ రెడ్డిని అతి చేరువగా చూడటానికి పోటీపడ్డారు. తనయుని వివాహానికి విచ్చేసిన జగన్మోహన్ రెడ్డిని శివరామ సుబ్రహ్మణ్యం అత్యంత ఆప్యాయంగా ఆహ్వానించి, వధూవరుల వద్దకు తీసుకువెళ్ళారు. "చిరకాలం సుఖ సంతోషాలతో అన్యోన్యంగా, నూరేళ్ళు వర్ధిల్లాలని" జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అత్యంత ఆప్త మిత్రుడు కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ జక్కంపూడి రాజా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి గణేష్, తవ్వా రాజా, అత్తి సత్యనారాయణ (అనుశ్రీ), పంతం కొండలరావు, నందూరి సుబ్బారావు, దూర్వాసుల సత్యనారాయణ తదితర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# నన్నయలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తెలుగు విభాగంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉప కులపతి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1952 ఫిబ్రవరి 21న బంగ్లా భాష కోసం ఢాకా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన ఉద్యమంలో ఐదుగురు యువకులు పోలీసు కాల్పుల్లో మరణించారని, భాష కోసం జరిగిన బలిదానమని యునెస్కో దీనిని పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న జరుపుకోవాలని సూచించిందని అన్నారు. తల్లి ఒడిలో ఏ భాష అయితే నేర్చుకుంటామో అది మన మాతృ భాష అవుతుందని, అటువంటి భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ఆ వ్యక్తికి ఉంటుందని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డీ జ్యోతిర్మయి అన్నారు. ఉప కులపతి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అంతరించిపోతున్న 19 గిరిజన భాషలకు లిపిని కనుగొని భాషా పరిరక్షణ చేశారని.. భాషలకు ఆమె చేసిన మహోపకారమని తెలుగు అధ్యాపకుడు డాక్టర్ వరప్రసాద్ కొనియాడారు. తెలుగు విభాగ కో ఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో పొలిటికల్ సైన్స్, ఎకనమిక్స్, సోషల్ వర్క్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. భాషా సాహిత్యాల గురించి, పరిరక్షణ గురించి అధ్యాపకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కిమ్స్ ప్రాంగణంలో

# 'ప్రపంచ తెలుగు మహాసభలు'

- కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు



**అమలాపురం( మనసులోమాట) ఫిబ్రవరి 21:** ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణతో కోనసీమ జిల్లాకు, అమలాపురానికి గర్వకారణమని కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ చైతన్య రాజు అన్నారు. ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీలలో కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరగనున్న ఈ మహాసభల ఏర్పాట్లను ఆయన పాత్రికేయులకు వివరించారు. ఈ మహాసభల వేదికకు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరును ఖరారు చేశామన్నారు. ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఏపీ, తెలంగాణ గవర్నర్లు, ఏ పి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ తో పాటు 20 మంది హైకోర్టు న్యాయమూర్తులు హాజరవుతున్నారని చైతన్య రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఇప్పటికే ఆహ్వానించగా, మంగళవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కూడా ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు, గరికిపాటి, తనికెళ్ల భరణి వంటి ప్రముఖుల ప్రసంగాలతో పాటు రెండు రోజుల్లో 8 సభలు, భారీ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తెలుగు భాషను కాపాడుకునే దిశగా, తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదన ఈ సభల్లో ప్రధానంగా చర్చకు రానుందని చైతన్య రాజు తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ కోసం చేస్తున్న కృషితో పాటు బాలయోగి, మెట్ల సత్యనారాయణ వంటి మహనీయుల పేరుతో కార్యక్రమాలు నిర్వహించడంపై ఎమ్మెల్యే ఆనందరావు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈ కార్యక్రమం ద్వారా మరింత వన్నె వస్తుందని, తెలుగు బాషా పట్ల చైర్మన్ చైతన్య రాజు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గోడి సత్తిబాబు రాజు,మోకా వెంకట సుబ్బారావు, బోనం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కార్టూనిస్టు శేఖర్ కు సన్మానం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** మాతృ భాషా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో కార్టూనిస్టు శేఖర్ ను ఘనంగా సత్కరించారు. ప్రపంచ తెలుగు కవుల మహాసభలో ప్రపంచ తెలుగు కవుల సంఘం, త్రివర్ణ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర జానపద మాజీ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ సారధ్యం వహించారు. కార్టూనిస్టు శేఖర్ వ్యంగ్య చిత్ర కవితకు గాను జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించారు.

## జనసంద్రంగా తొలి తిరుపతి క్షేత్రం



**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 21;** పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రం శనివారం జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి శృంగారం వల్లభ స్వామి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ మొయిళ్ళ సంధ్య, ఈవో వడ్డీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులకు, యాత్రికులకు ఆలయంలో శృంగారం వల్లభ స్వామి దర్శనాలను కల్పించారు. శనివారం ఒక్కరోజే భక్తుల నుండి 2 లక్షల 54వేల 560 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు శ్రీ భూ సమేత శృంగార వల్లభ స్వామికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి దర్శనాలకు తరలివచ్చిన భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం అన్నప్రసాదం అందించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ ప్రతినిధులు కృష్ణ, గ్రామస్తులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 21..** రావులపాలెం మండలం రావులపాడు వద్ద బొబ్బర్లంక ముక్కామల ప్రధాన పంట కాలవలో సుమారు 50, 55 వయసుగల మృతదేహం లభ్యం అయినట్లు రావులపాలెం ఎస్సై కెవి రమణారెడ్డి తెలిపారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహం వివరాలు సుమారు ఐదు అడుగులు ఆరు అంగులాలు ఎత్తు, బక్క పలుచగా ఉండి గడ్డం జుట్టు మెరిసి ఉన్నాయని, కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు.

## నేడే గారపాడు ప్రసన్నాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం



**పల్నాడు, ఫిబ్రవరి 21, (మనసులో మాట):** పెదకూరపాడు మండల పరిధిలోని గారపాడు గ్రామంలో ఈనెల 22వ తేదీన ప్రసన్నాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు అనంతరం వారు ఆదివారం వేదమంత్రాలు మంగళవాద్యా నడుమున గణపతి పూజతో ప్రారంభించి ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు భక్తులచే ఆకు పూజ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# తెలుగు సాహిత్యంపై సమగ్ర అవగాహన ముఖ్యం

### - తెలుగు విశ్వ విద్యాలయంలో మాతృ భాష దినోత్సవ సభలో వక్తలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** రాజమహేంద్రవరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఉదయం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. సభాధ్యక్షుడిగా తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య డీ మునిరత్నం నాయుడు వ్యవహరించారు.

ప్రధాన వక్త వీవీఎన్ఎస్ మూర్తి (వ్యవస్థాపకుడు ప్రాజెక్ట్ అంతర్యామి) మాట్లాడుతూ తెలుగు భాష ఎంత గొప్పదో వివరిస్తూ వాటి ప్రయోజనాలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యక్షుడు డాక్టర్ రెంటాల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు భాషపై నేటి యువతకు గొప్ప అవగాహన కలిగించాలని, ప్రతి అంశంలోనూ తెలుగుకు గల ఆవశ్యకత గురించి సమగ్రంగా వివరించారు. హాజరైన వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు సముచితమైన ఉపన్యాసం ద్వారా తెలుగుజాతి సముద్ధరణకు కళాశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు వారి బాధ్యతగా పిల్లలకు తెలుగు సాహిత్యంపైన పూర్తి అవగాహన కలిగించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. సభాధ్యక్షుడు ఆచార్య డీ మునిరత్నం నాయుడు మాట్లాడుతూ ఈ తెలుగు విశ్వ విద్యాలయాన్ని మరింత అభివృద్ధికి కృషి జరుగుతోందని.. వారి అనుభవాలను వివరించారు. ప్రస్తుతం తెలుగు విశ్వ విద్యాలయం ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, తెలుగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే ఈ విశ్వ విద్యాలయం యువతరానికి, నవతరానికి ఉపయుక్తమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం 'అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం' సందర్భంగా తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తదనంతరం 'రాకా' సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం ప్రధాన కార్యదర్శి జీవీ రమణ, కోశాధికారి సూరపురెడ్డి తాతారావులు తెలుగు తల్లి జ్ఞాపికతో విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య మునిరత్నం నాయుడిని సత్కరించారు. జాతీయ గీతాలాపనతో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ కార్యక్రమం ముగియడంతో ఆహుతుల అభినందనలను నిర్వాహకులు అందుకున్నారు.

# క్రైస్తవులు ఐక్యతతో ముందుకు సాగాలి

### - వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ ఎస్.సి సెల్ ఉపాధ్యక్షుడు జాన్ వేస్లీ



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 21..** జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుండ జాన్ వేస్లీ తెలిపారు. శనివారం నియోజకవర్గం లోని కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో దారా ప్రసాద్ ఆగాపే చర్చ్ లో నియోజకవర్గ వ్యాప్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 4 మండలాల నుంచి సుమారు 120 మంది హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల క్రైస్తవులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా క్రిస్టియన్ పెద్దలు జార్జి బాబు ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగిందని ఈ కమిటీలో సుమారు 20 మంది సభ్యులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రెసిడెంట్ శాంతి ప్రసాద్. సువార్త పాల్. అబ్రహం. డేవిడ్. సాల్మన్ రాజ్. విజయ్ చంద్ర. తిమోతులు. ప్రభుదాస్. జస్పెర్. ప్రసాద్. సాల్మన్ రాజ్. కిషోర్. జయరాజ్. రాజ్ కుమార్. ఆశీర్వాదం. జయబాబు. క్రిస్టోఫర్. ప్రేమ్. తదితరులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్ నిర్వహణలో మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు చర్యలు




**కాకినాడ ( మనసులో మాట )ఫిబ్రవరి 21..** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల ర్యాంకింగ్లో కాకినాడ నగరం లోని అన్న క్యాంటీన్ల నిర్వహణను మెరుగైన ర్యాంకింగ్ సాధించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.. ప్రజల నుంచి అందిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నిర్ధారించిన ఈ ర్యాంకును మరింత మెరుగుపరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణను పర్యవేక్షించేందుకు నియమితులైన ప్రత్యేక అధికారులు, కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ, నగరంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఐదు అన్న క్యాంటీన్ల సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. భోజన నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన, వినియోగదారులతో సానుకూల వ్యవహారం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి సానుకూల ఫీడ్‌బ్యాక్ సాధించడం ద్వారానే ర్యాంకు మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్లలో అందించే ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ, పారిశుధ్య ప్రమాణాల కచ్చితమైన అమలు, ఫిర్యాదులపై తక్షణ స్పందన వంటి అంశాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి క్యాంటిన్‌లో రోజువారీ పర్యవేక్షణ నివేదికలు సిద్ధం చేసి, లోపాలను వెంటనే సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించడమే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యమని, ఈ సేవలను మరింత ప్రజానుకూలంగా మార్చేందుకు నగర పాలక సంస్థ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కాకినాడను తొలి స్థానంలో నిలపడం కోసం సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, ఈఈ కనకరావు, డీఈలు ప్రవీణ్, డి. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ మేనేజర్ శిరీష్, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నీచ రాజకీయాలకు పరాకాష్ట..

### - దేవుడి పటాలతో రాజకీయం చేస్తారా?: మాజీ ఎమ్మెల్యే వర్మ ఆగ్రహం



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 21:** వైసీపీ ఎమ్మెల్యేలు రాజకీయ స్వలాభం కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్రంగా విమర్శించారు. శనివారం పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసన మండలి లో వైసీపీ సభ్యులు కాళ్ళకు బూట్లు, చెప్పులు ధరించి సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను ప్రదర్శించడం హిందూ ధర్మాన్ని అప్రతిష్ఠ పాలు చేయడమేనని ఆయన మండిపడ్డారు. లడ్డూ కల్తీ పాపానికి పశ్చాత్తాపం చెందాల్సింది పోయి, కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు దేవుడి పటాలను సైతం రాజకీయాల్లోకి లాగడం దారుణమన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థపై సాక్షి మీడియా చేసిన అసత్య ప్రచారాలను ఢిల్లీ హైకోర్టు తప్పుబట్టిందని, వెంటనే ఆ కంటెంట్ తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం జగన్మోహన్ రెడ్డి తప్పుడు రాజకీయాలకు నిదర్శనమని వర్మ పేర్కొన్నారు. తిరుమల స్వామి వారికి వైసీపీ నాయకులు తక్షణమే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు భవిష్యత్తులో పునరావృతమవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బొజ్జా సతీష్, సకుమల్ల గంగాధర్ రావు, మడికి ప్రసాద్, నామ దొరబాబు, కందా సుబ్రహ్మణ్యం, ఓరుగంటి రమేష్, రావుల రవి, ఎలుబండి బాబులు, బెజవాడ సురేష్, అప్పారావు, అంబటి మూర్తి, కృష్ణారెడ్డి, మరిడి రాజు, సత్తిబాబు, కొండేపూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ కి భాత్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 21..** రాష్ట్ర పార్టీ ఆదేశాలతో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎం మాధవ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు "మన్ కీ బాత్" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కాజులూరు మండల బీజేపీ అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మీరా సాహెబ్ , ఉపాధ్యాయులతో కలిసి "మన్ కీ బాత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరై ప్రసంగించారు. ముఖ్య అతిథి వీరబాబు మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల నాలుగో ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా నిలుస్తోందని ఆదివారం సెలవు దినం కావడంతో విద్యార్థులందరికీ సోమవారం నాడు ప్రతి తరగతి గదులను విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విజ్ఞానవంతమైన సందేశాలు అందుతున్నాయని, ముఖ్యంగా డిడి సప్తగిరి ద్వారా తెలుగులో ప్రసారం కావడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా మారిందని చెప్పారు. ప్రతి పాఠశాలలో "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రదర్శించేందుకు అవసరమైన లింక్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తరగతి గదుల్లో స్క్రీన్ల ద్వారా విద్యార్థులకు వినిపించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. విద్యార్థులలో జ్ఞానాభివృద్ధి, జాతీయ చైతన్యం పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.



# సమిశ్రగూడంలో టీడీపీ పాజిటివ్ బూత్‌ల సందర్శన

### బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కాశి నవీన్ కుమార్ పిలుపు

**నిడదవోలు (మనసులో మాట), ఫిబ్రవరి 21:** నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పాజిటివ్ బూత్‌ల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ గ్రామంలోని 60, 61 బూత్‌లను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం ద్వారానే రాబోయే ఎన్నికల్లో కూడా ఘన విజయం సాధించి ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం దక్కుతుందన్నారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం మమేకమై ప్రతిపక్ష పార్టీల కుట్రలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికి చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల పార్టీ అధ్యక్షుడు వెలగన సూర్యరావు, క్లస్టర్ ఇంచార్జ్ కోరశిఖ చంద్రమౌళి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోగిన శ్రీనివాసరావు, బూత్ ఇన్చార్జిలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పీఎంపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు అధ్యక్షతన రాజేంద్రనగర్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు పాల్గొని మాట్లాడారు. గతేడాది క్యాన్సర్ పై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించిన అన్ని జిల్లా, మండల కమిటీలను అభినందించారు. ఈ ఏడాది అవయవదానం, జీవన దాన్ పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలలో విధిగా హాజరవ్వాలని, నూతనంగా జాయిన్ అయిన సభ్యులు సంఘ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రాథమిక వైద్య సేవలందించేలా మండల నాయకులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారు ఎన్ జయసూర్య, రాష్ట్ర కోశాధికారి ఎస్ వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే జనార్ధన్, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, పీ దేవానందం, ఏఆర్కే పరమేశ్వర్లు, ఆనందం సుబ్బారావు, ఎం జయరామ్, అబ్దుల్ రెహమాన్ ఖాన్, జితేంద్ర, గోరంట్ల శేషయ్య, శ్రీనివాస్, ఆర్ భూపతి, ఎన్ సింహాచలం, కే జనార్ధనరావు, షేక్ తనీషా, మట్టా వీరబాబు, ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చున్నీలాల్ జాజూ పాఠశాల ను సందర్శించిన ఆర్జేడీ నాగమణి

### - జీఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక అమలు తీరి పరిశీలన
### - విద్యార్థుల సమాధానాలు సంతృప్తికరం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** స్థానిక చున్నీలాల్ జాజూ నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను కాకినాడ ప్రాంతీయ విద్యా సంచాలకురాలు (ఆర్జేడీ) జోన్-2 జీ నాగమణి ఆకస్మికంగా సందర్శించారు. ఒకటవ తరగతి విద్యార్థులతో ఎక్కువ సేపు ముచ్చటించి వారు చెప్పిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. వారందరితో కలసి థమ్సప్ సింబల్ ప్రదర్శించారు. రెండు, మూడు తరగతి విద్యార్థుల స్థాయిని పరిశీలించారు. జీఎఫ్ఎల్ఎన్ స్ట్రీమ్ స్థాయి లో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. హెచ్ఎం గోపి అప్పారావు, ఉపాధ్యాయులు వీ మౌళిక, ఎస్ సోమశేఖర్, పద్మావతి, ఉదయభాను పాల్గొన్నారు.

# గంటా పకీర్ణ ను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 21..** జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు గంటా పకీర్ణ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం జగ్గంపేట ఎమ్మెల్యే ,టీటీడీ పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ శనివారం పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు,దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పి లా మహేష్, మండపాక అప్పన్న దొర, కేశి రెడ్డి శ్రీను, నకిరెడ్డి సూర్యవతి, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, గల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# క్షమించు తల్లి..

**- చిత్తశుద్ధి వుంటే అయేషా మీరా కేసును అధికారికంగా అప్పగించండి.. ఛేదించి చూపిస్తా**

**- ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** పాపం ఈ చిట్టి తల్లి హత్య కేసును ఛేదించగల నైపుణ్యత మన ప్రభుత్వాలకు లేకపోయింది. సీబీఐ సైతం చేతులెత్తేయటం భాదాకారమని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బీ ఫామ్స్ విద్యార్థి ఆయాషా మీరాను అత్యంత క్రూరంగా పాశవికంగా హత్య చేసిన నేరస్తులను నేటి వరకు పట్టుకోలేని నిస్సహాయ చేతకాని ప్రభుత్వాలు మన ప్రభుత్వాలని మండిపడ్డారు.

క్షమించు తల్లీ.. నా ఆంధ్ర రాష్ట్రంలో నీ హత్యకు కారకులైన దుర్మార్గులను పట్టుకోమని కోరే నాటి విద్యార్థి చైతన్యం నేడు లేకపోయిందన్నారు. ఉన్న సమయం అంతా ఎందుకు పనికిరాని సినిమా అభిమానులుగా తిరగటం.. కొంతమంది మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారటంమే..అసలైన పనిగా బిజీ బిజీగా ఉంటున్నారని చిరాకపడ్డారు. బాధిత మృతురాలు తల్లి అలసిపోయారని, న్యాయాన్ని పొందలేని స్థితి నేడు బాధితులను శాసిస్తున్నాయని..న్యాయం అందించే మానవత్వం నేటి పాలకులకు లేదని..అందుకే పోరాడలేను అని ఆవేదనతో పోరాటం విరమించుకుంటున్నట్టుగా అర్థం అవుతోందన్నారు. అయేషా మీరా.. హత్య కేసు నేటికి 18 ఏళ్లు, ప్రత్యూష కేసు 23 ఏళ్లు ఆ తల్లుల పోరాటాలు మాతృత్వాన్ని గెలిపించాయి గానీ.. రాక్షస పాలకుల నుండి న్యాయం పొందలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

భయం, బలహీనతలతో కులం, మతం అంటూ, సినిమా అభిమానులమంటూ మాదకద్రవ్యాలకు బానిసలుగానే జీవితాలు చాలించేస్తున్నారన్నారు. చివరకు పశు జీజీతాన్ని కూడా గెలవలేక హీనులుగా మిగిలి పోతున్నారని మేడా ఒకింత అసహ్యాన్ని వ్యక్తం చేశారు. అయేషా మీరా హత్య కేసులోను, ప్రత్యూష, సుగాలి ప్రీతి, రాజమండ్రిలో యాసిడ్ దాడిలో మరణించిన నిక్కి సంతోషిణి కేసుల్లో నేటికీ నేరస్తులను ఛేదించగల సామర్థ్యం మన పోలీసు వ్యవస్థకు లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం కేసుల్లో ఒక్కటే లోపం.. పోలీసు ఇన్వెస్టిగేషన్ వైఫల్యం అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అవినీతి, రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా న్యాయాన్ని తొక్కేస్తున్నాయని, వాస్తవాలను కట్టి పడేస్తున్నాయనేది అగ్నికణం లాంటి పచ్చి నిజమిదన్నారు.

"ఏ సమస్యా నాదాకా రాలేదు".. అని భావించి కళ్ళముందు జరిగే ఇలాంటి దారుణ ఘటనల పట్ల కూడా ప్రజలు మౌనంగా ఉండటం.. రేపు ఇలాంటి దారుణాలు మన గడప వరకూ వస్తూనే ఉంటాయని గుర్తించకుండా 100 ఏళ్లు బ్రతికేద్దాం అనే ఆశతో మురికి జీవితాలకు అంకితమై పోతున్నాము..ఛీ ఇదీ ఒక బ్రతుకేనా అని ఆవేదనా స్వరంతో సమాజాన్ని మేడా ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన నిర్భయ దారుణ ఘటనలో వచ్చిన స్పందన కూడా మన ఆంధ్ర రాష్ట్రంలో రాకపోవటం సిగ్గుచేటని, ఎందరో ఇలాంటి ఘోరలకు బలి అవుతూనే వున్నారన్నారు. వెలుగులోకి వచ్చినవి మాత్రం ఇలాంటివి కొన్ని మాత్రమేనని చెప్పుకొచ్చారు.

ప్రభుత్వ అసమర్థతకు మేడా శ్రీనివాస్ బహిరంగ ఛాలెంజ్..

అయేషా మీరా హత్య కేసును అధికారికంగా అప్పగించండి.. ఒక న్యాయవాదిగా అనేక క్రిమినల్ కేసుల్లో సీనియర్ న్యాయవాదులతో కలసి పనిచేసిన అనుభవంతో క్లోజ్ చేసిన అయేషా మీరా కేసును ఛేదించటంలో నా సామర్థ్యాన్ని నిరూపించుకుంటాను. న్యాయ వృత్తిలో 15 ఏళ్ల అనుభవం వున్న నేను కచ్చితంగా కేసును ఛేదిస్తానని..నాకు ఆ నమ్మకం ఉందన్నారు.

ప్రస్తుతానికి అయేషా మీరా తల్లి పోరాటంలో అలసిపోవచ్చునని..కచ్చితంగా అయేషా మీరా తల్లి పోరాటానికి న్యాయం చేసే ఒక ప్రభుత్వం వస్తుంది..ఒక శక్తి దిగి వస్తుంది.. అది ఎప్పుడూ ఎలా అనేది కాలానికి మాత్రమే తెలుసన్నారు. ఆ సమయం కోసం ఎంతో ఉత్కంఠతతో, ఆతృతతో..ఎన్నో ఆశలతో నేను..నాకులానే నా సహ న్యాయవాదులు, మిత్రులు ఎదురు చూస్తున్నామని మేడా శ్రీనివాస్ చెప్పారు. మరి మేడా వినతిని ప్రభుత్వం అంగీకరిస్తుందా అంటే అనుమానమే. వేచి చూడాలి.

# సహకార ఉద్యోగుల నిరవధిక సమ్మె

**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 21..** కాజులూరు మండలం గొల్లపాలెం డిసిసిబి బ్యాంక్ వద్ద సహకార సంఘం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఈరోజుతో మరింత ఉత్కంఠభరిత దశలోకి ప్రవేశించింది. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ ఉద్యోగులు ఐక్యంగా ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ సమ్మె ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోంది. ఉద్యోగులు ప్రధానంగా వేతన సవరణలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పదోన్నతుల ప్రక్రియలో పారదర్శకత, మరియు సేవా భద్రత వంటి అంశాలపై తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో నిరవధిక సమ్మెకు దిగినట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు.



సహకార సంఘాలు రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీ వంటి కీలక సేవలను అందిస్తున్నాయి. సమ్మె కారణంగా ఈ సేవలు నిలిచిపోవడం తో రైతులకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా రబీ సాగు సీజన్‌లో ఈ అంతరాయం ఆర్థికంగా భారంగా మారే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో లావాదేవీలు నిలిచిపోవడంతో స్థానిక వ్యాపార వర్గాలు కూడా ఆందోళన చెందుతున్నాయి.

ఇప్పటివరకు అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాలేదని ఉద్యోగ సంఘ ప్రతినిధులు పేర్కొంటున్నారు. అయితే సమస్య పరిష్కారానికి చర్చలు జరుగుతున్నాయని సమాచారం. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగులు శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తూ తమ ఐక్యతను చాటుతున్నారు. మహిళా ఉద్యోగులు, సీనియర్ సిబ్బంది సైతం సమ్మెలో చురుకుగా పాల్గొనడం గమనార్హం. ఇది కేవలం వేతనాల కోసం మాత్రమే కాక, గౌరవప్రదమైన సేవా పరిస్థితుల కోసం జరుగుతున్న ఉద్యమమని వారు పేర్కొంటున్నారు.

సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. వాటి సజావుగా నిర్వహణ ప్రజల సంక్షేమానికి అత్యవసరం. ఉద్యోగుల సమస్యలు సమయానికి పరిష్కరించకపోతే దీర్ఘకాలిక ప్రభావాలు ఎదురయ్యే అవకాశముంది. కాబట్టి ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పరస్పర చర్చల ద్వారా త్వరిత పరిష్కారం కనుగొనాలని కాజులూరు రైతులు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ డైరెక్టర్ అప్పలరాజు , సీఈవోలు స్వాతి కుమార్‌వి. వెంకటసుబ్బారావు, సిహెచ్ మూలరెడ్డి కే .వెంకటనరేష్ జి. శ్రీరాములు వి. శ్రీరామచంద్రరావు కే. త్రిమూర్తులు కే. వెంకటేశ్వరావు పి. శ్రీనివాస్ సంఘ సిబ్బంది. రామనాయుడు, శ్రీను, కాశీ, సిద్దు, సతీష్, సురేష్, మణికంత, కుమారి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, శ్రీనివాస్, కొండా, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఫిర్యాదు

**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 21.** మందకృష్ణ మాదిగ (ఏలియా) తెలంగాణ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను, బాబు జగజ్జీవన్ రావ్ ను పోలిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడ్డాన్ని ముమ్మిడివరంలోని ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. శనివారం స్థానిక బుద్ధ పార్కు వద్ద నుండి ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మందకృష్ణ అనుచిత వ్యాఖ్యలపై స్థానిక తాసిల్దార్ సుభాష్ కు, ఎస్సై డి. జ్వాలా సాగర్ లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ త్యాగ ఫలితంగా మనకు స్వతంత్రం రావడం జరిగిందని, తదుపరి రాజ్యాంగ నిర్మాణంలో రచనా కమిటీ అధ్యక్షుడుగా అంబేద్కర్ కృషిని భారత దేశ సొంతరోద్యమకారులే కాకుండా ప్రపంచ దేశాలు ఆయన విగ్రహాలను పెట్టి కొని ఆడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో వర్గాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, కులాలను ప్రేరేపిస్తూ దేశంలో అల్లకల్లో సృష్టించే విధంగా అంబేద్కర్ను తక్కువ చేసి కృష్ణ మాదిగ మాట్లాడుతున్నాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. అంబేద్కర్ను తక్కువ చేసి మాట్లాడడం అంబేద్కర్ ఒక కులానికి నాయకుడుగా వక్రీకరించడం, జగజ్జీవన్ రావ్ ను ఒక కులానికి నాయకుడుగా చిత్రీకరించి రాజకీయ దురుద్దేశంతో వర్గాల మధ్య చిచ్చు రేపుతున్న కృష్ణ మాదిగ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి ద్వారా రద్దు చేయాలని, రాజా ద్రోహం నేరం మోపి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రక్షకులైన రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి ఈ విషయంపై తక్షణం చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజా సంఘాలు అంబేద్కర్ అభిమానులు మరో ఉద్యమానికి సమాయత్తం అవుతారని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకునేలా గవర్నర్, రాష్ట్రపతికి ఈ ఫిర్యాదు రిఫర్ చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలను ,రాజ్యాంగ రక్షణను కాపాడాలని ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వార తరఫున పార్టీ రాష్ట్ర నాయకులు పెనమల సుధీర్, పెయ్యిల పరశురాముడు, ఎలమంచిలి బాలరాజు, ముధే వెంకటరావు, కాశీ బాబు జగజీవన్ రావ్, కాశి లాజర్, ధోనిపాటి ఆంజనేయులు,కాశీ సింహాద్రి వరియ, పీవీ చక్రవర్తి తదితరులు నాయకత్వం వహించారు.



# ప్రజా సమస్యలు పట్టని ప్రతినిధులు

**- మొక్కు బడిగా మండల మీటింగ్**


**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 21;** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ఎంపీటీసీలు, సర్పంచులు ప్రేక్షక పాత్ర వహించడంతో, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతిని వివరించడంతో మొక్కుబడి తంతుగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సాధారణంగా ప్రస్తుత మండల పరిషత్ పదవీకాలం చివరి దశకు చేరుకున్న తరుణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీలు సర్పంచులు చిట్టచివరగా కృషి చేయవలసి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా మండల పరిషత్ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాత్రం సర్వసభ్య సమావేశంలో పాల్గొని, తమ పదవి చిత్తశుద్ధిని చాటుకున్నారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి, మండల పరిషత్ పరిపాలన అధికారి సత్యనారాయణమూర్తి ఆయా శాఖల ప్రగతికి శ్రీకారం చుట్టారు. పెద్దాపురం మండలంలో నులిపురుగులు నివారణకు చర్యలు చేపట్టినట్లు వైద్యాధికారి కిరణ్ బాబు వివరించారు. బోధవ్యాధి అధికంగా ఉన్నందున సంపూర్ణ పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. డిప్యూటీ విద్యాశాఖ అధికారి శర్మ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల కోసం 9 కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, 10 విద్యార్థుల కోసం వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను పార్టీ కల్చర్ అధికారి శైలజ వివరించారు. పండ్ల తోటలు, పామాయిల్ తోటల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు శైలజ వివరించారు. మత్స్య శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ఆ శాఖ ఇన్స్పెక్టర్ నూకరాజు వివరించారు. ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలని, ప్రస్తుత వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు సహకరించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గంగాధర్ కోరారు. పెద్దాపురం మండలంలో 14 కోట్లతో 73 పనులు చేపట్టినట్లు మండల ఇంజనీర్ రత్నం తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతిని వివరించడంతో, మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యల పైన, ఆయా పథకాల పైన సమీక్ష లేకుండానే ముగిసింది.




# గురుకుల విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి పంపిణి

**ముమ్మిడివరం (మనసులో మాట ) ఫిబ్రవరి 21..** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చునని పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా కార్యవర్గ పేర్కొంది. శనివారం ముమ్మిడివరం మండల పరిధిలోని తానేలంక బాలికల గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న సుమారు 78 మంది పదో తరగతి విద్యార్థినిలకు శనివారం పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సారథ్యంలో మోకా దినేష్ రాంజీ అంబేద్కర్ జ్ఞాపకార్థం సుమారు 7 వేల రూ.వ్యయంతో సమకూర్చిన పరీక్ష సామగ్రి ఎగ్జామ్ పెడ్,పెన్,పెన్సిల్, స్కేల్ లను 78 మంది విద్యార్థినులకు ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు సుధీర్,చినబాబు మరియు శరత్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని,వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళికా బద్ధంగా చదివి గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా దాతల సహకారంతో పరీక్ష సామగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకా కృష్ణ మూర్తి, రవి తేజ, పి అర్జున రావు, పి ఎ స్వామి, పాఠశాల ఉపాధ్యాయి నిలు బేబీ, మేరి సుజాత లతో పాటు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం (ఎస్ - 16)మండల శాఖ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు ఆద్వర్యంలో సమకూర్చిన పరీక్ష సామాగ్రిని వెనుకబడిన సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న 25 మంది ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కాశి వెంకటాచార్య, ఎం ఆశీర్వాదం, జగజీవన్ రామ్, జె బాలకృష్ణ, జనిపల్లి సత్యనారాయణ,కె రాము, ఎన్ శ్రీనివాస్,చికిలే తిరుపతిరావు,ప్రసాద్ మరియు హాస్టల్ వార్డెన్ పి కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న కమలనాధులు

**- రాహుల్ దిష్టిబొమ్మతో బీజేపీ శ్రేణుల నిరసన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** ఇండియా ఏఐ ఎక్స్‌పో లో శుక్రవారం కాంగ్రెస్ గుండాలు భారత మండపంపై దాడి చేసి భారత ప్రధాని నరేంద్ర మోదీని అవమానపరిచారని నిరసిస్తూ నగరంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. స్థానిక నందెం గనిరాజు జంక్షన్ వద్ద బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య మాట్లాడుతూ ఏదైతే నిన్న కాంగ్రెస్ యువజన విభాగానికి చెందిన వ్యక్తులు ఏఐ సమ్మిట్లో అర్థ నగ్న ప్రదర్శన దేశ గౌరవాన్ని కించపరిచేటట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దేశ విద్రోహ కార్యక్రమాలు కాంగ్రెస్ నిర్వహించడం వల్లే కాంగ్రెస్ దేశంలో అన్ని చోట్లా తుడిచి పెట్టుకు పోయిందని, మిగిలిన ఒకటీ రెండు చోట్ల నుంచి కూడా త్వరలోనే తుడిచి పెట్టుకు పోతుందన్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ అన్న నినాదం నిజమవుతోందని, దానికి ప్రజలే ముందుండి ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేపు సత్య సాయి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండవల్లి సాయి, బీజేవైఎం నాయకులు పెరుమాళ్ళ పవన్, గంద్రోతు పవన్, మజ్జి శివ, గోవింద్, కృష్ణ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పెదపూడి డిసిసిబి బ్రాంచ్ వద్ద ఉద్యోగుల ఆందోళన



**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 21;** పెదపూడి లో కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ వద్ద సొసైటీల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. సహకార ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేశారు. పెదపూడి మండలంలోని సహకార ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు సత్యసాయి బాబు, బాలచక్రం, మంచింశెట్టి దుర్గారావు తదితర నేతల ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగింది. సిఐటియు నేతలు సహకార ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. సమ్మె శిబిరాన్ని సిఐటియు నేతలు సందర్శించారు. సహకార సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, పాలకులు కృషి చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా నేత దువ్వా శేష బాబ్జి డిమాండ్ చేశారు. సిఐటియు పెదపూడి మండల శాఖ అధ్యక్షురాలు మిరియాల రాజేశ్వరి మాట్లాడుతూ సహకార సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలంలోని ఐదు సొసైటీలకు చెందిన ఉద్యోగులు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 21..** విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఎంపీడీవో జె .రాంబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కుయ్యేరు జడ్పీ పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల చదువు మధ్యాహ్న భోజన పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళికతో చదివితే నూరు శాతం విజయాన్ని సాధించవచ్చని సూచించారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని అన్నారు. అందుకే ప్రతి విద్యార్థి ప్రతిరోజూ సమయ పట్టిక ప్రకారం చదవాలని సూచించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు ఒక నిర్దిష్ట అంశాన్ని పూర్తి చేయడం, వారానికి ఒకసారి పునర్విమర్శ చేయడం, ప్రతి నెల మోడల్ పరీక్షలు రాయడం వంటి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బలహీన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టి, ఇంట్లో అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదువుకోవాలని, సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎంపీడీవో రాంబాబు పిలుపునిచ్చారు. సరైన ప్రణాళిక, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శనం ఉంటే విద్యార్థులు ఖచ్చితంగా మంచి ఫలితాలు సాధించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇలా 100 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తే పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు నాణ్యమైన విధంగా అందించాలని మెనూ ప్రకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

# కాకినాడ కలెక్టరేట్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 21..** ప్రతినెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ టి.తిప్పేనాయక్, వికాస పీడీ కె.లచ్చారావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ రావు, సెక్షన్ల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవోడంతో పాటు రోజు విధుల నిర్వర్తించే ప్రభుత్వం కార్యాలయాలు కూడా పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డీఆర్వో మానవహారం నిర్వహించి అందిరిచే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ లోని పరిసరాలను శుభ్రం చేశారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను దైనందిన జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలి



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 21:** సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను దైనందిన జీవితంలో ఒక భాగంగా అలవర్చుకొని చెత్త రహిత పరిపాలన, సమాజ స్థాపన దిశగా ముందడుగు వేయాలని కలెక్టరేట్ పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు సిబ్బందికి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని పరిశుభ్రత కార్యక్రమాలు జీరో వేస్ట్ లిటర్ గవర్నెన్స్ ( చెత్త రహిత పరిపాలన) పేరిట సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినంగా ప్రభుత్వం పాటించాలని ఆదేశం చిందని మంచి ఆలోచనలు ఆరోగ్యవంతమైన జీవన శైలి స్వచ్ఛమైన వాతావరణం నెలకొల్పేందుకు స్వ చ్ఛత కార్యక్రమాలను చేపట్టి పర్యావరణ పరిర క్షణ దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం మరియు పరిశుభ్రత కొరకు కృషి చేయాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను పాలిథిన్ కవర్లను పూర్తిగా నిషేధించాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన జనపనార వస్తువులను విరివిగా వాడాలన్నారు. వ్యర్థ రహిత జీవనశైలి పద్ధతులపై ఉద్యోగులు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందన్నారు. హోమ్ కంపోస్టింగ్ యూనిట్ ను నిర్వహించు కోవాలని వ్యర్థాలు సేకరణకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పరిపూర్ణ మైన స్వచ్ఛతను సాధించడానికి అందరూ సమిష్టిగా ఉద్యమించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ నియమాలను తప్పనిసరిగా ఆచరించాలన్నారు. చెత్తను తడి పొడి చెత్త గా వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేసి పరిసరాలను గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా సంకల్పం పై సిబ్బం దితో ప్రతిజ్ఞ చేయించారు ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలలో అందరినీ భాగస్వాము లను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్లు రమణ కుమారి నాగలక్ష్మమ్మ, సుబ్బరాజు శివరాజు వంశీ, భరత్ పాల్గొ న్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర సాధనే లక్ష్యంగా స్వచ్ఛ రథం

### స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలి - కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 21..** చెత్త రహితంగా పరిసరాలను తీర్చిదిద్దడం కోసం, ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించడం కోసం కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని చేపట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు . శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో భాగంగా రావులపాలెం పంచాయతీలో స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరి చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణే ముఖ్యమని, చెత్త నుంచి కూడా సంపద సృష్టించాలి, వేస్ట్ టు వెల్త్ అనే ఆలోచనకు ప్రతిరూపంగా స్వచ్ఛ రథం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా అనుసరిస్తున్న యూజ్ అండ్ త్రో విధానం వల్ల ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతరత్రా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయన్నారు. ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేయకపోతే ఆ చెత్త అంతా డ్రైయిన్ల లోకి చేరి వ్యర్థాలతో నిండిపోయి, డ్రెయిన్లు పూడుకుపోయి దుర్గంధం, దోమలు వ్యాప్తి చెందుతాయని, రోగాలు ప్రబలుతాయని అన్నారు. మనం పరిశు భ్రంగా ఉండటం ఎంత ముఖ్యమో మన గ్రామాన్ని సైతం అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా తడి చెత్త, పొడి చెత్తగా విభజించి ఉంచితే తడి చెత్త అంతా ఆర్గానిక్ పదార్థంగా తయారవుతుందని,. ప్రభుత్వం చెత్త నిర్వహణ సమర్థవంతంగా చేయడం కోసం స్వచ్ఛ రథం కార్యక్రమం మొదలుపెట్టిందన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ కోసం స్వచ్ఛ రథం అనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చేశారన్నారు. తమ ఇంటిలో పేరుకుపోయిన వ్యర్థాలను స్వచ్ఛ రథానికి ప్రజలు ఇస్తే వారు ఆయా వస్తువులకు తగినట్లు నిత్యావసర సరుకులు, డబ్బులు ఇస్తారన్నారు. కేజీ ఇనుప వస్తువులు ఇస్తే 20రూపాయలు చెల్లిస్తారని, అల్యూమినియం అయితే 120 రూపాయలు ఇస్తారని, స్టీలు వస్తువులు అయితే 40 రూపాయలు, అట్ట పెట్టెలు అయితే 10 రూపాయలు ఈ విధంగా ఏ వస్తువులకు తగినట్లుగా నిర్దేశించిన ధరలను వారు చెల్లిస్తారని వివరాలు తెలిపారు. ప్రస్తుతం రావులపాలెం మండలంలో స్వచ్ఛ రథం ప్రారంభించామని, మిగిలిన మండలాల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు సత్యానందం, ఉప సర్పంచ్ మునిరెడ్డి, కొవ్వూరు జగన్నాథ రెడ్డి, చిలువూరు సతీష్ రాజు, తవనంపూడి రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

### పరిసరాల పరిశుభ్రతను పాటించి

## రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు నెరవేర్చాలి

### - కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 21..** పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా అడుగులు వేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు.

శనివారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. క్లాప్ మిత్రులతో కలిసి అక్కడ ప్రదేశాలను, మురికి కాలువను శుభ్రం చేశారు. ప్రజలతో మాట్లాడి గ్రామంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న తడి, పొడి చెత్త సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటిస్తున్న స్వచ్ఛ రథం పనితీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేసీ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్డబ్ల్యూపీసీలో తయారైన వర్మి కంపోస్టును ఈ సందర్భంగా జేసీ స్వయంగా కొనుగోలు చేశారు. వర్మీ కంపోస్ట్ వినియోగంపై స్థానికులకులను అడిగి తెలుసుకుని స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు స్థానిక ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛా గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను నిర్మూలించేందుకు ప్రతినెల ఒక్కొక్క అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తుందన్నారు. జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ అనే నినాదం తో ఫిబ్రవరి నెల కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తలను వేరుగా సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాలు కాకినాడ జిల్లాలో ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నాయన్నారు. ఈ స్వచ్ఛ రథాలు ద్వారా గృహాల్లో ఉపయోగించని ప్లాస్టిక్, ఇనుము ఇతర వస్తువుల బదులుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని జేసీ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా అడుగులు వేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజనల్ అభివృద్ధి అధికారి వాసుదేవరావు, కాకినాడ రూరల్ మండలం ఎంపీడీవో పి.సతీష్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ బాల విజయ కనకదుర్గ ఆలయ తొలి వార్షికోత్సవం

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 21:** మండల పరిధిలోని కోరంగి పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెం జాడ ప్రాంతం వద్ద వేంచేసియున్న శ్రీ బాల విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ తొలి వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వేద పండితులు కొండవీటి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కొండవీటి శ్రీరామ్ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సమస్త మాలిన్యాలను తొలగించేందుకు 27 కళశాలతో జలాన్ని గ్రామంలో మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి కళశాలలో నీటిని శిఖరంపై వేసినట్లు తెలిపారు. విగ్రహ శక్తిని పెంచేందుకు స్మార్త విధానంగా పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, అమ్మవారి యొక్క హోమం చేసారు. అనంతరం అమ్మవారిని బొడ్డు మహాలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో అర్చకులు శ్రీరామ్ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. పాలెం నరసింహమూర్తి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కర్రి నూకరాజు, కొప్పాడి వాసుదేవరాజు, పొన్నాడ మణికంఠ, పాలెపు నరసింహమూర్తి, దోమ ప్రసాద్, రచ్చ పుణ్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరం

### - అదనపు కమీషనర్ కె.టి. సుధాకర్





**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 21..** కాకినాడ నగరాన్ని స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె.టి. సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన నగరంలోని బోటు క్లబ్, మెయిన్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారుల శు భ్రత, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత పళ్ళను ఆయన స్వయంగా పరిస్థితి నుంచి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ నిర్దిష్ట సమయానికి చెత్త సేకరణ చేపట్టాలని, ముఖ్యంగా వాణిజ్య ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అనంతరం అదనపు కమీషనర్ వివేకానంద పార్కు వద్ద ఉన్న అన్న క్యాంటిన్‌ను, రమణయ్యపేట మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటిన్‌ను సందర్శించారు. అక్కడి సదుపాయాలు, పరిశుభ్రత, ఆహార నాణ్యతలను పరిశీలించారు. క్యాంటిన్ సిబ్బందికి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కాకినాడ నగరానికి మంచి ర్యాంకు సాధించేందుకు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా, తడి-ఎండు చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు. నగర పరిశు భ్రత కోసం ప్రజలు, అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేస్తే కాకినాడ రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై

## దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

### - రాజోలు మండల జేఏసీ హెచ్చరిక

**రాజోలు, ఫిబ్రవరి 21 మనసులోమాట:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై దేశద్రోహం కేసు నమోదు చేయాలంటూ రాజోలు మండల మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు పట్టణంలో జేఏసీ మండల అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మందకృష్ణ అంబేడ్కర్ పై చేసిన అనుచిత వాక్కులుపై చర్యలు తీసుకోవాలని, మందకృష్ణపై దేశద్రోహం కేసు నమోదు చెయ్యాలని రాజోలు తాహసీల్దార్ సిహెచ్ భాస్కర్ కు, రాజోలు సీఐ నరేశ్ కుమార్ కు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం రాజోలు తాహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చుని మందకృష్ణపై కేసు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చెయ్యాలని, మందకృష్ణ అంబేడ్కర్ కు క్షమాపణలు చెప్పేవరకూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అడుగుపెట్టనివ్వబోమని పెద్దఎత్తున జేఏసీ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల మురళీకృష్ణ, పొలుమూరి శ్యాంబాబు, నక్కా రామారావు, బొడ్డు కృష్ణారావు, లిఖితపూడి బుజ్జి, మందపాటి మధు, బొడ్డపల్లి ప్రసాద్, బుంగ శ్రీనివాస్, ఉప్పే జగదీష్, చిలకపాటి శ్రీధర్, విప్పర్తి సాయిబాబు, కొల్లాబత్తుల సతీస్, పీతల రామచంద్రరావు, చింతా శ్రీనివాస్, డాక్టర్ బాబు, పి శేషు, తాడి వెంకటేశ్వరరావు, గోగి మోహన్, పొన్నమాటి భాస్కర్, రాజారావు, బుంగ రాజేష్, బత్తుల రాజేష్, బత్తుల సరస్వతీరావు, కత్తిమండ సురేష్, గొల్లమందల తాతారావు, పెయ్యాల నాని, గెడ్డం చిన్నా, చింతా సత్య వర ప్రసాద్, మోకా దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## తాబేళ్ల అక్రమ రవాణా

### పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు అక్రమంగా తరలింపు

### కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకొన్న అటవీ శాఖ అధికారులు





**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 21..** కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్‌గేట్ వద్ద తాబేళ్లను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. డీఎఫ్‌వోకు అందిన సమాచారం మేరకు ఏలేశ్వరం రేంజ్ అధికారులు గాలింపు నిర్వహించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో సుమారు 30 మూటల్లో దాదాపు 500 తాబేళ్లు ఉన్నట్లు గుర్తించారు. అమలాపురం,రామచంద్రపురం, రావులపాలెం ప్రాంతాల నుంచి సేకరించిన తాబేళ్లను పశ్చిమ బెంగాల్, ఒడిశాకు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్నతాబేళ్లను ఏలేరు జలాశయంలో విడిచిపెట్టామని, వన్యప్రాణి సంరక్షణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

## 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిడ్డి



**అయినవిల్లి( మనసులోమాట) ఫిబ్రవరి 21:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం విలాస గ్రామంలో సుమారు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి పి. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుండి నడిపిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణం ఎంతో కీలకమని, ఇవి ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని అన్నారు. అదేవిధంగా పి. గన్నవరం నియోజకవర్గానికి మొత్తం 44 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మంజూరు కావడం, వాటి నిర్మాణానికి సుమారు రూ.14 కోట్ల నిధులు కేటాయించబడినట్లు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ఈ ఆరోగ్య మందిరాలన్నీ త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అధ్వానంగా రాంజీనగర్ రహదారి- అధికారులు పట్టించుకోవాలని వినతి

**తాళ్ళరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 21:** మండల పరిధిలోని సీమల్లవరం పంచాయతీ రాంజీ నగర్ రహదారి అధ్వానంగా తయారైంది. ఈ రహదారి చెంతన అనేకమంది ఆక్వా సాగు చేస్తున్నడంతో రహదారి పైకి మురుగునీరు చేరుతోంది. రోడ్డుకు ఇరువైపులా కూడా ఆక్వా రైతులు చాలా దౌర్ధన్యంగా రోడ్డు మీదకు చెరువులో నీరు మోటర్ల సహాయంతో రోడ్డు మునిగిపోయేలాగా తోడుతున్నారు. దీనివల్ల రహదారి ఛిద్రమై గుంతలు పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా చెరువు రైతులు పట్టించుకోకుండా అడిగిన వారిపై తిరగబడడశీ జరుగుతుందని పలువురు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారిపై నీరు చేరకుండా చూడాలని కోరుతున్నారు.

## కొత్తపల్లి రుద్రభూమిలో భవనానికి మరమ్మతులు

### టిడిపిసీనియర్ నాయకుడు దిండి సొంత ఖర్చులతో

**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21 :** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో సూరంపాలెం ప్రాజెక్టుకు వెళ్లే దారిలో ఉన్న రుద్రభూమిలో అంతిమ సంస్కారాలకు వెళ్లే వ్యక్తులకు దహన సంస్కారాలు పూర్తి అయ్యేంతవరకు సేద తీరడానికి గతంలో నిర్మించిన భవనంలో ఆకతాయిలు, అల్లరి మూకలు ఆ భవనంలో చేరి మందు తాగి ఆ సీసాలు పగలగొట్టి తాగిన మైకంలో అక్కడ ఉన్న ఫ్లోర్ ని కూడా నాశనం చేయడం జరుగుచున్నదని ఈ విషయాన్ని గ్రామస్తులు టిడిపి సీనియర్ నాయకుడు దిండి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన తక్షణం స్పందించి అక్కడికి వెళ్లి పరిస్థితిని గమనించి, తక్షణం తన సొంత ఖర్చులతో పనులు మొదలు పెట్టించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ముదిలి రామచంద్రరావు, కొత్తపల్లి శివాలయం మాజీ చైర్మన్ బలస ప్రకాశం, టిడిపి నాయకులు దిండి సూరిబాబు, ముత్తా శ్రీనివాస్, దిండి వెంకటేష్, ముదిలి సతీష్, మల్లపురెడ్డి రాంబాబు, భవిరిశెట్టి వెంకన్న, జనసేన నాయకుడు వడ్డే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## నేడు జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు

### జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపు



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21 :** జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు ఈ నెల 22 వ తేదిన నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో జరగబోయే సమావేశంలో మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల జన సేన నాయకుడు నవనాసి విష్ణు పిలుపునిచ్చారు. మండల పరిధిలో ఈ నెల 26 నుండి జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడం జరుగుతుందని నవనాసి విష్ణు, పదిలం మురళి, సుబ్బారావు అన్నారు

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

### - మందకృష్ణపై రాజద్రోహం కేసు నమోదు చేయాలి
### - గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్‌కు వినతిపత్రం అందజేత



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 21..** ఇటీవల ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మంద కృష్ణ మాదిగ అలియాస్ మందా ఏలియ బి.ఆర్. అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాజులూరు మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. మోహన్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు అమూల్యం అని వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, దళిత, బలహీన వర్గాల ఆరాధ్యదైవంగా భావించే భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, ఓటుహక్కు, రిజర్వేషన్లు, మహిళా హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అవమానకర వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన టీవీ ఇంటర్వ్యూలో మంద కృష్ణ మాదిగ అంబేద్కర్ గారిని బ్రిటిష్ ఏజెంట్‌గా పేర్కొనడం, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదని వ్యాఖ్యానించడం వంటి మాటలు ఆయన గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అంబేద్కర్‌ను ఆరాధించే వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశంఇలాంటి వ్యాఖ్యలు వర్గాల మధ్య ఉద్రిక్తతలు, కుల ఘర్షణలు రేకెత్తించే ప్రమాదం ఉందని, ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ రావ్ రాంజీ సంక్షేమ సంఘం నాయకులు కూటి రంజిత్ కుమార్, ఒంటితాడి సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ, మాజీ సర్పంచ్ పోతురాజు బాబూరావు, పోతు శ్రీను మాస్టారు, రొక్కాల సత్తిబాబు, నిమ్మితి విజయ్, రంపాల రాజు, తరుణ్, గుదే శ్రీనివాస్, నాగాబత్తుల పావన మూర్తి, మాత వెంకటేశ్వర్లు, ఊడా అజయ్, ఊడా నాని, పులగల సూరిబాబు పాల్గొన్నారు.

# సమాజన్ని చైతన్యం చేయడమే కళాతపస్వి కె విశ్వనాథ్ ముఖ్య ఉద్దేశం

### రాజమండ్రి స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఎస్పీ డాక్టర్ నరసింహారావు
### ఉభయ రాష్ట్రాలకు చెందిన 10మందికి కళాతపస్వి కె విశ్వనాథ్ మెమోరియల్ అవార్డ్స్ ప్రధానం



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 21..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళా తపస్వి కె విశ్వనాథ్ జయంతి ఉత్సవాలలో భాగంగా మచ్చ కుమార్ రాజా సౌజన్యంతో ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ అధ్యక్షతన జరిగిన కె విశ్వనాథ్ మెమోరియల్ అవార్డ్స్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఎస్ పి డాక్టర్ నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులు ఉభయ రాష్ట్రాలకు చెందిన వివిధ కళలలో నిష్ణాతులైనటువంటి 10 మందికి విశ్వనాథ అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ నరసింహారావు అలివేలుమంగాదేవి దంపతులను అంతర్జాతీయ భారత్ టాలెంట్ కె. విశ్వనాథ్ మెమోరియల్ అవార్డు 2026 తో సత్కరించారు. అనంతరం ఆ దంపతులు నిర్విరామ శంఖారావం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. ముందుగా కె విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఈ సమాజాన్ని చైతన్యం చేసేలా కె విశ్వనాథ్ తన చిత్రాలను నిర్మించే వారిని వాటిని ఆదర్శంగా తీసుకుని నేడు సినిమాలు తీయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మోహిత్ సీత అన్నపూర్ణ శ్యామ్ సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

# కుయ్యేరు సచివాలయంలో ప్రభుత్వ సర్వేల నిర్వహణపై సమీక్ష

### - ఎంపీడీవో రాంబాబు



**కుయ్యేరు (మనసులోమాట) 21:** కుయ్యేరు సచివాలయంలో ప్రభుత్వ సర్వేలను సమర్థవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఎంపీడీవో రాంబాబు సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో సర్వేలకు అత్యంత ప్రాధాన్యం ఉందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్వేలు కేవలం గణాంకాల సేకరణకే పరిమితం కాకుండా, ప్రజల వాస్తవ అవసరాలను ప్రతిబింబించాలని సూచించారు. ప్రతి గృహాన్ని సందర్శించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, సమాచారంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. సర్వేలో పారదర్శకత, సమయపాలన, నిబద్ధత కీలకమని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే సమగ్ర డేటా అవసరమని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా డేటా నమోదు, విశ్లేషణ మరింత సమర్థవంతంగా చేయవచ్చని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, వారికి పూర్తి వివరాలు అందించాలని, ఏవైనా సందేహాలు ఉంటే స్పష్టంగా నివృత్తి చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసం పొందడం ద్వారా సర్వేలు విజయవంతం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా సిబ్బందిలో బాధ్యతాభావం పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అవసరమైన దిశానిర్దేశం లభించిందని సచివాలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ సర్వేలను కచ్చితత్వంతో, సమయపాలనతో పూర్తి చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో రాంబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారాయుడు సచివాలయ

# విద్యార్థులు స్వశక్తిపై ఆధారపడితేనే గౌరవం

### - ఎంట్రప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ - రెండవ రోజు స్ఫూర్తిదాయక ప్రసంగాలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** అయిదు రోజుల ఎంట్రప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎస్డీపీ)ను రత్న టాటా ఇన్నోవేషన్ హబ్ (రాజమహేంద్రవరం) స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ కళాశాలలో ఈ నెల 20 నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు శనివారం విద్యార్థుల్లో పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించడం, వినూత్న వ్యాపార అవకాశాలను అన్వేషించేందుకు ప్రేరేపించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు పాల్గొని స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అభినందనలు తెలిపారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ, ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగదాతలుగా ఎదగాలని సూచించారు. దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధి కీలకమని అన్నారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్, జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) టీవీ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగంలో ఉన్న అవకాశాలు, ఎగుమతి ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం, విధానాలు తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. అరోమా బ్లోసమ్ ఆర్గానిక్ హ్యాండ్ మేడ్ బ్యూటీ ప్రొడక్ట్స్ వ్యవస్థాపకురాలు లావణ్య కుమారపు మాట్లాడుతూ తన పారిశ్రామిక ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. సేంద్రియ హస్తకళల అందాల ఉత్పత్తుల రంగంలో వ్యాపారాన్ని ఎలా అభివృద్ధి చేసుకున్నారో వివరించి, సృజనాత్మక ఆలోచనలను స్థిరమైన వ్యాపారాలుగా మలచుకోవాలని సూచించారు. స్మృతి కోయిర్ క్లస్టర్ అధ్యక్షుడు నందూరి వీవీ ఫణి కుమార్ మాట్లాడుతూ "పరిశ్రమను ఎలా ప్రారంభించాలి?" అనే అంశంపై అవగాహన కల్పించారు. పరిశ్రమ స్థాపనలో అవసరమైన ప్రణాళిక, నమోదు ప్రక్రియలు, ఆర్థిక వనరులు, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలను దశలవారీగా వివరించారు. బ్యుల్లిజెన్స్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ సుజిత్ టీ మాట్లాడుతూ "యువతలో పారిశ్రామిక అభివృద్ధి" అంశంపై ప్రసంగించారు. పరిశోధన ఆధారిత స్టార్టప్‌లు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, యువతలో పారిశ్రామిక దృక్పథం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆర్టీఐహెచ్ ల్యాబొరేటరీ అడ్ టెస్టింగ్ విభాగాధిపతి జీ సౌజన్య, ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ వై స్వర్ణశ్రీ, పీఎం ఉషా సమన్వయకర్త జీ శరత్ బాబు, ఆర్టీఐహెచ్ సిబ్బంది సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఈఎస్డీపీ కార్యక్రమం ఆశావహ పారిశ్రామికవేత్తలకు పరిశ్రమ నిపుణులతో పరస్పర చర్చలు జరిపే అవకాశం కల్పిస్తూ, వ్యాపార స్థాపన, నిర్వహణకు అవసరమైన ప్రాయోగిక జ్ఞానం, నైపుణ్యాలను అందిస్తున్న విలువైన వేదికగా నిలుస్తోంది.



### హిందూ సమాజానికి జగన్, వైసీపీ నాయకులు

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

### శాసనమండలిలో వేంకటేశ్వరస్వామి చిత్రపటాలకు అపచారం.

### - ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 21..** గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో జరిగిన లడ్డూ కల్తీ అంశంలో పట్టుబడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం శాసనమండలిలో చెప్పులు బూట్లు వేసుకుని స్వామి చిత్రపటాలను ప్రదర్శించడం, ఆ చిత్రపటాలను విసిరివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా శనివారం రావులపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మహాపరాధాన్ని క్షమించమని స్వామి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ అంశంలో జగన్, వైసీపీ నాయకులు ఘోర అపచారం చేసి పశ్చాత్తాపం పడకుండా ఎదురు దాడికి దిగడం హేయమన్నారు. శుక్రవారం శాసనమండలిలో చెప్పులతో, బూట్లతో స్వామివారి చిత్రపటాలు పట్టుకుని నినాదాలు చేయడంతో పాటు, స్వామి వారి చిత్రపటాన్ని ఎక్కడపడితే అక్కడ విసిరి వేసారన్నారు. ఈ విధంగా చిత్రపటాలని విసిరివేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హిందువుల పట్ల, హిందువుల మనోభావాల పట్ల వైసీపీకి ఎంత మాత్రం నమ్మకం, విశ్వాసం లేదన్నారు. జగన్, వైసీపీ నాయకులు హిందూ ధర్మాన్ని అవమానపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. హిందూ సమాజానికి జగన్ ఈ అంశంపై సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కనీస ఆలోచన తెచ్చుకోవాలని, హిందూ సమాజానికి జగన్, వైసిపి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దైవం విషయంలో అపహాస్యం చేసేలా ప్రవర్తించవద్దని, తప్పకుండా వైసీపీ పార్టీ, నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్ సత్యానందం, టి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ను అరెస్ట్ చెయ్యాలి



**అయినవిల్లి(మనసులోమాట) 21:** అంబేద్కర్ పై అనుచిత వాక్యలు చేసిన మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపాలని శనివారం ముక్తేశ్వరం సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు నినాధాలు చేసారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ జ్యోతి కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ జిల్లా పర్యటన కు వస్తే అడ్డుకుంటామని పద్మ శ్రీ అవార్డ్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గిడ్ల వెంకటేశ్వరరావు, బొంతు రాజేంద్రప్రసాద్, మద్దా చంటి బాబు, సరెళ్ల సత్యనారాయణ,గుర్రాల రాంబాబు, పినిపే బుజ్జి, యడ్ల కిరణ్ బాబు,పచ్చిమాల సుబ్బారావు,పెట్టా జగన్,పాము సత్యనారాయణ, వస్కా శ్యామ్,కుసుమ బహుగుణ,మోర్తా వెంకటేశ్వరరావు, మగాపు ఈశ్వరరావు,వార అశోక్,చోడే లోవరాజు,తదితరులు పాల్గొన్నారు.

# తాటిపర్తిలో పోలీసుల 'పల్లెనిద్ర'

### - ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**పిఠాపురం,( మనసులో మాట) ఫిబ్రవరి 21:** పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన "పల్లెనిద్ర" కార్యక్రమం గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించబడింది. పిఠాపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్థులతో కలిసి రాత్రి గడిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు గ్రామస్థులతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలు 112 హెల్ప్ లైన్ నంబర్‌ను వినియోగించుకోవాలని, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యావంతులు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని పోలీసులు భరోసా ఇచ్చారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక







# దేవుళ్లను రాజకీయాలలోకి లాగడం దారుణం

- అధికారంలో ఉన్నప్పుడు... ఇప్పుడూ వైసీపీది అదే తంతు
- జగన్ మెప్పుకోసం మండలిలో వైసిపి సభ్యుల చేష్టలు
- పిల్లల పుస్తకాలూ, చిక్కీల మీద కూడా వైసిపి బొమ్మలు వేశారు కదా
- మరి కూటమి హయాంలో మా నాయకుల బొమ్మలు వేశామా
- పాస్ బుక్కుల మీద రాజముద్ర బదులు జగన్ బొమ్మ వేశారు కదా
- వైసీపీ హయాంలో ఒక్కరికైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చారా?
- కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సాయం గమనించి మాట్లాడాలి
- 32మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** దేవుళ్లను రాజకీయాలలోకి లాగడం దారుణమని, అధికారంలో ఉన్నపుడు, అధికారం లేనపుడు కూడా వైసీపీ తీరు ఏ మాత్రం మారలేదని, అదే తంతు కొనసాగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక జేఎన్ రోడ్డులోని 'వీ కన్వెషన్' హాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లాలనే నిబంధన ఉన్నప్పటికీ వైసీపీ వాళ్ళు పాటించకపోవడం గతంలో చూశామని గుర్తు చేశారు. పెద్దల సభగా పిలిచే శాసన మండలిలో చెప్పులు వేసుకుని దేవుని చిత్రపటాలు తీసుకెళ్ళి వైసీపీ నేతలు చేసిన చేష్టలు చూసి, ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాదు, యావత్ వేంకటేశ్వర స్వామి భక్తులు అందరూ ఆశ్చర్యపోతున్నారని ఎమ్మెల్యే వాసు మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి మెప్పు కోసం వైసీపీ సభ్యులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని ప్రజలెవరూ హర్షించబోరని ఎమ్మెల్యే వాసు అన్నారు. గతంలో వేంకటేశ్వర స్వామికి జోలికి వెళితే ఏమైందో తెల్సి కూడా వైసీపీ వాళ్ళు మళ్ళీ అదే తీరులో వ్యవహరించటం శోచనీయమని అన్నారు. శాసన మండలిలో ఇలాంటి చేష్టలు చేస్తారు తప్ప శాసన సభకు ఎన్నికైన 11మందిని సభకు మాత్రం ఎందుకు పంపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించడం మానేసి, కాస్త సంఖ్య బాగుందని శాసన మండలిలో రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. తీర్పు ఎలా ఇచ్చిన ప్రజల తీర్పుని గౌరవించాలి కదా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. గతంలో టీడీపీకి 23 సీట్లు వస్తే సభకు హాజరుకావడం మానలేదు కదా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని ఎలా హేళన చేసినా, 151మందికి చంద్రబాబు సమర్థవంతంగా ఒక్కరై నిలబడి సమాధానం చెప్పారని ఎమ్మెల్యే వాసు గుర్తు చేశారు. మరి వైసీపీ వాళ్ళు గవర్నర్ ప్రసంగాన్ని వినకుండా కాగితాలు చించేసి పడేయటం దారుణం కాదా అని అయన నిలదీశారు. ఇక మండలికి చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలు తీసుకు వచ్చినందుకు తప్పు తెలుసుకోకుండా మా వాళ్లను చెప్పులు వేసుకోవద్దని చెప్పాం అనడం చూస్తుంటే వైసీపీ వారికి ఓటమి తర్వాత చిప్ పోయిందని ఎమ్మెల్యే వాసు ఎద్దేవా చేశారు. ఇక మంత్రి నారా లోకేష్ సొంత డబ్బులతో క్రికెట్ మ్యాచ్ చూడ్డానికి వెళ్తే, ఎందుకు తమకు చెప్పలేదని పేర్ని నాని అడగటం వింతగా ఉందన్నారు. సొంత డబ్బుతో వెళ్తే ఎందుకు చెప్పాలి అని నిలదీశారు. అసలు చెప్పాల్సిన అవసరం ఏమిటి అని ప్రశ్నించారు. ఆదర్శంగా లోకేష్ కార్యక్రమాలు చేస్తున్నారని, సొంత డబ్బులతో నిడమానూరులో అంతర్జాతీయ స్కూల్స్ తో పోటీ పడేలా ప్రభుత్వ స్కూల్స్ ని నిర్మాణం చేశారని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇలాంటి ఆదర్శవంతమైన వ్యక్తిని ఎలా విమర్శిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో స్పోర్ట్స్ మెటీరియల్ మీద, చిక్కీల మీద, పుస్తకాల మీద కూడా వైసీపీ వారు స్టికర్లు వేసుకున్నారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. మరి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోగానీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫొటో గానీ, మంత్రి లోకేష్ ఫొటో గానీ ఎక్కడైనా వేశామా అని ఆయన ప్రశ్నించారు. పాస్ బుక్కుల మీద రాజముద్ర బదులు జగన్ బొమ్మ వేయడం లాంటివి చేశారు కదా అని ఆయన ఎద్దేవా చేశారు. మరి ఈ రోజు మా నాయకుల ఫొటోలు లేవు కదా అని గుర్తు చేశారు. తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11సీట్లు కూడా రావనే విషయాన్ని గమనించాలన్నారు.



సిఎమ్ ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ..

36 మందికి ఈ సందర్భంగా రూ 21,44,748 విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను, అలాగే 4 ఎల్ ఓసీ లను ఎమ్మెల్యే వాసు అందజేశారు. సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల కోసం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని పేర్ని నాని ఆరోపించడంలో అర్థం లేదని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎందుకంటే కూటమి ప్రభుత్వం వచ్చాక సిటీలో గతంలో 409 మందికి రూ 3,72,04,204 ల చెక్కులను అందజేశామని ఇప్పుడు ఇచ్చిన వాటితో వెరసి ఇప్పటి వరకు 445 మందికి 3,93,48,952 రూపాయల చెక్కులను అందజేశామని ఆయన తెలిపారు. ఇంకా 108 మందికి రూ 3,84,47,201 లు రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మరి వైసీపీ హయాంలో ఒక్కరికైనా సీఎం ఆర్ ఎఫ్ కింద సాయం అందించారా అని ఎమ్మెల్యే వాసు నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో ఎవరూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామ పంచాయితీల పరిధిలో ఇంటి పన్నులు, పన్నేతర బకాయిలను సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని 342 గ్రామ పంచాయితీల్లో ప్రస్తుతం ఇంటి పన్నులు, పన్నేతరముల బకాయిలు రూ.125.11 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు రూ.54 కోట్లు వసూలైనట్లు వెల్లడించారు. మిగిలిన బకాయిలు ఉన్న వారు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు, గత బకాయిలను ఈ నెలాఖరు లోపు చెల్లించాలని సూచించారు. ప్రజలు తమ నివాస ప్రాంతం నుంచే సులభంగా పన్నులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన Swarnapanchayat Portal ద్వారా ఫోన్‌పే లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. నిర్దేశిత గడువులోగా పన్నులు చెల్లించని పక్షంలో సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ, ప్రజలందరూ స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు.ం

# రేపు రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరిశ్చంద్ర ప్రసాద్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 23వ తేదీ (సోమవారం ) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో సెంటర్ ఫర్ స్కిల్స్ డెవలప్‌మెంట్, సిద్ధి డీగ్రీ కళాశాల, టీంలీజ్, పద్మావతి ట్రేడర్స్, ఎంసీవీ మోటార్స్ కంపెనీలోని రాజమండ్రి పరిసర ప్రాంతంలో గల పలు రకాల పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు. టెన్త్, ఐటీఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా employment.ap.gov.in లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరు కావాలని సూచించారు.

మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# డాక్టర్ దంపతుల దాతృత్వం..

- అనాధ చిన్నారులకు అండగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం
- భవిష్యత్తులో వైద్య సేవలు అవసరమైతే ఉచితంగా అందిస్తామని హామీ

**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 21:** మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన కరణం జ్యోతి, శ్రీను అనే ఇద్దరు దంపతులు ఇటీవలే అనారోగ్యం కారణంతో మృతి చెందారు . సత్య, చంటి చిన్నారులు తల్లిదండ్రుల కోల్పోయి అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ పంతం రాధేష్, డాక్టర్ పద్మశ్రీ దంపతులు శనివారం బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని, తక్షణ సహాయంగా 10,000 రూపాయల నగదును అందజేశారు.



అనంతరం డాక్టర్ రాధేష్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కోల్పోయిన ఈ చిన్నారులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా తమ వంతుగా ఉచిత వైద్య సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో ఇబ్బందుల్లో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కరణం భాస్కర్, రెడ్డెం భాస్కరరావు, శంషుద్దీన్, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. చిన్నారులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన డాక్టర్ దంపతులను గ్రామస్తులు అభినందించారు.

# మాతృ భాషే మన స్వాభిమానం..

- బాలికల హాస్టల్‌లో ఘన చైతన్య జ్వాల - డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** మాతృ భాషే మన స్వాభిమానమని డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. ఐ డబ్ల్యు హెచ్ సి జి.సి. బాలికల హాస్టల్‌లో 8, 9, 10 తరగతి విద్యార్థినుల కోసం శనివారం నిర్వహించిన "మాతృభాషా బోధన" సెమినార్ ఉత్సాహభరితంగా, ఆలోచనాత్మకంగా జరిగింది. విద్యార్థినుల్లో తెలుగు పట్ల గర్వభావం, అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషల పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేస్తూ, యునెస్కో 1999లో ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంగా ప్రకటించిన విషయం ప్రస్తావించారు. ప్రధాన అతిథి డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ భాష అనేది కేవలం మాటల సమాహారం కాదుడ అది మన సంస్కృతి, మన భావాలు, మన గుర్తింపు అన్నారు. ఒక భాష అంతరించిపోవడం అంటే ఆ భాషకు చెందిన జానపద గాథలు, సామెతలు, సాహిత్యం, జ్ఞాన సంపద, సంప్రదాయాలన్నీ కనుమరు గవడమే" అన్నారు. మన తెలుగు భాషను సులభంగా, అందరికీ అర్థమయ్యేలా చేయాలని కృషి చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి రోజున మనం తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు.




ప్రత్యేక అతిథి డాక్టర్ ఎం హరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ భాషలను నేర్చుకోవడం అవసరండ కానీ మాతృ భాషను విస్మరించడం ప్రమాదకరం.. వాడనిది ఏదైనా ఉనికి కోల్పోతుందన్నారు. గౌరవ అతిథి డాక్టర్ మైదవోలు పద్మజా రాణి తెలుగు సాహిత్య వైభవాన్ని వివరిస్తూ, మంచి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ పీ రమేష్ కుమార్, హాస్టల్ వార్డెన్ ఏ సూర్య కుమారి, నిర్వాహకులు ముత్తాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలి

**తాళ్ళరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 21:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై తరచూ అనుచిత వాక్యాలు చేస్తూ అవమానిస్తున్న మందకృష్ణ మాదిగ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకట్ రమణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వజన కళా మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల కుటుంబరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల గర్వించదగ్గ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివన్నారు. ఓటు హక్కును కల్పించి మనకు రాజ్యాధికారాన్ని కల్పించినటువంటి అంబేద్కర్ పై ఇటువంటి అనుచిత వాక్యాలు చేస్తూ అవమానించడం సరైనది కాదన్నారు. అసలు మందకృష్ణ మాదిగ మాట్లాడడానికి అవకాశం కల్పించేదే అంబేద్కర్, అని అటువంటి వ్యక్తిపై ఇలా మాట్లాడినటువంటి వారిపై వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో మందకృష్ణ మాదిగ పై వెంటనే క్రిమినల్ కేసును దేశద్రోహిగా భావించి కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసారు.

# లక్ష్యమే జీవితం గమనం

- విద్యార్థులకు సౌజన్య దాసాజీ హితవు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 21:** విద్యార్థి దశలోనే తమ భవిష్యత్తుకు సంబంధించిన ఒక లక్ష్యాన్ని తల్లిదండ్రుల సూచనతో నిర్ణయించుకోవాలని అమ్మ భగవాన్ శిష్యురాలు, ధర్మ ప్రబోధకురాలు సౌజన్య దాసాజీ హితవు పలికారు. విద్య అంటే పాఠాలే కాదని, ప్రేమ సంస్కరం వంటి సద్గుణాలను కూడా విద్యగానే భావించాలని ఆమె బోధించారు. స్థానిక దానవాయి పేటలోని రవీంద్ర భారతి విద్యా నికేతన్ లో ది జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధి కాలెపు గణేష్ రామ్ సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు సౌజన్య దాసాజీ విద్యా పరికరాలు పంపిణీ చేశారు. కాలెపు రామకృష్ణ పుణ్య స్మృతి సందర్భంగా నిర్వహించిన సభలో సౌజన్య దాసాజీ మాట్లాడుతూ నిమగ్నత, ఏకాగ్రత రెండు కళ్ళుగా విద్యార్థులు భావించాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గురువుల పట్ల భక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. టీనేజ్ వయసులో కోరికలు గుర్రాలవుతాయని, అయితే వాటికి దూరంగా ఉన్నప్పుడే జీవిత గమ్యాన్ని చేరుకుంటారని ఆమె చెప్పారు. తల్లిదండ్రులతో పిల్లల బాంధవ్యాన్ని సౌజన్య దాసాజీ వివరిస్తూ తల్లి బంధం ఆరోగ్యం అయితే, తండ్రి బంధం మెదడు, జ్ఞానం అవుతుందన్నారు. దాన గుణం తగ్గుతున్న ఈ రోజులలో గణేష్ రామ్ వంటి వ్యక్తులు సౌజన్య శీలురు కావడం అభినందనీయం అన్నారు. రవీంద్ర భారతి విద్యానికేతన్ డైరెక్టర్ స్వామి రెడ్డి, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రొబ్బి జగదీష్, కాలేపు గణేష్ రామ్, దొంతంశెట్టి శ్రీనివాస్, పూర్ణిమ ప్రసాద్, పోలిశెట్టి ఈశ్వరావు, విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ పునుగు పిల్లిని రక్షించిన అటవీశాఖ అధికారులు



**పిఠాపురం, (మనసులో మాట ) ఫిబ్రవరి 21:** పిఠాపురం పట్టణంలో శుక్రవారం ఓ అరుదైన వన్యప్రాణి ప్రత్యక్షమై స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా దట్టమైన అటవీ ప్రాంతాల్లో, చెట్లపై నివసించే 'పునుగుపిల్లి' పట్టణంలోని పాడా కార్యాలయం ఎదురుగా ఉన్న డివైడర్‌పై కనిపించింది. అటవీ ప్రాంతం నుంచి పొరపాటున జనావాసాల మధ్యకు వచ్చిన ఈ పునుగుపిల్లిని వీధి కుక్కలు వెంబడించి దాడి చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. కుక్కల కాటుకు గురైన ఆ పిల్లి ఒంటినిండా రక్తపు గాయాలతో కదలలేని స్థితిలో డివైడర్‌పైనే ఉండిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పిఠాపురం, జగ్గంపేట, ఉప్పాడ సెక్షన్ అటవీ శాఖ అధికారి సుమంత్ బాబు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడి నిస్సహాయ స్థితిలో ఉన్న పునుగుపిల్లిని వారు చాకచక్యంగా పట్టుకున్నారు.

అటవీ శాఖ అధికారి సుమంత్ బాబు మాట్లాడుతూ.. "ఇది అడవి జాతికి చెందిన అరుదైన పునుగుపిల్లి. ఆహారం కోసమో లేదా దారి తప్పో జనావాసాల మధ్యకు వచ్చి ఉంటుంది. కుక్కల దాడిలో దీనికి గాయాలయ్యాయి. ప్రస్తుతం దీనిని సంరక్షణలోకి తీసుకున్నాము. పశు వైద్యుల ద్వారా దీనికి మెరుగైన చికిత్స అందించి, పూర్తిగా కోలుకున్న తర్వాత సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెడతాము" అని తెలిపారు.

అరుదైన ఈ వన్యప్రాణిని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అటవీ అధికారులు సకాలంలో స్పందించి దానిని రక్షించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 22 ఫిబ్రవరి 2026


# మాతృభాషలను కాపాడుకుందాం

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్**



**పలమనేరు ఫిబ్రవరి 21( మనసులో మాట)..** మాతృభాషలను కాపాడుకు న్నప్పుడే మన అస్తిత్వం నిలబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఇఓ మాట్లాడుతూ.... మాతృభాష మీద మమకారం ఉండాలని అదే సమయంలో ఇతర భాషలను కూడా నేర్చుకోవాలన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ఢిల్లీకి చెందిన ప్రముఖ రచయిత సంక్రాంత్ సాను మాట్లాడుతూ.... అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృభాషలోనే విద్యా విధానం కొనసాగిస్తున్నాయన్నారు. వెనుకబడిన దేశాలలో మాత్రమే ఆంగ్ల మాధ్యమం ఉందన్నారు. నోబెల్ బహుమతులు అందుకున్న వారందరూ కూడా మాతృభాషల్లో చదువుకున్న వారేనన్నారు. ఈ సందర్భంగా కీలపట్ల విద్యార్థులు ప్రదర్శించిన భువన విజయం నాటకం అందరినీ ఆకర్షించింది. డి చంద్రశేఖర్ రాసిన 'పరమవీరచక్ర' పుస్తకాన్ని డి.ఇ.ఓ ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు,భువన విజయం నాటకం ప్రదర్శించిన 15 మంది విద్యార్థులకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు లీలారాణి,వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం, శ్రీనివాసులు ఉపాధ్యాయ సంఘ నాయకులు జీవి రమణ, జే.టి. డి. నిర్వాహకులు ధనంజయ, జ్ఞానేశ్వర్,గురుమూర్తి, ఉమామహేశ్వర్ రెడ్డి,నరేంద్ర, బ్రహ్మానందం,సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

పలమనేరు ఫిబ్రవరి 21( మనసులో మాట): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతినెల ప్రతి మూడవ శనివారము పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహించవలెనని ఆదేశించారు. పలమనేరు పురపాలక సంఘం నందు ఉదయం 9:30 నిమిషాలకు జీరో లెటర్ గవర్నెన్స్ కార్యక్రమమును పురస్కరించుకొని పురస్కరించుకొని పలమనేరు పురపాలక సంఘం కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... పురపాలక సంఘ పరిధిలో ప్రజలందరూ 100 శాతం తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందించాలని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పార వేయకూడదని తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో వార్డు సెక్రటరీలచే శు భ్రపరిచి స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించారు. ఇంటి కంపోస్టింగ్, కమ్యూనిటీ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెన్ వంటి వాటిని పట్టణ ప్రజలంతా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్వచ్ఛ సర్వేక్షర్చ్ ర్యాంక్ కన్నా మెరుగైన ర్యాంకుకై కృషి చేస్తున్నామని తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ కుమారి శిరీష, మెప్మా సీఎం ఏం బాబా, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య, ఆర్పీలు, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా ఎస్ నయూమ్ భాష

పలమనేరు ఫిబ్రవరి 21( మనసులో మాట) మాజీ



సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు పట్టణానికి చెందిన చిత్తూరు జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా ఎస్ నయుం భాషను ఎన్నుకున్నట్లు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి తోపాటు చిత్తూరు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదరవల్లి తెలిపారు. ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్ వెంకటే గౌడ కు, రాష్ట్ర కార్యదర్శులు మొ గసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి, మొ గసాల రెడ్డప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ కు, పట్టణ టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డికి, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద కు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ శ్యాంసుందర్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎస్. నయూం భాష విలేకరులతో మాట్లాడుతూ... తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన వీరందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. తాను పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**పలమనేరు ఫిబ్రవరి 21( మనసులో మాట):** వర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపల్ నందీశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నందీశ్వరయ్య మాట్లాడుతూ.... భాష సకల జీవరాశిలో మానవులకు ఉన్న గొప్ప వరమని ప్రపంచంలో ఎన్నో వేల కొలది భాషలు ఉన్నాయని ఎన్ని భాషలున్నా ప్రతి ఒక్కరికి వాళ్ల మాతృభాష గొప్పదని మాతృభాషలో శిశువు పుట్టుక మొదలు వినే భాష కాబట్టి మాతృభాషలో అభ్యసనం సులువుగా ఉంటుందని ప్రతి మనిషికి పాషాత్యా భాషలు అవసరమే కానీ మాతృభాషను మరువకూడదని తెలిపారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఈ వాసు మాట్లాడుతూ... మాతృభాష శిశువుకు ప్రాథమిక దశలో చాలా అవసరమని అందుకే రవీందర్ నాథ్ ఠాగూర్ లాంటివారు. మాతృభాషను తల్లిపాలతో పోల్చారని శిశువుకు తల్లిపాలు ఎంత శక్తిని ఇస్తాయో మాతృభాష కూడా అంతే అభ్యసనంలో తోడ్పాటును అందిస్తుందని ప్రతి ఒక్కరూ వారి మాతృభాష ఏదైనా కావచ్చు దానిని నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. హిందీ విభాగాధిపతి డాక్టర్ షేక్ బేనజీర్ మాట్లాడుతూ.... ప్రస్తుత ప్రపంచంలో పాషాత్యా భాషలో అవసరమే కానీ మన మాతృభాషలో అభ్యసనం కొనసాగించడం పరాయి భాషలతో పోలిస్తే చాలా సులభతరమని ఈ ప్రపంచంలో తమ మాతృభాష కోసం యుద్ధాలు, ఉద్యమాలు జరిగిన తీరును వివరించి దీనిని బట్టి మాతృభాష ఎంత గొప్పదో తెలిపారు. ఉర్దూ విభాగాధిపతి నిజాముద్దీన్ మాట్లాడుతూ.... తమిళలు వారి ప్రాధాన్యతకు ఇచ్చి మన భాషలను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుబ్బయ్య నాయుడు, డాక్టర్ ఆర్ వెంకటేష్ బాబు, బాలాజీ,కిరణ్ బాబు, డాక్టర్ రాజేష్, డాక్టర్ నూరుల్లా, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి - ఆర్డీవో మహేష్



**ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట)..** రెవెన్యూ సేవలో వేగం పెంచాలని, సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళితే మంచి ఫలితాలు వస్తాయని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను ఆర్డిఓ క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి ఆర్డీవో మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం, దరఖాస్తుల పెండింగ్ తగ్గింపు, ప్రజలకు అందే సేవలను మరింత వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ సేవల్లో జాప్యం జరగకుండా, ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేశ్ బాబు, తోపాటు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 22వ తేదీ వరకు మొత్తం నియోజకవర్గం ఓటర్లు 2,47,769

**- ఆర్డీవో మహేష్.**



**ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట)** నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్, ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో మొత్తం ఓటర్లు 2,47,769 మంది 21/2/2026 నాటికి ఉన్నారని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గంలో 295 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు 1,22,599 మంది, స్త్రీలు 1,25,149 మంది, ఇతరులు 21 మంది కలరని వారు తెలిపారు. అదేవిధంగా ధర్మవరం అర్బన్ రూరల్ ప్రాంతము నందు కాలనీలో ఏర్పాటు కాబడినందున వారికి ఇంటి నెంబర్లు మున్సిపాలిటీ వారు కేటాయిస్తారా? లేదా పంచాయతీ వారు కేటాయిస్తారా? అన్న విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తాసిల్దార్ ఈశ్వరయ్య, సిబ్బంది రాఘవరెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాకు రక్షణ, భద్రత కల్పించండి

**- ఓ గృహిణి ఆవేదన**



**ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట)..** పట్టణంలోని రామ్ నగర్ లో నివసిస్తున్న తులసి అనే గృహిణి తనకు రక్షణ భద్రత కల్పించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాకు 13 సంవత్సరాల క్రితం రామనగర్కు చెందిన కరెంటు ఆఫీస్లో లైన్మెన్గా జాబ్ చేస్తున్న దాశరథికి ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి అయినప్పటి నుంచి దాశరథి ప్రవర్తనలో తేడా కనిపించేది అని తెలిపారు. కాని నేను అంతగా పట్టించుకోలేదు అని, పెళ్లి అయినప్పటి నుంచి ఐదేళ్లు నాకు అనుమానం రాకుండా ప్రవర్తించేవాడు అని తెలిపారు. అదనపు కట్నం కోసం వేధించడంతో మా తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ డబ్బులు ఇచ్చారు అని తెలిపారు. అయినా కూడా అతని ప్రవర్తనలో రోజురోజుకు మార్పులు వచ్చాయి అని తెలిపింది. రాత్రిపూట నేను నిద్రపోయిన తర్వాత బీరువాలోని నా బంగారు నా భర్త దాశరథి మెడలో వేసుకుని, చీర కట్టుకుని, అద్దం ముందు కూర్చుని ఒక సైకో లాగా సంబరపడిపోయేవాడు అని తెలిపారు. కాళ్లు, చేతుల గోళ్లకు నెయిల్ పాలిష్ వేసుకుంటూ మురిసిపోయేవాడు అని తెలిపారు. ఇదంతా నాకు తెలియకుండా జాగ్రత్త పడేవాడు అని. నా భర్త దాశరథికి కరెంట్ ఆఫీస్లో లైన్మెన్గా పనిచేసే మన్సూర్ ఉన్నాడని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా, ఏమి చేసినా, ఏమి తిన్నా ఇద్దరూ కలిసే చేస్తారు. కొన్నిసార్లు నేను నిద్రపోయినట్లు నటించి నా భర్త దాశరథి నగలు వేసుకుని మేకప్ చేసుకుంటుంటే గమనించాను అని, ఇంటిలోని మరో గదిలోకి తన స్నేహితుడు మన్సూర్ను పిలిపించుకుని ఒకే గదిలో ఇద్దరు బట్టలు తీసేసి పడుకున్నారు అని తెలిపారు. విషయం నాకు తెలిసి పోయాక నన్ను ఎలాగైనా తన స్నేహితుడి వద్ద పడుకోబెట్టి నా జీవితాన్ని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నాడు అని తెలిపారు. నా భర్త, నేను పుట్టింటికి వెళదామంటే పెళ్లి కావాల్సిన చెల్లెలు ఉన్నారు అని. వారి మొఖం చూసి ఈ నరకం భరిస్తూ వచ్చాను అని కన్నీటి పర్యంతం అయింది. మూడేళ్ల క్రితం ఒకరోజు నా భర్త బయటకు వెళ్లి వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు అని. నేను కిచెన్ లో వంట చేస్తుంటే మన్సూర్ వచ్చి నాపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు అని తెలిపింది.. నేను గట్టిగా కేకలు వేస్తూ అరవడంతో నీ భర్త దాశరథి నన్ను పంపించాడని మన్సూర్ నాతో చెప్పాడు. జరిగిందన్నారు. ఈ విషయాన్ని మా అమ్మ, నాన్నలకు ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పి మా పుట్టింటికి వెళ్లిపోవడం జరిగిందన్నారు. నా భర్త దాశరథి, అతని స్నేహితుడు మన్సూర్లు నన్ను చంపాలని చూస్తున్నారు అని,నేను నా భర్త నుంచి భరణం కావాలని కోర్టుకు వెళ్ళగా,కాని నా భర్త, అతని స్నేహితుడు మన్సూర్ లు ఇద్దరి రాసలీలలు బయట పెడితే సమాజంలో వారి పరువు పోతుందని భావించి నన్ను చంపాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు నేను, మా నాన్న ఎక్కడికి వెళితే అక్కడికి వస్తూ ఫోటోలు, వీడియోలు తీస్తూ నన్ను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ సతీష్కుమార్ ఫిర్యాదు చేయగా ఎస్పీ ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు పంపించారు అని తెలిపారు. టూ టౌన్ సీఐ రెడ్డెప్ప నా భర్తను అతని స్నేహితుడిని తీవ్రంగా మందరించినా కూడా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు. అయినా కూడా నా భర్త, అతని స్నేహితుడు మన్సూర్లు ఇద్దరూ నా



## 23 నుంచి ఇంటర్ పరీక్షలు

### ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో

# ఏర్పాట్లు సిద్ధం !

**- ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి**

**ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు మేరకు ఈనెల 23 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో పరీక్ష కేంద్రాలను ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరీక్షలు రాయడానికి హాజరయ్యేవారు సకాలంలో రావాలని తమ వెంట మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాపీ కాగితాలు ఎలాంటివి తెచ్చుకోరాదని హాల్ టికెట్, ఐడి కార్డు తప్ప ఇంకేమి ఉండరాదని అన్నారు. అదేవిధంగా రోల్ నంబర్ల ప్రకారం పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థుల జాబితా ప్రకారం తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ముందుగా ఉదయం వేళ లో వచ్చి చూసుకోవాలని పేర్కొన్నారు. తమ కాలేజీ లో కేటాయించిన పరీక్ష కేంద్రాలను తమ సిబ్బంది తో ఆమె శనివారం పరిశీలించారు.

### జాతీయ లోక్ అదాలత్ ను

# విజయవంతం చేయండి

**- జడ్జిలు వెంకటేశ్వర్లు, నందిని**



**ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట)** ధర్మవరం కోర్టు లో మార్చి 14వ తేదీన నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జి నందిని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు చాంబర్లో పట్టణంలోని వివిధ బ్యాంకు అధికారులతో జాతీయ లోక్ అదాలతో పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జడ్జీలు మాట్లాడుతూ బ్యాంకులో పెండింగ్ ఉన్న రుణం కి సంబంధించిన కేసులు , కోర్టులో బ్యాంకుకు సంబంధించిన కేసులను ఎక్కువగా పరిష్కరించవలసిందిగా వారు తెలిపారు. బ్యాంకు రుణం కి సంబంధించి ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా కూడా కేసులు పరిష్కరించుకోవాలన్నారు. రాజీమార్గమే రాజమార్గం అని తెలియజేశారు. కావున జాతీయ లోక్ అదాలతో బ్యాంకు అధికారులు పూర్తి సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. బ్యాంక్ అడ్వకేట్ కృష్ణారెడ్డి , వివిధ బ్యాంకు అధికారులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

### పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే

# ఆరోగ్యం లభిస్తుంది..

**- ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్**




ధర్మవరం ఫిబ్రవరి 21 (మనసులో మాట) పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం లభిస్తుందని ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణములో వివిధ రకాల పూల మొక్కలను నాటారు. తదుపరి ప్రిన్సిపాల్, పి ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ , పరిసర ప్రాంతాల స్వచ్ఛత కొరకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని 2014 లో ప్రారంభించింది అని, ఇందుకు అనుగుణంగానే మన రాష్ట్రం లో ప్రతి పట్టణం,గ్రామం శుభ్రతను అలవరచుకోవాలి అని అందుకే రాష్ట ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం రాష్ట్రమంతటా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చింది అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, అకడమిక్ ఇంచార్జి కృష్ణయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 22 ఫిబ్రవరి 2026


# 1,100 ఫైల్స్ దగ్ధం

**డేటా రికవరీ చేయడం కష్టం.. కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ముఖ్యం**

**నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం**




**ములుగు, ఫిబ్రవరి 21:** నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్ దగ్ధం అయినట్లు నాగ్‌పూర్ నుంచి వచ్చిన స్పెషల్ టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్‌లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్‌లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్‌లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.



# గ్రామీణ ప్రాంతాల్లో 12 ఏళ్లుగా ఇల్లు లేదు

- కనీసం ఈ ఏడాదిలో 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21:** తెలంగాణలో గత 12 ఏళ్లుగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదల గృహ నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలి పారు. పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలో 3 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్‌రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను మంత్రి పొం గులేటి ప్రత్యేకంగా కలుసుకుని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించిన పరిస్థితులను వివరించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, 2014ఉ23 మధ్య కాలంలో గత ప్రభుత్వం గ్రామీణ పేదల ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పదేళ్లలో కేంద్రం నుంచి ఒక్క ఇల్లు కూడా తీసుకోలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్రం సహకరిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) 1.0లో భాగస్వామ్యం కాలేదని, అయితే 2023 తర్వాత 2.0లో అధికారికంగా చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వేలో 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పడిన పెండింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది 3 లక్షలు, వచ్చే ఏడాది మరో 2 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎదుగుదలకు తొలిమెట్టు**

# డీసీసీ పదవి



## కాంగ్రెస్‌లో 'మెరిట్' ఉన్నవారికే పదవులు

- భిన్నాభిప్రాయాలు కార్యకర్తల స్థైర్యాన్ని దెబ్బతీస్తాయి
- అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- ఏపీలో షర్మిల కృషి ఆదర్శనీయం..
- వికారాబాద్‌లో రెండు రాష్ట్రాల నేతల శిక్షణ తరగతులు
- డీసీసీ అధ్యక్షుల శిక్షణలో సీఎం రేవంత్ రెడ్డి

> కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు ఉంటుందని, పదవుల కేటాయింపులో కేవలం 'మెరిట్ లిస్ట్' మాత్రమే ప్రామాణికమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్ష పదవి నాయకుల రాజకీయ ఎదుగుదలకు తొలిమెట్టు అని, ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేయవద్దని సూచించారు.

**వికారాబాద్, ఫిబ్రవరి 21:** భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమ ర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎం తో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరు చుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయ పడతాయన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు భయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారన్నారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకు న్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# పత్తి రైతులకు ఊరట

## నెలాఖరు వరకు కొనుగోళ్లు పొడిగింపు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విద్యుత్ సంస్థ నియామకాల్లో బీసీ రిజర్వేషన్ల ఉల్లంఘన

**మార్చి 4న నేరుగా పరిశీలించాలని కమిషన్ నిర్ణయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి21 :** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ మరియు ఎస్‌పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం బిసి కమిషన్ దష్టికి తీసుకువచ్చింది. ఈ అంశంపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఇందులో భాగంగా మార్చి 4వ వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలోని విద్యార్థుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని కమిషన్ అధికారులకు సూచించింది. రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి, పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2026 సంవత్సరానికిగానూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఇప్పుడు పూర్తి షెడ్యూల్‌ను చూసుకోవాలని సూచించింది. షెడ్యూల్‌ను పూర్తిగా తేదీల వారీగా పరిశీలించుకోవాలని పేర్కొన్నది. తాజా టైమ్‌టేబుల్ ప్రకారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

- ప్రజలకు ఎవరేంటో తెలుసు
- తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర
- ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా
- తనకేదైనా జరిగితే సిఎందే బాధ్యత
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక



**కామారెడ్డి, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంఓకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు. తనను చంపుతామని బెదిరించారని..ఇవాళ ఆ పనిచేశారని ఆరోపించారు. తాను పిలిస్తే వేలమంది రోడ్లమీదకు వచ్చేవాళ్లు.. అపుడు పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు వెంకటరమణా రెడ్డి. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. రేపటి నుంచి గ్రామాల్లో తిరుగుతా. ఇక యుద్ధ వాతారణమేనని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు. తనపై ఏం జరిగినా ప్రభుత్వానిది, సీఎందే బాధ్యత అనిచెప్పారు. ఇవాళ కారు బోల్తా పడింది రేపు మీ ప్రభుత్వం కూడా బోల్తా పడుతుందన్నారు. తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో తన నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుంచి భరించే ప్రసక్తే లేదన్నారు.



# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

## దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి21 :** కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చర్యలు

**నిర్మల్, ఫిబ్రవరి 21 :** గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

- కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత
- పరస్పరం దాడి చేసుకున్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు
- రంగంలోకి పోలీసులు..



**కామారెడ్డి, ఫిబ్రవరి 21:** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గిరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశుమందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.




# రియల్ ప్రాజెక్టు ప్రకటనల్లో రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## నిబంధనలు ఉల్లంఘించిన అమేయ, వర్టెక్స్, గోద్రేజ్ ప్రాజెక్టులు

## ఆయా సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21:** ఇల్లు/ప్లాట్/యూనిట్ అమ్మకాలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రిజిస్ట్రేషన్ లేకుండా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ముందస్తు ప్రకటనలు ఇచ్చి మోసం చేయద్దని ప్రమోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను తెలంగాణ రెరా అథారిటీ గట్టిగా హెచ్చరించింది.రెరా చట్టం ప్రకారం, 500 చదరపు మీటర్లు దాటితే మరియు8 కంటే ఎక్కువ యూనిట్లు కలిగి ఉన్న ప్రతి ప్రాజెక్టును ముందుగా తెలంగాణ రెరాలో రిజిస్టర్ చేయాలని, రెరా అథారిటీ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రిజిస్ట్రేషన్ నంబరును మంజూరు చేసిన తర్వాతే ఆ నంబరు ద్వారా అమ్మకాలపై ప్రకటనలు చేయాలని మోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను సూచించింది. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ నంబరు పొందుపరచనిచట్టవిరుద్ధమైన ప్రకటనలు రెరా దృష్టికి రావడంతో ఆయా ప్రాజెక్టు సంస్థలకు రెరా అథారిటీ షోకాజ్ నోటీసులను జారీ చేసింది. గోద్రెజ్ ప్రాపర్టీస్, నవనామి ఎలివేట్ ప్రాజెక్టు, వర్టెక్స్ విరాట్ ప్రాజెక్టు, స్వర్గసీమ అమేయ ప్రాజెక్టు, తిరుమల హిల్స్ మొదలగు రియల్ ఎస్టేట్ కన్ స్ట్రక్షన్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. కొన్ని కన్ స్ట్రక్షన్ కంపెనీలు రెరా రిజిస్ట్రేషన్ నంబరును పొందుపరిచినప్పటికీ, ఆ ప్రకటన రెరా నిబంధనల మేరకు లేనట్టు గా అథారిటీ గుర్తించింది. స్వర్గసీమ కన్ స్ట్రక్షన్ వారి అమేయ ప్రాజెక్టు ప్రకటనలో అక్షరాల సైజు, ప్రాజెక్టు పూర్తిపేరు, లేఅవుట్ గా రిజిస్టర్ చేసి, ప్రకటన మాత్రం పూర్తి రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా చూపిస్తూ కొనుగోలుదారులను తప్పు దోవ పట్టించడం లాంటి ఉల్లంఘనలను గమనించిన రెరా, ఆ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 21:** జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అ÷-దదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అ÷-దదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు

**మేడ్చల్, ఫిబ్రవరి 21:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ని పరామర్శించేందుకు ఈటల రాజేందర్ కామారెడ్డి బయల్దేరారు. ఈ క్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఈటల తీవ్రంగా ఖండించారు. గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# కేబుల్ ఆపరేటర్ల సత్తా.. మున్సిపల్ పీఠం కైవసం!

**పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా కేబుల్ ఆపరేటర్ నుగిళ్ల మల్లయ్య**

**24వ వార్డు కౌన్సిలర్‌గా కొట్టే స్వరూప, సదానందం ఘన విజయం**

**గెలుపొందిన నేతలను ఘనంగా సన్మానించిన తోటి నెట్‌వర్క్ నిర్వాహకులు**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

ముప్పై ఏళ్లుగా కేబుల్ నెట్‌వర్క్ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న సామాన్యులకు మున్సిపల్ ఎన్నికల్లో అదృష్టం వరించింది. తమ వార్డుల్లో రిజర్వేషన్లు అనుకూలించడంతో ఎన్నికల బరిలో దిగిన వారు ఘన విజయం సాధించి పాలకవర్గంలో కీలక స్థానాలకు చేరుకున్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 21వ వార్డు నుంచి గెలుపొందిన నుగిళ్ల మల్లయ్య ఏకంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. అలాగే 24వ వార్డు నుంచి సిటీ కేబుల్ బాధ్యులు కొట్టే స్వరూప, సదానందం కౌన్సిలర్‌గా గెలుపొందారు. దశాబ్దాలుగా తమతో పాటు కేబుల్ వృత్తిలో ఉంటూ అంచెలంచెలుగా ఎదిగిన వీరు ఏకంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థాయికి చేరుకోవడం పట్ల తోటి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయం సాధించిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నుగిళ్ల మల్లయ్యతో పాటు, కౌన్సిలర్ కొట్టే స్వరూప, సదానందంను పెద్దపల్లి పట్టణ, గ్రామీణ కేబుల్ ఆపరేటర్లు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.

# ఉద్యోగ నైపుణ్యాల శిక్షణకు 'టాస్క్' అద్భుత అవకాశం

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ఫిబ్రవరి 21(మనసులో మాట):**



పెద్దపల్లి ప్రాంతీయ నైపుణ్య అభివృద్ధి కేంద్రం (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్ డిపో ఆవరణలో ఉన్న టాస్క్ కేంద్రంలో ఈ తరగతులు జరుగుతాయని వివరించారు. ఈ కేంద్రంలో జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ ప్లస్ ప్లస్, హెచ్‌టీఎమ్ఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్ వంటి సాంకేతిక కోర్సులతో పాటు టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్, బిల్లింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. వీటితో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాలలో కూడా మెళకువలు నేర్పిస్తారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి ఇప్పటికే మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తున్నాయని గుర్తు చేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ లోపు టాస్క్ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 90595 06807 అనే నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ శిక్షణ ద్వారా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# కళ్యాణం కమనీయం..

**రాంపూర్‌లో పెద్దమ్మ తల్లి ఉత్సవాలు**

**అంగరంగ వైభవంగా 4వ వార్షికోత్సవ వేడుకలు**

**పోతురాజుల విన్యాసాలు.. శివసత్తుల పూనకాలతో ఆధ్యాత్మిక శోభ**

**భారీగా అన్నదాన కార్యక్రమం.. పాల్గొన్న భక్తజనం**

**గ్రామం సుభిక్షంగా ఉండాలని సర్పంచ్ సంగమేశ్వర్ ప్రార్థన**



**కొల్చారం, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి 4వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అమ్మవారి కల్యాణోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు తమ కోరికలు తీర్చాలని కోరుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. వందలాది మంది మహిళలు బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. డప్పు చప్పుళ్లు, డీజే హోరు మధ్య యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. రాంపూర్ గ్రామం గత మూడు రోజులుగా పండుగ వాతావరణంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ముందుగా సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి దయవల్ల రాంపూర్ గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య, ఉప సర్పంచ్ శ్రీశైలం, ఆకుల రాజు, కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్, రవి ముదిరాజ్, కృష్ణ, గంగరాజు, బాలరాజు, ఆంజనేయులు, మంగమ్మ, మంద సోమశేఖర్, నర్సింలుతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవపూర్ ఇటుక బట్టీలో జడ్జి తనిఖీ

- వసతుల లేమిపై ఆగ్రహం!
- రాఘవపూర్ ఇటుక బట్టీలో జడ్జి వీ భవానీ ఆకస్మిక తనిఖీ
- అపరిశుభ్రత, వసతుల లేమిపై యాజమాన్యంపై జడ్జి ఆగ్రహం
- వారం రోజులే గడువు.. లేదంటే కఠిన చర్యలని హెచ్చరిక



**పెద్దపల్లి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వీఎస్ఆర్ ఇటుక బట్టీని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధికారి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వీ భవానీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వలస కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై అందిన ఫిర్యాదు మేరకు అక్కడకు వెళ్లిన ఆమె, కూలీల జీవన విధానం, మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, తాగునీరు, విద్యుత్, నివాస ఏర్పాట్లు, భద్రతా చర్యల గురించి ఆరా తీశారు. కార్మికులకు చెల్లిస్తున్న కూలీ వివరాలు, ఉపాధి పరిస్థితులు, పని గంటల వంటి విషయాలపై సమగ్రంగా విచారించారు. తనిఖీలో భాగంగా బట్టీ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, స్త్రీలకు, పురుషులకు వేర్వేరుగా బాత్రూములు లేకపోవడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వలస కూలీలు నివసించే గదుల్లో సరైన గాలి, వెలుతురు లేకపోవడాన్ని తప్పుబట్టారు. కూలీల పిల్లల కోసం నిర్వహిస్తున్న పాఠశాల, ఉపాధ్యాయుల కొరతపై యాజమాన్యం తీరును ఆక్షేపించారు. వారం రోజుల్లోగా వలస కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో యాజమాన్యంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అంతర్జాతీయ కరాటేలో హార్తిక్ జోరు.. స్వర్ణం కైవసం!

**ఎల్ బీ స్టేడియంలో జరిగిన పోటీల్లో చిరుతలా చెలరేగిన వైనం**

**12 ఏళ్ల బాలుర కాటాస్ విభాగంలో అద్భుత ప్రదర్శన**

**మద్దులపెల్లి కీర్తిని అంతర్జాతీయ వేదికపై చాటిన హార్తిక్**

**గొల్లపెల్లి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపెల్లి గ్రామానికి చెందిన దావు హార్తిక్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి తన గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. హైదరాబాద్‌లోని ఎల్ బీ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో హార్తిక్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 12 ఏళ్ల బాలుర కాటాస్ విభాగంలో తన నైపుణ్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. హార్తిక్ సాధించిన ఈ విజయంపై కరాటే మాస్టర్ చిరంజీవి హర్షం వ్యక్తం చేస్తూ బాలుడి క్రమశిక్షణ, పట్టుదలే ఈ విజయానికి కారణమని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. మద్దులపెల్లి గ్రామం నుంచి ఒక చిన్నారి అంతర్జాతీయ స్థాయిలో రాణించడంపై కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు హార్తిక్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత శిక్షణ దరఖాస్తులకు నేడే ఆఖరు

**టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు కోచింగ్**

**గ్రూప్స్, పోలీసు, తదితర ఉద్యోగాలకు ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అర్హులన్న డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి**

**మార్చి 1న ప్రవేశ పరీక్ష.. మెరిట్ ఆధారంగా వంద మంది ఎంపిక**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 21:** సంగారెడ్డి జిల్లా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు ఈ నెల 22తో ముగియనుంది. గ్రూప్-1, 2, 3, 4, ఆర్ఆర్బీ, ఎస్ఐ, కానిస్టేబుల్, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు సత్వరమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఐదు నెలల పాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి, కుటుంబ వార్షిక ఆదాయం మూడు లక్షల రూపాయల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు అర్హులని అధికారులు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో 'టీఎస్ స్టడీ సర్కిల్ డాట్ కో డాట్ ఇన్' వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 1వ తేదీన స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిన వంద మంది అభ్యర్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, వసతితో కూడిన శిక్షణ ఇస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 91822 20112 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు.



# ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పోసానిపేట్‌లో ఆర్ఆర్డీ డిస్టలరీ ప్రారంభోత్సవం
- విద్యా, వైద్య రంగాల హబ్‌గా ఆందోల్ నియోజకవర్గం
- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మరో లక్ష ఎకరాలకు సాగునీరు
- మహిళలు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం



**ఆందోల్, ఫిబ్రవరి 21 :** నిరుద్యోగులతో పాటు ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్డీ డిస్టలరీని శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమలోని అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆందోల్ నియోజకవర్గంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు విశేష కృషి చేస్తున్నామని తెలిపారు.



### లక్ష ఎకరాలకు సాగునీరు

ఆందోల్ నియోజకవర్గాన్ని ఇప్పటికే ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దామని మంత్రి వెల్లడించారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం నియోజకవర్గంలో 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోందని వివరించారు. రాబోయే రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ కింద మరో లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని ఆయన స్పష్టం చేశారు.

### స్థానికులకే ఉపాధి అవకాశాలు

చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడంపై యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. ఈ సంస్థ భవిష్యత్తులో మరింతగా విస్తరించి, రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చే ఏ కంపెనీకైనా ప్రభుత్వ పరంగా పూర్తి ప్రోత్సాహం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ఆర్డీ డిస్టలరీ ఎండీ కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి, తీగల నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వంశీ వర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్ గౌడ్

**నిజామాబాద్‌లో ముగిసిన 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు**

**పదవి అంటే పెత్తనం కాదు.. ప్రశ్నించే బాధ్యత: యువ నేతలు**

**విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వెల్లడి**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

నిజామాబాద్ వేదికగా విజయవంతంగా ముగిసిన ఏఐఎస్ఎఫ్ 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో హయత్‌నగర్‌కు చెందిన యువ నాయకులు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, బొంగు అరుణ్ కుమార్ గౌడ్‌లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరు రాష్ట్ర స్థాయి బాధ్యతలకు ఎంపిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

## రాజీలేని పోరాటాలు చేస్తాం

ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి లోకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల గొంతుకను మరింత బలంగా వినిపిస్తామని స్పష్టం చేశారు. పదవులు అనగానే పెత్తనం చలాయించడం అనుకునే ఈ రోజుల్లో 'పదవి అంటే ప్రశ్నించే బాధ్యత' అని తాము బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు.

## ఉద్యమాలను బలోపేతం చేస్తాం

విద్యార్థుల పక్షాన నిలబడి రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ నాయకత్వంలో రాబోయే రోజుల్లో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని, ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. తమ ఎన్నికతో హయత్‌నగర్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో ఎగురవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**కాంగ్రెస్ ఎన్నికల హామీని అమలు చేయాలన్న ఉద్యమకారుల ఫోరం**

**రూ. పదివేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**మంత్రి పొన్నం, ప్రొఫెసర్ కోదండరాంలకు ఘన సన్మానం**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రాన్ని రాజ్యసభలో ప్రకటించిన రోజును పురస్కరించుకుని శుక్రవారం కామారెడ్డిలో జరిగిన సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమకారుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నాయకులు వారిని నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. నేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వం ముందు పెట్టిన ప్రధాన డిమాండ్లు

ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం రూ. పదివేల కోట్లతో ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రతి ఉద్యమకారుడికి నెలకు రూ. 25 వేల పెన్షన్, ఉచిత హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఉచిత బస్సు, రైలు పాస్‌లు అందించడంతో పాటు ఉద్యమకారుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 25 శాతం అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నాయకులు ఓరుగంటి ఆనంద్, జెనిగె విష్ణువర్ధన్, కారింగుల నరేందర్ గౌడ్, కొంతం యాదిరెడ్డి, నక్క జంగయ్య గౌడ్, జోరక రాము ముదిరాజ్, జానకి రెడ్డి, మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కుంట మాయం.. పట్టించుకోని అధికారులు!

- ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా చర్యలేవి?
- నాలాను పూడ్చి అక్రమ విల్లాల నిర్మాణంపై సీపీఐ నేతల ఫైర్
- హైడ్రాకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం దారుణం
- తక్షణమే సర్వే చేసి కుంటను రక్షించాలి: ఆందోజు రవీంద్ర చారి



**రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని హత్తిగూడ రెవెన్యూ సర్వే నంబర్ 19, హయత్ నగర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 98లో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కుంట కనుమరుగవుతోంది. కుంట నుంచి ఆయకట్టుకు వెళ్లే నాలాను పూడ్చివేసి, పక్కనే ఉన్న 2.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెంచర్ వేసి విల్లాలు నిర్మిస్తున్నారు. ఈ కబ్జాకోరులపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మండిపడ్డారు. శనివారం ఆయన పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఇతర నాయకులతో కలిసి కబ్జాకు గురవుతున్న చిన్న కుంటను, నాలాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. తక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రైవేట్ భూమిని సాకుగా చూపి, ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి అక్రమంగా విల్లాల నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. అధికారులను మభ్యపెడుతూ కోట్ల రూపాయలు గడిస్తున్న సదరు కబ్జాకోరుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై 2023లో ఫిర్యాదు చేయడంతో కొంతకాలం పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభం కావడంతో ఈ నెల 16న హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, కనీసం ఆక్రమణలను అడ్డుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయమా?

పేదలు ప్రభుత్వ స్థలంలో చిన్న గుడిసె వేసుకుంటే వెంటనే అడ్డుకునే రెవెన్యూ అధికారులు.. ఇంత పెద్ద నాలా కబ్జాకు గురవుతున్నా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఎద్దేవా చేశారు. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల వర్షపు నీరు ఈ పురాతనమైన హత్తిగూడ చిన్న కుంటకే చేరుతుందని గుర్తుచేశారు. కుంట నుంచి నీరు వెళ్లే నాలాను పూర్తిగా మాయం చేసి నిర్మాణాలు చేపట్టడం పర్యావరణానికి తీవ్ర విఘాతమన్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి సర్వే చేయాలని, కోట్ల రూపాయల విలువ చేసే 5 ఎకరాల ప్రభుత్వ భూమిని, ఆయకట్టు నాలాను రక్షించి కుంటకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, బీఓసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, నాయకులు వడ్త్యా రమేష్ నాయక్, పేరాల గోపి, నిరంజన్, ఉప్పలయ్య, అశోక్, పాండు, ప్రియా, అన్నపూర్ణ, రాజు, వీరమల్లు, మాల్సూర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రేపే మెగా జాబ్ మేళా.. సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టర్‌ను ఆవిష్కరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు
- హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉపాధి కల్పన డ్రైవ్
- పాల్గొననున్న పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు




**ఎల్బీనగర్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల ఆవరణలో ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళా జరుగుతుందని వెల్లడించారు.

## అర్హతలు.. పాల్గొనే కంపెనీలు

2020 - 2026 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్, బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ తదితర కోర్సులు చదువుతున్న వారితో పాటు చదువు పూర్తి చేసిన విద్యార్థులు కూడా ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సూచించారు. ఇతర కళాశాలల విద్యార్థులకు కూడా ఇక్కడ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, పేటీఎం, రామోజీ ఫిల్మ్ సిటీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ముత్తూట్ ఫైనాన్స్, నవతా ట్రాన్స్‌పోర్ట్ లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయని వివరించారు.

## అప్‌డేటెడ్ రెజ్యూమ్‌లతో హాజరు కావాలి

అర్హత, ఆసక్తి గల విద్యార్థులంతా తమ అప్‌డేటెడ్ రెజ్యూమ్‌లు, విద్యాగత సర్టిఫికెట్లతో ఈ డ్రైవ్‌కు హాజరు కావాలని కోరారు. విద్యార్థులు నేరుగా రిక్రూటర్లతో మాట్లాడి, తమ ప్రతిభను నిరూపించుకుని ఉద్యోగాలు సాధించి.. విజయవంతమైన వృత్తి జీవితాన్ని ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. మేళాకు సంబంధించిన ఇతర వివరాలకు 8309834393, 9959845076 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిర, ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ మధు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహా, ఇంగ్లిష్ విభాగాధిపతి, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ మంక్ల, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ బాల నరసింహ, విద్యాసాగర్, శ్రీబాల, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మార్చి 15 నాటికి గురుకుల పనులు పూర్తి కావాలి

**మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పరిశీలన**

**అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీకి అదనపు కలెక్టర్ ఆదేశాలు**

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ పట్టణంలోని బోయపల్లిలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన ఈ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కళాశాలకు సంబంధించిన అకడమిక్ బ్లాక్, డార్మిటరీ, డైనింగ్ కమ్ కిచెన్, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డార్మిటరీతో పాటు ఇతర మిగిలిన పనులన్నింటినీ మార్చి 15వ తేదీ నాటికి కచ్చితంగా పూర్తి చేసి అప్పగించాలని సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులను అదనపు కలెక్టర్ గట్టిగా ఆదేశించారు.



# పట్టుదలతోనే లక్ష్య సాధన

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత
- ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పిలుపు
- డాక్టరేట్ సాధించిన పూర్వ విద్యార్థిని నీలిమకు అభినందనలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





**బెజ్జంకి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంతో చదివినప్పుడే అనుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని బెజ్జంకి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలోతు సంగీత అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పట్టుదలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్యంగా 2017 బ్యాచ్ కు చెందిన దోనే నీలిమ ఇదే కళాశాలలో విద్యనభ్యసించి, ఇటీవల డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఇంటర్ విద్యార్థులు తమ ప్రతిభతో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. పాఠశాల జ్ఞాపకాలను పంచుకుంటూ విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# 102 అంబులెన్స్ సేవల్లో మంచిర్యాల జిల్లా మేటి

- రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న జిల్లా
- అత్యుత్తమ సేవలకు గాను సిబ్బందికి పురస్కారాల ప్రధానం
- స్టార్ పైలట్ గా రవికుమార్, ఉత్తమ ఎమ్మెంటీగా తిరుపతికి గుర్తింపు



**మంచిర్యాల, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో మంచిర్యాల జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ గొప్ప మైలురాయిని చేరుకోవడంలో కీలక పాత్ర పోషించిన క్షేత్రస్థాయి సిబ్బందిని జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ఘనంగా సన్మానించారు. విధుల్లో అంకితభావం ప్రదర్శించిన వారికి ప్రత్యేక అవార్డులను అందజేశారు. 102 సేవల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొట్టే రవికుమార్‌ను 'స్టార్ పైలట్' అవార్డుతో కలెక్టర్ సత్కరించారు. అలాగే 108 అత్యవసర సేవల్లో రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఎమ్మెంటీ) చుంచు తిరుపతిని ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి పురస్కారం అందజేశారు. వీరిద్దరి కృషి ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కొనియాడారు.

### సిబ్బంది కృషి అమోఘం

మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడంలో క్షేత్రస్థాయి సిబ్బంది కష్టం ఎంతో ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇటువంటి గుర్తింపులు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని వారు అభిప్రాయపడ్డారు. జిల్లా యంత్రాంగం సహకారంతో భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఉన్నత లక్ష్యాల దిశగా విద్యార్థులు సాగాలి



- సర్పంచ్ ఇంగె నరేశ్
- ప్రాథమిక స్థాయిలోనే పునాది పటిష్టంగా ఉండాలి
- పిల్లలను టీవీ, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచన
- పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ పూర్తి సహకారం

**మనసులో మాట - సిద్దిపేట**

విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేలా పట్టుదలతో కృషి చేయాలని గట్లమల్యాల గ్రామ సర్పంచ్ ఇంగె నరేశ్ పిలుపునిచ్చారు. శనివారం గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

### బాల్య దశే పునాది

విద్యార్థి జీవితంలో బాల్య దశ చాలా కీలకమైనదని, ఈ సమయంలోనే చదువుపై ఆసక్తి కలిగించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ సూచించారు. పాఠశాల మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుండే సన్నద్ధం చేయాలని కోరారు. పిల్లలు చదువు పట్ల ఏకాగ్రత కోల్పోకుండా ఉండాలంటే వారిని టీవీలు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి రోజూ బడికి వచ్చేలా చూడాలని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిలో భాషా, గణిత సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న పంచాయతీ పాలకవర్గాన్ని ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, అన్నపూర్ణ, లావణ్య, వనజ, వైష్ణవి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాసిరకం భోజనం.. గురుకుల సిబ్బందిపై కలెక్టర్ హైమావతి ఆగ్రహం

**దుబ్బాక, ఫిబ్రవరి 21:** దుబ్బాక మండలం రామక్కాపేట గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు, బెండకాయ కూర, టమాటా పప్పు, రసం, పెరుగును స్వయంగా తనిఖీ చేశారు. బెండకాయ కూర, టమాటా పప్పు సాంబారు మాదిరి నీళ్లలా ఉండటం, రసం పచ్చి పులుసును తలపిస్తుండటం చూసి ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నుంచి అన్ని సరుకులు, కూరగాయలు అందుతున్నా.. మెనూ ప్రకారం నాణ్యమైన కూరలతో భోజనం ఎందుకు పెట్టడం లేదని కేర్ టేకర్, ఉపాధ్యాయులపై కలెక్టర్ మండిపడ్డారు. పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉండగా, కేవలం 237 మందికి మాత్రమే సరిపడా వండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా 132 మంది విద్యార్థులకు గుడ్లు ఎందుకు తక్కువ వండారని వంట సిబ్బందిని నిలదీశారు. సగం మంది విద్యార్థులకు కూరలు సరిపోలేదని గ్రహించిన కలెక్టర్.. స్వయంగా దగ్గరుండి టమాటా కూర వండించారు. కూరను రుచిగా చేయడానికి వంటవాళ్లకు పలు సూచనలు చేశారు. ఆ కూరను వండించి మిగిలిన విద్యార్థులకు కడుపు నిండా పెట్టించారు. అనంతరం పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్ రికార్డులను పరిశీలించారు. అందులో రాసిన సరుకులకు, చేసిన వంటకానికి అస్సలు పొంతన లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కామన్ డైట్ మెనూ పాటిస్తూ.. రోజూ విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని లైబ్రేరియన్‌కు సూచించారు. ప్రతి వంటకం విద్యార్థులందరికీ సరిపోయేలా, రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు.

# సంగారెడ్డిలో రోడ్ల నిర్మాణం ముమ్మరం.. క్యూరింగ్‌పై స్థానికుల అసహనం

- రూ. 7.50 కోట్ల వ్యయంతో పలు కాలనీల్లో సీసీ రోడ్ల పనులు
- పనులు వేగంగా సాగుతున్నా పర్యవేక్షణ కరువైన వైనం
- నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో రహదారుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయల భారీ వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని ఇంజనీరింగ్ విభాగం చేపట్టింది. ప్రస్తుతం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే, ఈ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తోందని స్థానిక ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా రోడ్డు వేసిన తర్వాత తప్పనిసరిగా చేయాల్సిన క్యూరింగ్ (నీరు పెట్టడం) ప్రక్రియను కాంట్రాక్టర్లు విస్మరిస్తున్నారని వాపోతున్నారు. సరైన క్యూరింగ్ లేకపోతే రోడ్లు త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలా జరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. పట్టణాభివృద్ధి పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం తనిఖీ చేస్తూ, నిబంధనల ప్రకారం క్యూరింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి, ఫిబ్రవరి 21 (మనసులో మాట):**

పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గృహప్రవేశాల అనంతరం గ్రామంలోని శివాలయానికి సంబంధించి నూతన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. గ్రామంలోని భక్తి భావాన్ని చాటుకునేలా ఆలయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. అక్కడి నుండి వడ్లూరు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, పాఠశాల ఆవరణలో నూతనంగా మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి, నూతన వంటగది నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల హాజరు పెంచాలి

- లక్ష్యాల సాధనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి
- నర్సరీల్లో నూరు శాతం పనులు పూర్తి కావాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 21:** జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ఆయన ఈ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని సాధించడంలో వెనుకబడిన మండలాలు వారం రోజులలోపు కూలీల హాజరు శాతం పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలను సమీకరించడం ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యత అని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో నూరు శాతం బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాలు నాటే పనులు (డిబ్లింగ్) పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ విషయంలో సంబంధిత మండల పంచాయతీ అధికారి, మండల పరిషత్ అధికారి, మండల అభివృద్ధి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

### వెంటనే పనులు ప్రారంభించాలి

ఉపాధి హామీ పథకం కింద మంజూరై, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులన్నింటినీ వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పటికే పూర్తయిన పనుల వివరాలను అంతర్జాలంలో (ఆన్‌లైన్‌లో) పూర్తయినట్లుగా నమోదు చేయాలని సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లను, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్‌ను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, ఇతర నిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వాయక ఇంజనీర్లు, పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సామాన్యుడి సంకల్పం

సామాన్య రైతు బిడ్డ అంతర్జాతీయ స్థాయి వ్యాపారవేత్తగా
## ఎదిగిన తీరు ఆదర్శనీయం



వారసత్వం కాదు.. ఆశయమే
## ఆయన ఆయుధం

నేటి ప్రజా క్షేత్రంలో అలుపెరుగని పోరాట యోధుడు
## బోడె రామచంద్ర యాదవ్

భారత చైతన్య యువజన పార్టీ
బహుజన చైతన్యం - యువజన పోరాటం

"రాజకీయాలంటే వారసత్వ హక్కుగా.. వెన్నుపోట్ల చరిత్రగా మారిపోయిన నేటి కాలంలో.. "ప్రజలే పాలకులు.. సామాన్యుడికే అధికారం" అనే నినాదంతో ఒక నవ శకం దిశగా అడుగులు వేస్తున్నారు బోడె రామచంద్ర యాదవ్. ఏ ఆసరా లేని ఒక సామాన్య రైతు బిడ్డ, అంతర్జాతీయ స్థాయి వ్యాపారవేత్తగా ఎదిగి, నేడు భారత చైతన్య యువజన పార్టీ ఏర్పాటు చేసి బీసీల గళం వినిపించేందుకు ప్రజా క్షేత్రంలో ఒక పోరాట యోధుడిగా నిలబడిన ఆయన తీరు ఆదర్శనీయం. వారసత్వం కాదు.. ఆశయమే ఆయన ఆయుధం. "రాజకీయం అంటే వ్యాపారం కాదు.. అది సామాన్యుడికి దక్కాల్సిన గౌరవం" ఇదే ఆయన నమ్మిన సిద్ధాంతం. రాష్ట్ర రాజకీయ రణక్షేత్రంలో హేమాహేమీలను ఎదుర్కొనే ధైర్యం ఆయన సొంతం. బీసీ ల హక్కుల సాధన కోసం పాలకులను ప్రశ్నించే ఆయన పోరాట ప్రస్థానం స్ఫూర్తిదాయకం. ఏ గొడుగు కింద చేరకుండా, ఏ శక్తులకు తలవంచకుండా, కేవలం ప్రజల అండతో వ్యవస్థాగత మార్పు కోసం ఆయన వేస్తున్న అడుగులు నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి."

అమరావతి -- మేడవరపు రంగనాయకులు --

## బీసీ ల హక్కుల సాధన కోసం ఆయన పోరాట ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## రాజకీయ రణక్షేత్రంలో హేమాహేమీలను ఎదుర్కొనే ధైర్యం ఆయన సొంతం

"రాజకీయం అంటే వ్యాపారం కాదు..
అది సామాన్యుడికి దక్కాల్సిన గౌరవం"
## ఇదే ఆయన నమ్మిన సిద్ధాంతం

ఆంధ్రప్రదేశ్ లో బడుగు బలహీన వర్గాలకు ఆశాకిరణం
## బోడె రామచంద్ర యాదవ్

### సవాళ్లు - దాడులు - మొక్కవోని ధైర్యం

2019లో తొలిసారిగా పుంగనూరు నుండి పోటీ చేసి తొలియడుగు వేసిన రామచంద్ర యాదవ్, స్థానిక పెత్తందారీ రాజకీయాలకు సింహస్వప్నంగా మారారు. పాత రాజకీయ పద్ధతులు, సిద్ధాంతాల పట్ల అసంతృప్తితో సొంత రాజకీయ వేదికను నిర్మించుకోవాలని సంకల్పించారు."పెత్తందారీ వర్గాలకు సామాన్యుడు ఎదురుతిరిగితే వచ్చే ఫలితం ఎలా ఉంటుందో పుంగనూరు సాక్షిగా రామచంద్ర యాదవ్ అనుభవించారు. రాష్ట్రంలో నాడు వైసీపీ నేతల దోపిడీని, ముఖ్యంగా పుంగనూరులో పాతుకుపోయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ ఏకాధిపత్యాన్ని ఆయన బాహాటంగా ఎదిరించారు. ఈ క్రమంలో ఆయనపై అక్రమ కేసులు బనాయించారు. అధికార మదంతో ఉన్న నాటి శక్తులు ఆయన ఇంటిపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసినా, ఆయన వెనక్కి తగ్గలేదు. ప్రాణహాని ఉన్నా సరే, ప్రజల పక్షాన పోరాడుతూనే ఉన్నారు. ప్రజా గొంతుక గా నిలబడ్డారు.

### బీసీవై పార్టీ - భవిష్యత్తు అజెండా

కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. నిర్ణయాధికారం యువకుల చేతుల్లో ఉండాలన్నది ఆయన ప్రధాన ఆశయం. రెండు ప్రధాన కుల రాజకీయ పార్టీల దోపిడీకి అడ్డుకట్ట వేసి, సామాన్యుడికి అధికారం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న భూదందాలు, అవినీతి అక్రమాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. "నిజమైన నాయకుడు ప్రజల నుండి పుడతాడు.. వారసత్వం నుండి కాదు" అని నిరూపిస్తున్నారు రామచంద్ర యాదవ్. ఆయన పోరాటం కేవలం ఒక పదవి కోసమో, అధికారం కోసమో కాదు. కేవలం జెండాలు మోసేందుకే కాకుండా, విధాన నిర్ణయాల్లో యువతను భాగస్వామ్యం చేయడం. రెండు ప్రధాన సామాజిక వర్గాల చేతుల్లో చిక్కిన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను విడిపించి, సామాన్య వర్గాలకు అధికారాన్ని పంచడం. పాలకులు సాగిస్తున్న భూదందాలు, మైనింగ్ దోపిడీపై కేంద్ర స్థాయిలో ఫిర్యాదులు చేసి, చట్టపరమైన పోరాటం సాగిస్తున్నారు. అలాగే రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో తనవంతు సాయం అందిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు.

### రైతు బిడ్డ నుండి గ్లోబల్ లీడర్ వరకు..

పుంగనూరు నియోజకవర్గంలోని ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామచంద్ర యాదవ్ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. తండ్రితో కలిసి పొలంలో శ్రమించిన అనుభవం ఆయనది. సర్కారీ బడిలో ప్రాథమిక విద్య, అనంతరం తిరుపతి, చెన్నైలలో పీజీ వరకు చదువుకున్నారు. చదువుకుంటూనే చిన్న చిన్న ఉద్యోగాలతో మొదలుపెట్టి, జీవితంలోని కష్టనష్టాలను అర్థం చేసుకున్నారు. ఫార్మా, ఆరోగ్య రంగాల్లో తన ప్రతిభతో రెండు దశాబ్దాల పాటు స్వయంకృషితో ఎదిగారు. దేశ సరిహద్దులు దాటి విదేశాల్లో సైతం వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి, వేల మందికి ఉపాధి కల్పించారు.



### రాజకీయాల్లోకి ఎందుకు?

కోట్లు సంపాదించే అవకాశం ఉన్నా, సుఖవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి తన పుట్టిన గడ్డ కోసం, పీడిత ప్రజల కోసం రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. తన సొంత గడ్డపై జరుగుతున్న దోపిడీని, అరాచకాలను చూసి చలించి ఆయన రాజకీయాల వైపు మొగ్గు చూపారు. "రాజకీయం అంటే వ్యాపారం కాదు.. అది సామాన్యుడికి దక్కాల్సిన గౌరవం" అన్నది ఆయన సిద్ధాంతం.

### వ్యవస్థ మార్పునకు నాంది

రాజకీయ వారసత్వం లేదు కేవలం "ప్రజా భాగస్వామ్య పాలన" ఉండాలన్న ధృడ సంకల్పమే రామచంద్ర యాదవ్ బలం. బలమైన సామాజిక చైతన్యం వైపు ఆయన వేస్తున్న అడుగులు, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సామాన్యుడి విజయానికి బాటలు వేయడం ఖాయం. ఆయన చేస్తున్న ఈ యుద్ధం.. నేడు జరిగే బీసీ సింహ గర్జన సభ ద్వారా మరోసారి రెండు తెలుగు రాష్ట్రాలకు తెలియడం మాత్రం ఖాయం.



# నా స్టైలే ఇంత..

## మైండ్‌సెట్ మార్చుకోను!

### హ్యాట్రిక్ డకౌట్‌లపై అభిషేక్ శర్మ షాకింగ్ రియాక్షన్

**ఢిల్లీ:** అభిషేక్ శర్మ అంటేనే ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూయిస్తాడని నమ్మకం. ఓపెనర్‌గా రంగంలోకి దిగి బౌలర్లకు చుక్కలు చూయిస్తాడు. అయితే.. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. మూడు మ్యాచుల్లో అభిషేక్ డకౌట్ అయ్యాడు. దీంతో అనేక విమర్శలను ఎదుర్కొన్నాడు అభిషేక్.. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరగనున్న భారత్ తొలి సూపర్ ఎయిట్ మ్యాచ్‌కు ముందు తన ఆటతీరుపై అభిషేక్ స్పందించాడు. గత మూడు ఇన్నింగ్స్‌లలో తాను ఎలాంటి పరుగులు చేయకపోయినా సరే, తన ఆడే విధానాన్ని (ఇంటెంట్), తన ప్రిపరేషన్ ప్రాసెస్‌ను ఏమాత్రం మార్చుకోబోనని స్పష్టం చేశాడు. స్టార్ స్పోర్ట్స్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో అభిషేక్ మాట్లాడుతూ.. "నేను నా బ్యాటింగ్‌ను ఎప్పుడూ ఆస్వాదిస్తాను. రెండేళ్ల క్రితమే నేను ఒత్తిడి తీసుకోవడం మానేశాను. ఎందుకంటే కేవలం ప్రాసెస్ మాత్రమే నా చేతుల్లో ఉంటుందని నేను బలంగా నమ్ముతాను. అది ప్రాక్టీస్ అయినా, ట్రైనింగ్ అయినా సరే దాన్ని నేను కచ్చితంగా చేస్తాను, భవిష్యత్తులో కూడా చేస్తూనే ఉంటాను. నా ప్రాసెస్‌ను, మైండ్‌సెట్‌ను నేనెప్పటికీ మార్చుకోను" అని తేల్చి చెప్పాడు.

ఒక బ్యాటర్ కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజమని అభిషేక్ ఈ వీడియోలో వెల్లడించాడు. ఫామ్ గురించి అనవసరమైన ఒత్తిడికి గురికావడం మానేశానని స్పష్టం చేశాడు. ఇటీవల తన ప్రదర్శన గురించి ఆందోళన చెందకుండా కేవలం తన ప్రాసెస్ పైనే దృష్టి పెడతానని తెలిపాడు. "ఎలాంటి ఒత్తిడి తీసుకోకపోవడాన్ని నేను ఎంజాయ్ చేస్తున్నాను. బ్యాటర్‌గా ఎప్పుడూ ఎత్తుపల్లాలు ఎదురవుతూనే ఉంటాయి. కొన్నిసార్లు బాగా పరుగులు చేస్తాం, కొన్నిసార్లు అస్సలు చేయలేం. కానీ, నేను కచ్చితంగా ఇలాగే, ఇదే ఉద్దేశంతో (ఇంటెంట్) ఆడాలని వ్యక్తిగతంగా ఒక దశలో నిర్ణయించుకున్నాను. ఇది అన్ని సందర్భాల్లోనూ నాకు సానుకూల ఫలితాలను ఇవ్వకపోవచ్చు, కానీ నా ఇంటెంట్ లేదా ప్రాసెస్‌ను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకోబోను" అని వివరించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు అభిషేక్ వ్యాఖ్యలను సమర్థిస్తుంటే.. మరి కొందరు మాత్రం ఇక ముందు మ్యాచుల్లో అభిషేక్‌ను పక్కన పెట్టడమే మంచిదని సలహా ఇస్తున్నారు.

# రెండో పెళ్లి చేసుకున్న మాజీ ఓపెనర్

**ఢిల్లీ:** భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్యతో విడాకుల అనంతరం పరిచయమైన సోఫీ షైన్ ని అతడు వివాహమాడాడు. కొన్నాళ్లుగా సోఫీతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న ధావన్ శనివారం సన్నిహితుల సమక్షంలో ఆమె మెడలో మూడు ముళ్లు వేశాడు. కొత్త జంటకు పలువురు క్రికెటర్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కొత్త జీవితం ఆరంభించాడు. రెండోసారి ప్రేమలో పడిన అతడు.. సోఫీ షైన్‌ను పెళ్లి చేసుకున్నాడు. ఫిబ్రవరి 20 మెహందీ, సంగీత్ వేడుకలు ముగియడంతో.. ఫిబ్రవరి 21 శనివారం ఈ జంట వివాహ బంధంలో అడుగుపెట్టింది. సన్నిహితులు, శ్రేయోభిలాషుల సమక్షంలో సందడిగా, సంబురంగా జరిగిన వీరి పెళ్లి ఫొటోలను భారత క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ పంచుకున్నాడు. భారతీయ సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్న ఈ కొత్త జంటకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎవరీ సోఫీ

మోడల్‌ను తలపించే అందగత్తె సోఫీ షైన్ సొంత దేశం ఐర్లాండ్. కాస్లేట్రోయ్ కాలేజీలో చదివిన ఈ అందగత్తె ఆ తర్వాత మార్కెటింగ్, మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ప్రస్తుతం సోఫియా ప్రొడక్ట్ కన్సల్టంట్‌గా పని చేస్తోంది. అబుదాబీలోని నార్తర్న్ ట్రస్ట్ కో-ఆపరేషన్ సంస్థ-లో ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తోందీ ముద్దుగుమ్మ. ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో లక్ష 34 వేలమంది ఫాలోవర్లు ఉన్నారు. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగినప్పటి నుంచి జంటగా కనిపించిన ధావన్, సోఫీయాలు ఎట్టకేలకు పెళ్లితో తమ అనుబంధాన్ని శాశ్వతం చేసుకున్నారు.



# పాక్ కొంప ముంచిన వర్షం

### న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు..

### ఇక ఇదే లాస్ట్ ఛాన్స్!



**కొలంబో:** వర్షం పాకిస్థాన్ కొంప ముంచింది. శనివారం శ్రీలంక రాజధాని కొలంబోలో జరగాల్సిన పాకిస్థాన్ జం న్యూజిలాండ్ టీ20 వరల్డ్ సూపర్ ఎయిట్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఈ మ్యాచ్‌కు రిజర్వ్ డే సైతం లేదు. దీంతో చేసేదేమి లేక రెండు జట్లకు ఒక్కో పాయింట్ ఇచ్చారు. వర్షం కారణంగా ఇరు దేశాలకు గడ్డు కాలంగా మారింది. సెమీఫైనల్ అవకాశాలు సన్నగిల్లాయి. పాకిస్థాన్ ఇప్పుడు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇంగ్లాండ్, శ్రీలంకలతో పాక్ పోటీ పడాల్సి ఉంది. సల్మాన్ అలీ ఆఘా సారథ్యంలోని జట్టు ఈ రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే మొత్తం 5 పాయింట్లతో సెమీఫైనల్‌కు చేరే అవకాశాలు బలంగా ఉంటాయి. ఒకటి గెలిచి, ఒకటి ఓడితే 3 పాయింట్లతో ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. రెండు మ్యాచ్‌లూ ఓడిపోతే పాకిస్థాన్ ఇంటి బాట పట్టాల్సిందే. అయితే.. నేడు స్వల్పంగా వర్షం పడుతుండగా టాస్ ముగిసింది. టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఆ తేలికపాటి జల్లులు క్రమంగా భారీ వర్షంగా మారడంతో ఒక్క బంతి కూడా వేయకుండానే అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ మ్యాచ్ కోసం పాకిస్థాన్ తమ జట్టులో ఒక మార్పు సైతం చేసింది. ఖవాజా నఫాయ్ స్థానంలో ఫఖర్ జమాన్‌ను తుదిజట్టులోకి తీసుకుంది. న్యూజిలాండ్ మాత్రం మూడు మార్పులతో బరిలోకి దిగింది. కెనడాతో జరిగిన మ్యాచ్‌ను అనారోగ్యం కారణంగా మిస్ చేసిన కెప్టెన్ మిచెల్ సాంట్నర్ తిరిగి జట్టులో చేరాడు. అతనితో పాటు లాకీ ఫర్గూసన్, ఇష్ సోధీకి కూడా అవకాశం ఇచ్చారు. ఈ మ్యాచ్ రద్దవ్వడంతో పాకిస్థాన్ డీలా పడింది. ఇక ఫిబ్రవరి 24న ఇదే వేదికలో ఇంగ్లాండ్‌తో, ఫిబ్రవరి 25న న్యూజిలాండ్‌ను దాయాది జట్టు ఎదుర్కోనుంది. దాయాది జట్టు ఇంటికి పయనమవుతుందా? రెండు మ్యాచ్‌లు గెలిచి సెమీస్ ఆడుతుందా? అనే అంశంపై అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

# పదేళ్ల తర్వాత హిస్టరీ రిపీట్!

### ఆసీస్ గడ్డపై గర్జించిన భారత మహిళలు



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై భారత లేడీ సింగాలు గర్జించారు. కంగారూ సొంత గడ్డలో ఆ టీమ్‌ను 17 పరుగుల తేడాతో ఓడించారు. ఆస్ట్రేలియా గడ్డపై రెండోసారి టీ20 సిరీస్ గెలిచింది భారత మహిళల జట్టు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఇంతకుముందు 2016లో తొలిసారి ఈ ఘనత సాధించిన ఉమెన్స్ టీమ్, తాజాగా మళ్ళీ చరిత్రను పునరావృతం చేసింది. ముందుగా టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగుల చేసింది. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన కేవలం 55 బంతుల్లోనే 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 82 పరుగులు స్కోర్ చేసి జట్టును నిలబెట్టింది. 149.09 స్ట్రైక్ రేట్‌తో ఆడింది. నెమ్మదిగా ఇన్నింగ్స్ ప్రారంభించి ఆ తర్వాత గేర్ మార్చింది మంధాన.. మెంబర్స్ స్టాండ్‌లోకి కొట్టిన ఓ భారీ సిక్సర్ హైలైట్‌గా నిలిచింది. పేసర్ డార్సీ బ్రౌన్ బౌలింగ్‌లో సిక్సర్ బాది 38 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకుంది. తన 160వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ఆమెకు ఇది 33వ అర్ధశతకం.

ఓపెనర్ షఫాలీ వర్మ (7) త్వరగానే అవుటైనప్పటికీ, జెమీమా రోడ్రిగ్స్‌తో (46 బంతుల్లో 4 ఫోర్లతో 59 పరుగులు) కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఈ జోడి రెండో వికెట్‌కు ఏకంగా 121 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించింది. కేవలం 66 బంతుల్లోనే వీరిద్దరూ సెంచరీ భాగస్వామ్యాన్ని సాధించి చివర్లో భారీ స్కోరుకు బాటలు వేశారు. జెమీమా ఎంతో సంయమనంతో ఆడగా, మంధాన తన క్లాస్ షాట్లతో అలరించింది. అయితే చివర్లో ఈ ఇద్దరూ అన్నాబెల్ సదర్లాండ్ (2/34) బౌలింగ్‌లోనే వెనుదిరిగారు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యూహాత్మకంగా రిచా ఘోష్‌ను నాలుగో స్థానంలో పంపగా.. ఆమె ఆ నమ్మకాన్ని నిలబెడుతూ కేవలం 7 బంతుల్లోనే వేగంగా 18 పరుగులు చేసి జట్టు స్కోరును 175 దాటించింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా ఏ దశలోనూ కుదురుకున్నట్లు కనిపించలేదు. ఆష్లీ గార్డనర్ (45 బంతుల్లో 57 పరుగులు) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆసీస్ జట్టు 159/9 స్కోరుకే కుప్పకూలింది. భారత బౌలర్ల క్రమశిక్షణతో కూడిన బౌలింగ్ ముందు ఆతిథ్య జట్టు తలవంచింది. లెగ్ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ అద్భుత స్పెల్‌తో 22 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, అరంగేట్రం చేసిన శ్రీ చరణి 32 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. అరుంధతి రెడ్డి కూడా 35 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి ఆసీస్ బ్యాటర్ల మధ్య పెద్ద భాగస్వామ్యాలు నమోదు కాకుండా అడ్డుకుంది. ఎట్టకేలకు పదేళ్ల తర్వాత మహిళల జట్టు రికార్డును పునరావృతం చేసింది.

# అంధుల క్రికెట్‌కు అండగా..

### బీసీసీఐ కీలక నిర్ణయం




**ముంబయి:** ఇటీవలి కాలంలో అంధుల క్రికెట్‌లోనూ టీమ్‌ఇండియా ప్లేయర్లు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఇటు పురుషుల జట్టుతోపాటు మహిళా జట్టు వరల్డ్ కప్‌లను గెలిచి సత్తా చాటారు. అయితే, వారికి అందే అరకొర సాయంతోనే ఇన్నాళ్లూ నెట్టుకొచ్చారు. ఏదైనా టోర్నీలో విజేతగా నిలిస్తేనే ఆ ప్లేయర్లకు నగదు అందుతోంది. దీంతో కొందరు ఉద్యోగాలు చేసుకుంటూనే మ్యాచులకు సిద్ధం కావాల్సిన పరిస్థితి ఉంది. ఇక నుంచి ఆ కష్టాల నుంచి భారత అంధుల క్రికెట్ బయటపడబోతోంది. దానికి కారణం ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. మెరుగైన అవకాశాలు కల్పించడం, క్రికెట్ వృద్ధి కోసం సాయం చేసేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుత ఐసీసీ ఛైర్మన్ జైషా బీసీసీఐ సెక్రటరీగా ఉన్నప్పుడే ఈ విధానానికి శ్రీకారం చుట్టారు.

### బీసీసీఐ సాయం ఇలా..

విదేశాల్లో రెండు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొనేందుకు అవసరమైన ప్రయాణ సదుపాయాలను కల్పించడం. స్వదేశం వేదికగా జరిగే ద్వైపాక్షిక సిరీసుల్లో పాల్గొనే భారత్, పర్యాటక ప్లేయర్లకు వసతి సదుపాయం. బీసీసీఐకి సంబంధించిన వేదికలను వాడుకొనేందుకు అవకాశం. దేశవాళీ, అంతర్జాతీయ మ్యాచులు ఆడే సదుపాయం. ఆటకు సంబంధించి అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన పరిస్థితులను కల్పించడం.

# 'నా వాడు.. లక్కీ గర్ల్ నేనే'

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ప్రేమలో మునిగితేలుతున్నాడు. భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడిపోయిన ఈ బరోడా క్రికెటర్‌కు మహీక శర్మ రూపంలో కొత్త ప్రేమ దొరికింది. గతేడాది తమ బంధాన్ని బహిర్గతం చేసిన హార్దిక్- మహీక అప్పటి నుంచి రొమాంటిక్ పోస్టులతో సోషల్ మీడియాను నింపేస్తున్నారు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్‌తో బిజీగా ఉన్నాడు. ఆల్‌రౌండ్ ప్రతిభతో రాణిస్తూ టీమిండియా విజయాల్లో తన వంతు పాత్ర పోషిస్తున్న హార్దిక్.. ప్రియురాలు మహీక పుట్టినరోజును ఇటీవల ఘనంగా సెలబ్రేట్ చేశాడు. హార్దిక్‌తో కలిసి దిగిన ఫొటోలు పంచుకుంటూ.. "ఐ లవ్ మై మ్యాన్. నా జీవితంలో ఇప్పటి వరకు ఇదే అత్యుత్తమైన పుట్టినరోజు. థాంక్యూ బేబీ. ఈ ప్రపంచంలో అందరికంటే అదృష్టవంతురాలైన అమ్మాయిని నేనే" అంటూ హార్దిక్‌తో దిగిన ఫొటోలను షేర్ చేసింది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో బన్నీ – చెర్రీ కలిసి దిగిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'మెగా – అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఇండస్ట్రీలోని అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి అటెండ్ అయ్యారని తెలుస్తోంది. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్, రామ్ చరణ్ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడమే కాకుండా, కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో అల్లు అర్జున్ – స్నేహా రెడ్డి, రామ్ చరణ్ – ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు – మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ – చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'మెగా' & 'అల్లు' కుటుంబాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కొంతకాలంగా ఈ రెండు కుటుంబాల మధ్య దూరం పెరిగిందని, ముఖ్యంగా రామ్ చరణ్ – అల్లు అర్జున్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. అయితే సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు వర్గాలు ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ వస్తున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ – ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ – ఉపాసనలు సందడి చేశారు.

# పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రియ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.




# స్టార్ హీరోయిన్లకు మించిన క్రేజ్



ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్‌తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

# కోటి పారితోషికం



'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ-అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు. 'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861